తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 102, పేజీలు : 12 వెల : 6.50





శుక్రవారం కావలిలో జరిగిన సిఎం బహిరంగసభకు హాజరైన జనసందోహం

# చుక్కల భూములకు శాశ్వత విముక్తి

≫ వేశారు. కావలి ట్రంకురోడ్డు ఆధునీకరణకు ఇప్పటికే 56 కోట్లు నిధులు మంజూరు చేయడం పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. మరో 15 కోట్ల రూపాయలు కావాలని ప్రతిపాదన కోరడంతో ఈ నిధులు కూడా మంజూరు చేస్తున్నామని తెలిపారు. తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో కావలి 16వ వార్డులో ఆనాడు నిర్మించిన ఇందిరమ్మ కాలనీలకు అన్ని వసతులతో కూడిన సౌకర్యాలు కల్పించేందుకు మరో 80కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని సీఎం చెప్పారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ హరినారాయణ్ అధ్యక్ష వహిస్తూ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సభలో మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ధర్మాన ప్రసాదరావు, అంబటి రాంబాబు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు, ప్రకాశంజిల్లా పరిషత్ చైర్‌పర్సన్లు ఆనం అరుణమ్మ, బూచేపల్లి వెంకాయమ్మ, శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణచక్రవర్తి, తూమాటి మాధవరావు, మేరిగ మురళీధర్, చంద్రశేఖర్‌రెడ్డి, శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, కిలివేటి సంజీవయ్య, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డిలు పాల్గొన్నారు. కావలి పట్టణ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో హెలికాప్టర్ నుంచి ఉదయం 11 గంటలకు సీఎం దిగారు. నేతలు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. తిరిగి సీఎం 2.18 గంటకు హెలికాప్టర్‌లో తాడేపల్లికి వెళ్లారు.

# ప్రపంచ ఆహార భాండాగారం భారత్

≫న్నారు. తమవిభాగాలలో ప్రతిభ కనబరచిన డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, విద్యార్థులకు అవార్డులు, బంగారు పతకాలను గవర్నర్ అందించారు. స్నాతకోత్సవంలో డిగ్రీలు పొందిన విద్యార్థులందరిని ఛాన్సలర్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రగవర్నర్ యస్.అబ్దుల్ నజీర్ అభినందించారు. ఉద్యానరంగాన్ని కెరియర్‌గా ఎంచుకున్నందుకు వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నీతి ఆయోగ్ సభ్యుడు, ప్రఖ్యాత వ్యవసాయ ఆర్థిక ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ చంద్ తొలుత స్నాతకోపన్యాసం చేసారు. హార్టికల్చరల్ విద్యలో ఉత్తమ ఫలితాలను పొంది డిగ్రీలు సాధించిన విద్యార్థులు జాతీయ స్థాయిలో రైతులకు ఉపయోగపడే నూతన ఆవిష్కరణలుచేయాలని సూచించారు. అన్నిరకాల వాతావరణాలకు తట్టుకునే విధంగా రైతులకు ఉపయోగపడే మేలైన వ్యవసాయ, ఉద్యాన వంగడాలను సృష్టించేందుకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ టి.జానకిరామ్ మాట్లాడుతూ స్వాగతోపన్యాసం చేసారు. స్నాతకోత్సవానికి విచ్చేసిన ఛాన్సలర్, రాష్ట్ర గవర్నర్ యస్.అబ్దుల్ నజీర్, ముఖ్య అతిథి డాక్టర్ రమేష్ చంద్, యూనివర్సిటీ అధికారులు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులకు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేసారు. విశ్వ విద్యాలయం సాధించిన విజయాలు గర్వకారణమన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు వందన సమర్పణ చేసారు. స్నాతకోత్సవానికి హాజరైన గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు.

# జన సంక్షేమం కోసం యజ్ఞం

≫ అత్యంత ప్రాధాన్యత నిస్తోందని సీఎం జగన్ ఆయా పీఠాధిపతులకు తెలిపారు.ఆరు రోజుల పాటు మహాయజ్ఞం కొనసాగుతతంది.వైఖానసం.పాంచరాత్రం, శైవం, వైదిక స్మార్తం ఆగమాలతో పాటు ఏర్పాటు చేసిన నాలుగు ప్రధాన యాగశాలల్లో యజ్ఞాలు జరుగుతాయి. ఒక్కొక్క యాగశాలలో 27 కుండాల చొప్పున మొత్తం 108 కుండాలతో రుత్వికులు యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తారు.తొలి రోజు ఉదయం 9గంటల నుంచి 12 గంటల వరకు,సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు కొనసాగుతాయి.పవిత్ర సప్తనదీ, త్రి సముద్ర జలాలతో నిండిన కలశాలలో విశేష అభిషేకాలు నిర్వహిస్తారు.ఆరు రోజుల పాటు 1008 మంది మహా విష్ణు సహస్రనామ పారయణం నిర్వహిస్తారు.ఈ మహా క్రతువుకోసం ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ,తన సతీమణి సాధని కుమారితో కలిసి యజ్ఞకంకణధారణను స్వీకరించారు.ఆయన సతీసమేతంగా ప్రతి క్రతువులోను పాల్గొంటారు.సనాతన సంప్రదాయం ఆయా క్రతువుల నిర్వహణ తదితరంశాలను వివరిస్తూ యాగశాల ప్రాంగణానికి సమీపంలో కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠాదిపతులు పరమహంస పరి వ్రాజకాచార్యులు,సిద్దేశ్వరానంద భారతీ మహాస్వామి. తిరుపతి శ్రీశక్తి పీఠాధీశ్వరులు రమ్యానంద భారతీ మహాస్వామి అనుగ్రహ భాషణం ఉంటుంది. సాయంత్ర 6గంటలకు భూమాత స్త్రోత్ర పారాయణం, మృత్స ంగ్రహణం,అంకురారోహణం, అగ్ని ప్రతిష్ట జరుగుతాయి.మరో వైపు సాయంత్రం 5.30గంటల నుంచి 6.30 గంటల నుంచి 7.30గంటల ఆముక్త మాల్యద, శ్రీగోదారంగనాధుల కల్యాణం కూచిపూడి నృత్య రూపకాన్ని ప్రదర్శిస్తారు. రాత్రి 7.30గంటల నుంచి 9 గంటల వరకు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తారు. ఈ మహా యజ్ఞం తొలిరోజున శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి,13న ద్వారకా తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి, 14న అన్నవరం శ్రీవీరవెంకట సత్యనారాయణ స్వామి,15న శ్రీశైల శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి, 16న శ్రీవరాహలక్ష్మి నరసింహస్వామి కల్యాణ మహోత్సవాలు జరుగుతాయి.17వ తేదిన చివరి రోజు సీఎం జగన్ చేతుల మీదుగా విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర, పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర అన్వయంతో మహా పూర్ణాహుతి యజ్ఞ కార్యక్రమాలు ముగుస్తాయి.రాజ శ్యామలయాగం కారణంగా ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో ప్రభుత్వం భారీగా బందోబస్తు ఏర్పాటు చేసారు. రోజుకు 10వేల మంది వరకు ఈ యాగానికి హాజరవుతారని భావిస్తున్నారు.ఇందుకు అనుగుణంగా భక్తుల సౌకర్యార్థం, యజ్ఞ కార్యక్రమాలను భక్తులు వీక్షించేలా ఉమ్మడి యాగశాలలు చుట్టూ నాలుగు క్యాలెన్లు ఏర్పాటు చేసారు. యాగ కార్యక్రమాలను వీక్షిస్తునే ఆ యజ్ఞశాల చుట్టూ ప్రదక్షిణ చేసేలా వీటిని తీరి ్చదిద్దారు.వాటిలో ఒకటి వీఐపీల కోసం కేటాయించారు. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల ఆధ్వర్యంలో భక్తులకు రోజుకు ఒక ఆలయం చొప్పున ప్రసాదాలు పంపిణీ చేపడుతున్నాయి.తొలి రోజు విజయవాడ దుర్గగుడి ఆధ్వర్యంలో భక్తులకు పులిహోరా,చక్రపొంగలి పంపిణీ చేస్తారు. అష్టోత్తర శత కుండాత్మక చండీ. రుద్ర, రాజశ్యామల. సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం జరుగుతున్న క్రీడా మైదాన ప్రాంతం వేదమంత్ర ఘోషలతో మారు మ్రోగుతుంది.యాగశాల సందర్శనంతో సమస్త పాపాలు ప్రక్షాళనమవుతాయని,ఇతి బాధలు తొలుగుతాయనే నమ్మకం తో భక్తులు భారీగానే తరలివస్తున్నారు.మైదాన ప్రాంతంలో భక్తులను ఆధ్యాత్మిక,తాత్వికాలోచనలు కలిగించే పలు ఇతర కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.అమ్మవారల,బేతాళ వేషధారణలో సంప్రదాయక సాంస్కృతిక కళాకారులు ఈ ప్రాంగణంలో కన్పించి,కనువిందు చేస్తున్నారు.తొలి రోజు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు,వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు,మహాపండితులు ఈ కార్యక్రమానికి తొలి రోజు హాజరయ్యారు.ఈ యాగశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై సాయంత్రం 5.30గంటల నుంచి 6.30 గంటల వరకు తాత్వికులు చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక,ధార్మిక ప్రవచనాలు చేస్తారు.యాగం సందర్భంగా విజయవాడతంటా ఆధ్మాతిక శోభ కన్పిస్తోంది.

# ఓట్లు వేయండి..సిఎం అవుతా

≫ చంపేస్తున్నారు.రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న వైకాంగ్రెస్ పార్టీని గద్దె దించేయాల్సిందేనన్నారు.అనుకూల, ప్రతికూల పరిస్థితులను తట్టుకున్న వారే నాయకులన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకులను సీఎం చేసేందుకు జనసేన లేదన్నారు.మనకు ఎంతబలం ఉందో బేరీజు వేసుకోవాలన్నారు.134స్థానాల్లో పోటీ చేస్తే, కనీసం 40 గెలిచినా సీఎం అయ్యే వాళ్ళమని పవన్ పునరుద్ఘాటించారు. రాజకీయాల్లో వ్యూహాలు మాత్రమే ఉంటాయన్నారు.బేషజాలు ఉండవన్నారు. వ్యూహాలు నాకువదిలి పార్టీ బాధ్యతలు మీరు తీసుకోండన్నారు.జూన్ నుంచికార్యాచరణ రూపొందించిముందుకెళ్తామన్నారు.వచ్చేఎన్నికల్లో కచ్చితంగా జనసేన,తెలుగుదేశం,బిజెపిల పొత్తు ఉంటుందన్నారు.ఏం చేసినా చెప్పి చేసానన్నారు.మొదటి అడుగు వైకాంగ్రెస్ పార్టీని అధికారం నుంచి తప్పించడమన్నారు.పొత్తు కచ్చితమనేది ప్రకటించానన్నారు.ఇంకా ఆ స్థాయిలో చర్చలు జరుగలేదన్నారు.విధి విధానాలను ఇంకా ప్రకటించలేదన్నారు.పొత్తుపై కొలిక్కి వచ్చాక ప్రజలు మధ్య ఒప్పందం చేసుకుంటామన్నారు.నాయకులు అవ్వాలంటే వ్యూహమే కావాలన్నారు.అది తాను అమలు చేస్తానన్నారు.జగన్ మరోసారి సీఎం అయితే ఏపీ కొలుకోలేదన్నారు. పొత్తుల ప్రభుత్వాన్ని గద్దెను ఎక్కిన తరువాత బలాబలాలను చూసి సీఎం అభ్యర్ధిని నిర్ణయించుకోవాలన్నారు.



శుక్రవారం విజయవాడలో మహాయజ్ఞం ప్రారంభంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సిఎం జగన్

# కర్ణాటక ఫలితాలపై తెలంగాణ నేతల్లో ఉత్కంఠ

## మెజారిటీ వస్తే సరే, లేకున్నా అధికారం...

## బి ప్లాన్‌పై బిజెపి,కాంగ్రెస్ సిద్దమవుతున్నవేళ

## కింగ్ మేకర్ కాదు కింగే అంటున్న జెడిఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే12:**కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడుతున్న వేళ...తెలంగాణలో రాజకీయ పరిణామాలపైన చర్చలు ఊపందుకున్నాయి. కర్ణాటక గెలుపోటములపై ఎవరి లెక్కలు వారేసుకుంటున్నారు. ఎక్కువ శాతం ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపగా, మరికొన్ని హంగ్ వస్తుందని తేల్చేశాయి. వీటి వల్ల ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో గందరగోళం నెలకొంది. అక్కడ ఫలితాలు ఎలా ఉన్న... ఆ ప్రభావం రాష్ట్ర రాజకీయాలపైన ప్రభావితం చూపుతుందనే చర్చ జరుగుతోంది. సాధారణంగా ఏ రాష్ట్ర రాజకీయాలు ఆ రాష్ట్రానికి మాత్రమే పరిమితమవుతాయి. కానీ తెలంగాణలో ఈ ఏడాది చివరలో అసెంబ్లీ ఎన్నికలు ఉండటం ఒక కారణమైతే, పొరుగునే ఉన్న కర్ణాటకలో తెలుగు ఓటర్లు ఫలితాలను శాసించే స్థాయిలో ఉండటం మరో కారణం. కర్ణాటకలో కమలం వికసిస్తే... తమకు కలిసి వస్తుందని తెలంగాణ బిజెపి నాయకత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో అక్కడ ఎన్నికలు ముగిసిన వెంటనే... తెలంగాణపైనే తమ తదుపరి గురి పెడుతామని పార్టీ అగ్రనేతలు గత కొంతకాలంగా చెబుతున్నారు. ఈ క్రమంలోనే దక్షిణాదిన సెకండ్ గేట్ వేగా తెలంగాణ కాబోతోందని, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పలు సందర్భాలలో చెప్పుకొచ్చారు. అయితే రాష్ట్రంలో బిజెపి బలోపేతం చేరికలపైనే ఆధారపడి ఉందని, కర్ణాటకలోకమలం గెలిస్తే చేరికలు సైతం ఊపందుకుంటాయని తెలంగాణ నాయకత్వం భావిస్తోంది. ఇప్పటికే అనేక మంది నేతలతో చర్చలు జరిపిన కాషాయదళం... ఇప్పుడు ఈఫలితాలపైనే...వీరందరి రాక ఆధారపడి ఉందని చెబుతున్నారు. కర్ణాటకలో బిజెపి అధికార పగ్గాలు చేపడితే... నేతలంతా పార్టీలో చేరేందుకు క్యూ కడతారని యోచిస్తున్నారు. అక్కడ కమలం అధికారంలోకి వస్తే ఇక్కడ కాంగ్రెస్‌కు గడ్డు పరిస్థితులు ఎదురుకావడం ఖాయమని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఇక బిజెపి కర్ణాటకలో ఓడిపోతే ఏంటి పరిస్థితి అన్న దానిపైనా రాష్ట్ర నాయకుల్లో చర్చ జరుగుతోంది. అక్కడ హంగ్ వచ్చినా... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా తెలంగాణలో బిజెపి వేగం తగ్గే అవకాశం ఉంటుందని అంచనా. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైతే కొద్దిరోజుల పాటు రాష్ట్ర బిజెపిలోకి చేరికలు ఆగిపోయే పరిస్థితి ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఆ ప్రభావం ఎక్కువ రోజులు ఏమీ ఉండదని, రెండు,మూడు నెలల పాటు పార్టీ కార్యక్రమాల్లో స్తబ్దత నెలకొంటుందని చెబుతున్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నందున రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నాటికి తిరిగి పుంజుకునేందుకు అవకాశం ఉంటుందని కమలనాధులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ కర్ణాటకలో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపడితే... రాష్ట్రంలో హస్తం పార్టీ కొంత మేరకు బలోపేతం అయ్యే అవకాశం ఉందని, పార్టీని వీడే వారి సంఖ్య తగ్గుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకవేళ హంగ్ వస్తే జెడీఎస్ కీలకం కానుంది. ఈ సందర్భంగా ప్లాన్ బీని బిజెపి ప్రయోగించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కర్నాటకలో ఎవరు అధికారంలోకి రానున్నారనే విషయం కొద్ది గంటల్లో తేలిపోనుండగా, అన్ని పార్టీలు తమదైన వ్యూహాల్లో నిమగ్నమయ్యాయి. ఫలితం తమకు అనుకూలంగా వస్తే ఏం చేయాలి? ప్రతికూలంగా వస్తేఏం చేయాలో ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నాయి. మెజారిటీ తమకే వస్తుందని కాంగ్రెస్ విశ్వాసం వ్యక్తం చేస్తుండగా,కింగ్ మేకర్ కాదు కింగ్ అవ్వాలని జెడీఎస్ ఉవ్విళ్లూరుతోంది. ఇక బిజెపి ప్లాన్స్ ఎప్పటిలాగే అంచనాలకు అందకుండా సాగుతున్నట్లు తెలుస్తోంది.

# జిఒ-1ను కొట్టి వేసిన హైకోర్టు

≫ఏపీహైకోర్టు తీర్పు వెలువరించింది.ఈ తీర్పుపై హైకోర్టునే ఏపీ ప్రభుత్వం రివిజన్ పిటిషన్‌ను దాఖలు చేసేందుకు సిద్ధమగుతున్నట్లు సమాచారం.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:12/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 845214
2nd Prize Rs.7000/- 13039
3rd Prize Rs.3500/-
01687 14884 28670 40997 42611
43867 50245 56926 82888 94213
4th Prize Rs.200/-
0556 0719 1460 1466 4242 4291 4326
4832 9386 9993
5th Prize Rs.100/-
0168 1896 3705 5651 5889 5939 6005
6157 6897 6988
6th Prize Rs.50/-
0047 1541 2562 3967 5698 7281 8868
0074 1584 2655 4107 5746 7506 9066
0230 1619 2714 4115 5849 7507 9210
0248 1706 2745 4295 5863 7521 9352
0297 1790 2809 4395 6153 7543 9412
0306 1805 2836 4510 6385 7680 9446
0536 1865 3303 4600 6567 7932 9546
0576 2023 3350 4684 6632 7962 9615
0653 2084 3365 4704 6634 7981 9711
0694 2174 3502 4712 6703 8242 9715
0807 2225 3531 5082 6785 8395
0834 2326 3696 5243 6843 8408
0901 2347 3733 5384 6856 8652
1348 2352 3857 5535 7089 8658
1383 2536 3924 5609 7142 8706

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 247956
2nd Prize Rs.7000/- 45480
3rd Prize Rs.3500/-
12695 16545 31939 43977 58482
61456 64321 74032 93996 98775
4th Prize Rs.200/-
0412 1781 3247 5167 5542 7053 7119
7442 9252 9897
5th Prize Rs.100/-
0972 1681 1940 4973 5741 5880 6522
7756 8052 9422
6th Prize Rs.50/-
0053 1624 3431 4651 6076 7385 9418
0151 1714 3473 4760 6308 7597 9427
0215 1937 3491 4824 6473 7666 9508
0256 2060 3535 4853 6570 7883 9549
0300 2067 3819 4986 6605 8028 9573
0447 2525 3921 5058 6690 8112 9580
0562 2549 3933 5176 6712 8119 9585
0584 2578 4197 5253 6754 8221 9634
0793 2673 4270 5361 6896 8498 9891
0959 2816 4338 5499 7011 8629 9941
0977 2937 4360 5667 7245 8812
1435 3067 4432 5714 7257 8997
1489 3166 4469 5796 7318 9020
1491 3172 4479 6008 7360 9239
1577 3202 4503 6017 7379 9375

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:12/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 329528
2nd Prize Rs.7000/- 25206
3rd Prize Rs.3500/-
07743 08973 12408 15771 32555
36149 37663 37963 65987 86413
4th Prize Rs.200/-
3719 3942 4052 4127 4676 5018 5124
6649 7934 8557
5th Prize Rs.100/-
0880 1245 1646 2931 3391 3544 5386
7295 8789 9559
6th Prize Rs.50/-
0004 1361 2423 3872 5957 7375 8873
0125 1374 2493 3939 5967 7541 8971
0184 1428 2585 4122 6161 7569 9017
0225 1432 2788 4236 6288 7582 9051
0312 1433 2830 4361 6294 7647 9186
0494 1443 2883 4451 6404 7666 9392
0536 1471 3000 4773 6522 7783 9393
0709 1585 3088 4792 6590 7856 9849
0787 1658 3325 4870 6630 7904 9873
0953 1710 3428 4959 6673 8542 9877
0995 1914 3460 4985 6723 8582
1071 2147 3562 4995 6813 8717
1136 2151 3618 5014 6903 8755
1209 2166 3713 5331 6962 8818
1266 2390 3752 5445 7267 8866

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 115835
2nd Prize Rs.7000/- 71419
3rd Prize Rs.3500/-
14944 14984 21453 33666 44167
55003 72831 82547 88153 92506
4th Prize Rs.200/-
1317 1529 1606 2660 2699 3209 4013
4354 5127 7915
5th Prize Rs.100/-
0176 0484 0801 4062 6488 7610 8891
9093 9409 9933
6th Prize Rs.50/-
0140 1863 3269 4327 5291 6843 9061
0195 2102 3297 4343 5312 7002 9313
0370 2249 3318 4557 5322 7006 9330
0578 2271 3354 4608 5477 7319 9363
0752 2480 3543 4616 5533 7547 9398
0838 2575 3552 4642 5739 7564 9560
0938 2622 3554 4660 5777 7879 9648
0939 2664 3879 4702 5890 7890 9805
1072 2676 4079 4787 5938 7948 9819
1140 2696 4201 4842 5994 8058 9901
1276 2703 4235 4884 6217 8136
1279 2844 4249 4991 6228 8187
1345 2942 4281 5102 6389 8215
1614 3032 4282 5114 6504 8705
1749 3135 4295 5180 6755 8910

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:12/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 541263
2nd Prize Rs.7000/- 57828
3rd Prize Rs.3500/-
08786 27448 46087 46190 47117
54517 61661 83350 97360 99943
4th Prize Rs.200/-
0053 0489 1129 1227 2077 2488 3669
3835 5551 8314
5th Prize Rs.100/-
1175 1199 3267 5034 5840 6917 7909
8053 8667 9663
6th Prize Rs.50/-
0167 1081 2943 4694 6409 7816 9416
0202 1160 2956 4696 6498 7826 9423
0329 1349 3040 4738 6609 7905 9617
0346 1575 3096 4797 6657 7944 9636
0388 1699 3184 4881 6663 8128 9677
0431 1937 3459 5095 6885 8198 9770
0488 2063 3463 5397 7041 8286 9775
0497 2087 3495 5416 7071 8396 9791
0566 2386 3651 5435 7073 8399 9806
0575 2403 3746 5455 7116 8727 9927
0590 2595 3847 5486 7342 9203
0688 2652 3881 5546 7372 9205
0900 2768 3999 5793 7513 9277
0907 2870 4241 6100 7639 9309
0979 2901 4263 6184 7802 9381

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 173487
2nd Prize Rs.7000/- 13219
3rd Prize Rs.3500/-
01824 14195 19659 30633 30650
34022 39078 63159 68225 88666
4th Prize Rs.200/-
0109 0142 0247 2713 2839 4169 6699
7625 7844 9394
5th Prize Rs.100/-
0470 0954 0955 3068 3234 4344 4964
6663 7639 8117
6th Prize Rs.50/-
0024 2213 3421 4899 6867 7927 9225
0051 2286 3453 4943 6893 7942 9252
0186 2318 3484 5006 7164 7994 9282
0296 2345 3532 5020 7198 8047 9317
0397 2499 3793 5041 7210 8433 9578
0455 2819 3869 5414 7239 8448 9605
0558 2876 3886 5425 7351 8506 9607
0959 2907 3892 5659 7596 8511 9649
1164 3084 3918 5666 7634 8522 9762
1267 3168 3936 5834 7643 8583 9785
1532 3254 3948 6029 7746 8731
1562 3261 3987 6274 7764 8899
1574 3318 4153 6400 7776 8921
2110 3333 4330 6482 7787 8959
2122 3343 4533 6608 7893 9095

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:12/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 866426
2nd Prize Rs.7000/- 84031
3rd Prize Rs.3500/-
09467 10105 19680 35472 37171
53637 69201 72542 78167 83568
4th Prize Rs.200/-
2395 2664 4110 4931 5377 6112 6770
6794 7412 7433
5th Prize Rs.100/-
0007 0786 2166 3520 4657 5930 6595
7739 8664 9559
6th Prize Rs.50/-
0159 1545 2630 3934 5825 6877 8689
0353 1568 2729 4114 6064 7047 8987
0484 1670 2815 4362 6103 7146 9216
0766 1700 2922 4611 6117 7225 9308
0960 1713 3027 4635 6276 7273 9427
1069 1720 3070 4975 6391 7274 9620
1187 1723 3326 5089 6447 7706 9622
1192 1989 3500 5138 6573 7862 9830
1206 1990 3724 5151 6575 7905 9904
1318 2098 3738 5308 6607 8174 9948
1336 2110 3773 5395 6642 8176
1401 2182 3784 5562 6667 8219
1422 2412 3795 5658 6692 8375
1476 2439 3910 5711 6752 8501
1515 2490 3915 5808 6845 8521

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 781918
2nd Prize Rs.7000/- 35333
3rd Prize Rs.3500/-
14461 18741 32700 39427 46205
59563 79071 91298 91645 98558
4th Prize Rs.200/-
0316 1591 4009 4507 4794 5510 6591
7239 8626 8672
5th Prize Rs.100/-
1745 4104 4271 6715 6755 6900 7630
8584 8798 8947
6th Prize Rs.50/-
0025 1073 2809 3883 5331 6844 8004
0057 1087 2861 3995 5355 6884 8255
0135 1543 2907 4126 5544 7032 8300
0330 1580 2922 4147 5771 7074 8530
0401 1595 2951 4266 5835 7131 8806
0402 1641 2958 4328 5843 7255 9119
0418 1761 3000 4606 5973 7321 9238
0442 1780 3172 4639 5982 7432 9273
0491 2014 3274 4834 5997 7458 9729
0517 2318 3310 4862 6246 7483 9897
0706 2338 3689 4914 6329 7604
0819 2460 3737 5004 6455 7663
0848 2585 3740 5105 6519 7680
0858 2596 3766 5213 6690 7851
0966 2661 3843 5261 6795 7945

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:12/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 743728
2nd Prize Rs.7000/- 34344
3rd Prize Rs.3500/-
35342 47048 53278 57188 66181
74763 89210 94217 95962 96786
4th Prize Rs.200/-
0219 2820 2829 5421 5632 5641 8116
8603 9158 9212
5th Prize Rs.100/-
1291 2392 2809 3833 3961 5268 5408
6384 8169 8618
6th Prize Rs.50/-
0530 1908 3653 5068 6780 7895 9514
0559 1911 3690 5086 6828 7900 9552
0646 1920 3822 5104 6867 7994 9562
1057 2178 3847 5359 7024 8027 9591
1068 2290 3937 5548 7205 8296 9639
1351 2413 3992 5571 7208 8351 9752
1355 2485 4117 5640 7301 8520 9800
1390 2674 4282 5829 7361 8747 9910
1426 2933 4295 5922 7375 8892 9987
1513 3063 4466 6031 7384 8999 9995
1523 3104 4606 6117 7421 9137
1545 3228 4681 6146 7456 9341
1577 3255 4760 6209 7777 9378
1785 3333 4853 6403 7835 9391
1885 3574 4973 6472 7844 9500

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 945124
2nd Prize Rs.7000/- 35819
3rd Prize Rs.3500/-
01954 18731 22738 34672 46354
52624 72469 77629 88205 96630
4th Prize Rs.200/-
1645 1983 2191 2557 4741 6611 7545
7725 7936 8532
5th Prize Rs.100/-
1418 1834 2583 4086 4692 4979 6079
7041 8904 9055
6th Prize Rs.50/-
0031 1699 2881 4467 5987 7057 8784
0129 1729 2991 4703 6098 7136 8803
0269 1835 3016 4707 6255 7279 8946
0616 1847 3140 4880 6407 7281 9065
0620 1849 3143 5085 6489 7283 9199
0776 2168 3456 5173 6572 7307 9281
0790 2230 3750 5230 6579 7467 9440
0791 2459 3825 5259 6624 7692 9480
0851 2534 3828 5274 6681 8023 9831
0861 2566 3868 5300 6682 8095 9927
1142 2660 4071 5380 6688 8202
1245 2665 4148 5452 6738 8249
1425 2721 4244 5541 6761 8371
1428 2825 4394 5556 6931 8514
1534 2833 4464 5587 6941 8739

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:12/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 638841
2nd Prize Rs.7000/- 51183
3rd Prize Rs.3500/-
16606 27101 27519 38116 49247
51914 62705 73310 84690 95436
4th Prize Rs.200/-
0363 1346 1987 2702 3850 5303 6228
6562 6629 7743
5th Prize Rs.100/-
0249 1696 2195 2801 2955 3361 4042
5284 6715 7266
6th Prize Rs.50/-
0086 1347 3111 4954 6114 7272 8445
0216 1447 3133 5098 6138 7318 8539
0359 1459 3440 5132 6142 7354 8540
0388 1835 3537 5197 6244 7415 9026
0415 1984 3628 5391 6267 7665 9082
0479 2015 4004 5473 6336 7794 9186
0737 2062 4074 5479 6370 7884 9225
0927 2074 4089 5675 6508 7977 9281
0961 2236 4140 5754 6642 8076 9353
0992 2274 4177 5767 6674 8101 9607
1006 2403 4305 5820 6703 8134
1033 2490 4603 5880 6787 8355
1049 2503 4619 5957 7127 8383
1103 2644 4850 5991 7205 8392
1193 2856 4863 6006 7229 8422

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 315918
2nd Prize Rs.7000/- 59713
3rd Prize Rs.3500/-
15523 26539 37739 48188 59158
61956 72611 83665 94242 94872
4th Prize Rs.200/-
0260 0637 1082 3204 4936 5623 7607
8578 9049 9435
5th Prize Rs.100/-
0500 3043 3329 3740 3809 4291 4593
6819 7966 8416
6th Prize Rs.50/-
0011 1523 2920 4455 6170 8176 9421
0071 1752 3037 4494 6604 8325 9429
0144 1820 3046 4689 6642 8559 9519
0251 1822 3124 4960 6678 8630 9599
0521 1858 3149 5122 6681 8721 9614
0567 1939 3185 5184 6735 8735 9615
0671 2065 3259 5243 6967 8886 9654
0754 2215 3378 5259 6978 8917 9705
0758 2242 3438 5343 6989 8920 9741
0770 2248 3586 5432 7091 9113 9865
1006 2375 3835 5498 7529 9233
1009 2672 3870 5592 7636 9247
1066 2736 3972 5608 7824 9339
1178 2783 4059 5618 7835 9350
1248 2880 4203 6038 8023 9391

# వివేకా లేఖకు నిన్ హైడ్రేట్ పరీక్షకు సిబిఐ కసరత్తులు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి మాజీమంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక ప్రక్రియ నిర్వహించేందుకు సిబిఐ సన్నద్ధమవుతోంది. హత్యకు ముందు వివేకానంద రెడ్డి రాసినట్లుగా వున్న లేఖపై ఎవరెవరి వేలి ముద్రలు వున్నాయో...?గుర్తించేందుకు సిబిఐ కసరత్తులు చేయసాగింది. ఇందుకు సంబంధిం చిన నిన్ హైడ్రేట్ పరీక్ష నిర్వహించేందుకు సిబిఐ సన్నాహాలు మొదలు పెట్టింది. ఇందుకు సంబంధించి అనుమతించాలని కోరుతూ సిబిఐ అధికారులు నాంపల్లి సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే దీనిపై నిందితులు అభిప్రాయాలను తెలపాలని కోర్టు ఆదేశించింది. వివేకానంద రెడ్డి హత్య జరిగిన ఆయన ఇంట్లో లభించిన లేఖను సిబిఐ అధికారులు 2022 ఫిబ్రవరి 11వ తేదీన సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపడం తెలిసిందే. ఇదే సమయంలో దీనిపై రెండు అంశాలపై వివరాలు తెలియచేయాలని కోరడం విదితమే.

# 2 వారాల బెయిల్

≫ణంలో మంగళవారం ఇమ్రాన్‌ఖాన్‌ను పాక్ రేంజర్లు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఇమ్రాన్ అరెస్ట్‌కు నిరసనగా ఆయన అభిమానులు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. మరోవైపు ఆయన్ని అరెస్ట్ చేయడం అక్రమమని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన్ని విడుదల చేయాలని ఆదేశించింది. ఇస్లామాబాద్ హైకోర్టును ఆశ్రయించి..అక్కడ జరిగే నిర్ణయానికి అనుగుణంగా వ్యవహరించాల్సిందిగా ఖాన్‌కు సుప్రీంకోర్టు సూచించింది. ఈ క్రమంలోనే హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అంతకుముందు మరో కేసులోనూ ఉగ్రవాద నిరోధక కోర్టు మే 23 వరకూ ఖాన్‌కు బెయిల్ ఇచ్చింది.

**హత్యకు కుట్రలు, గుండెపోటు తెప్పించే ఇంజెక్షన్లిచ్చారు**

ఇమ్రాన్‌ఖాన్ విషయంలో జరుగుతున్న పరిణామాలపై ఆయన తరఫు న్యాయవాదులు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ అక్కడి ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేశారు. జైలులోనే ఖాన్‌ను హత్యగావించడానికి కుట్రలు జరిగాయన్నారు. 'తనను జైలులో నిద్రపోనివ్వట్లేదని ఇమ్రాన్ చెప్పారు. టాయిలెట్, బెడ్ లేని ఒక గదిలో ఆయన్ని ఉంచారు. వాష్‌రూమ్ వాడుకోవడానికి అనుమతించలేదు. చిత్రహింసలు పెట్టారు. నెమ్మదిగా గుండెపోటును ప్రేరేపించే ఆహారం, ఇంజెక్షన్లు ఇచ్చారు. ఛాతిలో అసౌకర్యంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఇక ఇస్లామాబాద్‌లోని పోలీస్ లైన్స్‌కు తీసుకువచ్చిన తర్వాత ఆహారం కూడా ఇవ్వడంలేదు అని ఖాన్ తరఫు న్యాయవాదులు వెల్లడించారు.

# కింగ్ మేకర్ ఎవరో?

≫ అధికారంలోని బిజెపి పక్షం మాత్రం 150 సీట్లకుపైగా సాధిస్తామని చెపుతోంది. మెజార్టీమార్కు 113 స్థానాలు సాధిస్తేనే ఏపార్టీ అయినా నేరుగా సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేసే సత్తా ఉంటుంది. లేనిపక్షంలో జెడిఎస్ పాత్ర ఇపుడు రాష్ట్రంలోమళ్లీ కీలకం అవుతుంది. హంగ్ అసెంబ్లీకి తావులేదని స్పష్టమైన మెజార్టీతో వస్తామని కాంగ్రెస్, బిజెపిలు రెండూకూడా ధీమాతోఉన్నాయి. పోలింగ్‌శాతం కూడా భారీ ఎత్తున నమోదయింది. 73.19 శాతంగా ఉంది. పోలింగ్‌పరంగా త్రిముఖపోటీ ఉందని నిపుణులుసైతం అంచనావేసారు. శనివారం సాయంత్రానికే మొత్తం నియోజకవర్గాలన్నింటా ఫలితాలు వెల్లడించేవిధంగా ఏర్పాట్లుచేసారు. రాష్ట్రవ్యాప్తంగా 36కేంద్రాల్లో ఓట్లలెక్కింపు జరుగుతుంది. ప్రతినియోజకవర్గం వారీగా రౌండ్లవారీగా ఓట్ల లెక్కింపు వివరాలను అందించేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లుచేసింది. కర్ణాటకలో మళ్లీ బిజెపి ప్రభుత్వమే ఖాయం అన్న రీతిలో ప్రస్తుత సిఎం బసవరాజ్‌బొమ్మై, యెడియూరప్పలు ధీమాగా ఉన్నారు. ప్రధానిమోడీ నుంచి కేంద్ర మంత్రి అమిత్‌షాసైతం మళ్లీ అధికారం మాదేనని, 150సీట్లకు తగ్గకుండా వస్తాయని వెల్లడించారు. ఇదేక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ వ్యతిరేకత తమకు భారీ మెజార్టీని తెచ్చిపెడుతుందని ఆశిస్తోంది. 40శాతం కమీషన్ల ప్రభుత్వంఅంటూ ఎన్నికల్లోప్రచారంచేసి కొంతమేర ఆదరణను పెంచుకోగలిగిన ప్రధానప్రతిపక్షం రాహుల్‌గాంధీకి గుజరాత్‌కోర్టు శిక్షవిధించిన వైనం కూడా పార్టీపట్ల ప్రజల్లో సానుభూతిని పెంచిందని నిపుణులఅంచనా. అందువల్లనే తమకు 141స్థానాలకు మించి విజయం చేకూరుతుందని, సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని చెపుతున్నారు.

# 'టైఅప్' లేదు.. ఖర్గే

≫ జరపబోమని,భారీ మెజార్టీతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తున్నట్లు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే చెప్పారు. తాముసాధించే సీట్ల సంఖ్య ఆధారంగా తామే ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ఖర్గే చెప్పారు. అయితే ఆపరేషన్ లోటస్‌కు అవకాశాలు ఎక్కువ ఉన్నాయని, ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేసి అధికారం చేపట్టడం అనేది బిజెపికి అలవాటేనని ఖర్గేచెప్పారు. ఫలితాల తర్వాత తాము ఒక నిర్ణయానికి వస్తామని ఆయన చెప్పారు. జెడిఎస్‌తో టైఅప్‌కోసం చర్చలు జరిపామన్నది అవాస్తవమని తాము ఇప్పటివరకూ ఎలాంటి చర్చలుజరపలేద న్నారు. కాంగ్రెస్‌పార్టీకే ఎగ్జిట్‌పోల్ సర్వేలుకూడా భారీ మొత్తంలో వస్తాయని చెప్పిన అంశాన్ని గుర్తుచేసారు. సంకీర్ణ కూటమి అవకాశాలను ఎగ్జిట్‌పోల్స్ తేల్చిచెప్పాయని అందువల్ల జెడిఎస్ కింగ్‌మేకర్ అయ్యే ఛాన్స్ తక్కువేనన్నారు. 2018లో బిజెపి ఏకైక అతిపెద్ద పార్టీగా వచ్చినా మెజార్టీకి తక్కువగా వచ్చింది. కాంగ్రెస్, జెడిఎస్ రెండూ కలిసి సంకీర్ణప్రభుత్వం ఏర్పాటుచేస్తే 14 నెలల తర్వాత బిజెపికి పార్టీలు ఫిరాయించడంతో కుప్పకూలిందని ఆయన గుర్తుచేసారు. అయితే జెడిఎస్ అధినేత ఇటు కాంగ్రెస్, అటు బిజెపి రెండువైపులనుంచి తమకు సంప్రదింపులు వస్తున్నట్లు సంకేతాలున్నాయని చెపుతున్నారు. బిజెపి జెడిఎస్ టైఅప్ అవుతాయన్న పుకార్లు ఎక్కువవినిపిస్తు న్నాయి. కాంగ్రెస్ నాయకులు మాత్రం తమకు 150 స్థానాలు వస్తాయని, మెజార్టీమార్కు 113ను దాటేస్తామని చెపుతోంది. కెపిసిసి చీఫ్ డికెశివకకుమార్ రాష్ట్రంలో తామే ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. జెడిఎస్, బిజెపిచర్చల పుకార్లపై ఆయన స్పందిస్తూ వారిని చేసుకోనివ్వడం తామే ఏకైక అతిపెద్ద పార్టీగా వచ్చి ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని చెప్పారు.

## వారం - వర్జ్యం

**13-5-2023 శనివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
అష్టమి ఉ.08-05; తదుపరి నవమి తె.05-40
ధనిష్ఠ మ.12-55
వర్జ్యం రా.07-38 ల 09-07
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. స్వల్ప ధన లాభ సూచనలున్నాయి.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**మిథునం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. క్రయ-విక్రయాలు లాభం.

**కర్కాటకం:** ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది. శుభ కార్య చర్చలు వాయిదా.

**ధనుస్సు:** వ్యాపారులకు లాభాలుంటాయి. మానసిక ఒత్తిడి ఉంటుంది.

**మకరం:** వాహన యోగం. ఉద్యోగులకు ఉన్నతాధికారుల ప్రశంసలు లభిస్తాయి.

**కుంభం:** వ్యాపారులకు సమస్యలుంటాయి. కోర్టు విషయాలు సానుకూలం.

**మీనం:** ఉన్నతాధికారం లభిస్తుంది. వ్యాపారులకు పోటీ ఎక్కువవుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఆదివారం
నీ సరదంతాలపై నిఘా?
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 102, పేజీలు : 12 వెల : 6.50


## 68మంది న్యాయాధికారుల పదోన్నతులపై సుప్రీం స్టే

9లో

## రూ.30వేల ఉద్యోగిని అక్రమాస్తులు ఏడు కోట్లు!

## జిఒ-1ను కొట్టి వేసిన హైకోర్టు

**విజయవాడ,మే12, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సభలు,రోడ్‌షోల సందర్భంలో శాంతి భద్రతల పరిరక్షణ భంగం కలుగకూడదనే భావనతో అమలులోకి తీసుకుని వచ్చిన జీవో నెంబరు ఒకటి ప్రజా హక్కులకు విఘాతం కలిగించేదిగా ఉందని ఏపీ హైకోర్టుఅభిప్రాయపడింది,ఈ జీవోను శుక్రవారం ఏపీ హైకోర్టు కొట్టివేసింది,రాష్ట్రంలో ప్రధాన విపక్ష నిర్వహించిన రెండు రోడ్‌షోలు,అనంతర కూడళ్ళ సమావేశాల సందర్భంలో 11మందివరకు మృత్యువాత పడ్డారు. ఈ పరిణామాల క్రమంలో ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో సభలు, రోడ్‌షోలు, ర్యాలీలపై ఆంక్షలు విధిస్తూ జీవో నెంబరు1ని తీసుకుని వచ్చింది.దీనిపై విపక్షాలు పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం చేసాయి.సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి ,మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణ సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.రామకృష్ణ తరపున లాయర్ అశ్వినీకుమార్ వాదనలు వినిపించారు.రోడ్‌షోలను కట్టడి చేసేలా జీవో ఉందని హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. ప్రతి పక్షాలు గొంతు నొక్కేందుకు జీవో తెచ్చారని, పోలీస్ యాక్ట్ 30కు భిన్నంగా జీవో నెంబరు1 జారీ చేసారని న్యాయవది వాదనలు విన్పిం చారు.ఇరు వైపుల వాదనల విన్నత అనంతరం మూడు నెలల కితమే తీర్పు ప్రకటనలో జాప్యం తీసు కుంది. ఈ కేసులో రామకృష్ణతోపాటు ఇతర పార్టీలకు చెందిన వారు ఇంప్లీడ్ అయ్యారు.హైకోర్టు తీర్పులో జాప్యం చేస్తుదంటూ పిటిషనర్లు సుప్రీంను ఆదేశించారు. విషయాన్ని ఆ హైకోర్టులోనే పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు పిటిషనర్లుకు తెలిచ్చి చెప్పింది. ఈ నేపథ్యంలో జీవో నెంబరు1ని కొట్టి వేస్తూ

≫2



## కింగ్ ఎవరో! కింగ్ మేకర్ ఎవరో?

### కన్నడ నేతల భవిష్యత్తు తేలేది నేడే

### 36 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు

### సాయంత్రానికే మొత్తం ఫలితాలు వెల్లడి

**బెంగళూరు,మే 12:** ఓట్లపోలింగ్ పూర్తయిన కర్ణాటక అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్లలెక్కింపునకు సర్వం సిద్ధం అయింది. మొత్తం 224 నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థుల జాతకాలన్నీ ఇవిఎంలలో నిక్షిప్తం అయ్యాయి. ప్రచారంలో పోటాపోటీగా నిలిచిన కాంగ్రెస్, బిజెపిలమధ్యనే పోటీ నెలకొంటూంటే జెడిఎస్ కింగ్‌మేకర్ అవుతామన్న ధీమాతో ఉంది. కింగ్‌మేకర్‌కాదు మేం కింగ్‌లుగానే ఉంటామని జెడిఎస్ అధినేతలుచెపుతున్నా వాస్తవానికి అంతగా లేదని తెలుస్తోంది. ప్రధానపోటీ అంతా కూడా కాంగ్రెస్ బిజెపిల మధ్యనే కొనసాగుతోంది. 140 స్థానాలకుపైబడి తమకు వస్తాయని కాంగ్రెస్ అధినేతలు ఘంటాపథంగా చెపుతున్నారు. ఎగ్జిట్‌పోల్ సర్వేలు తప్పని మాకు అంతకంటే ఎక్కువ సర్వేలు వస్తాయని కెపిసిసి చీఫ్ డికెశివకుమార్ చెపుతుంటే

≫2

### జెడిఎస్‌తో ఎలాంటి 'టైఅప్' లేదు.. ఖర్గే



**న్యూఢిల్లీ, మే 12:** కర్ణాటక ఎన్నికల ఫలి తాలువెలువడటానికి ఒక రోజు ముందే కాంగ్రెస్ తనపంథానుస్పష్టం చేసింది. జెడిఎస్ మరే ఇతర పార్టీతోను చర్చలు

≫2

## చుక్కల భూములకు శాశ్వత విముక్తి

### 22ఎ నిషేధిత భూముల జాబితా నుంచి ఈ భూములకు పరిష్కారం

### 97,271 మందికి శాశ్వత భూహక్కు

### కావలి బహిరంగ సభలో సిఎం జగన్



శుక్రవారం కావలి బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

**కావలి(నెల్లూరు), మే 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతన్నల పక్షపాతిగా జగనన్న ప్రభుత్వ పరిపాలన సాగిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలిలో మున్సిపల్ మినీ స్టేడియంలో శుక్రవారం కిక్కిరిసిన ప్రజల సమక్షంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా చుక్కల భూముల సమస్యలతో రైతన్నలు తల్లిడిల్లిపోతున్నారన్నారు. ఈ చుక్కల భూములు ఎటువంటి అవసరాలకు పనికి రాకపోవడంతో రైతన్నల బాధలు వర్ణణాతీతంగా మారాయన్నారు. వారి బాధలను గమనించి చుక్కల భూముల సమస్యని పరిష్కరించి రైతులను ఆదుకోవాలన్న సంకల్పంతో కావలిని వేదికగా చేసుకొని ఈ సమస్యని ఇక్కడే పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. 22ఎ నిషేధిత భూముల జాబితా నుంచి ఈ భూములకు విముక్తి కలిగించి రైతులకు శాశ్వత భూహక్కును కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ రాష్ట్రంలో 97 వేల 271 మంది రైతులకు 2 లక్షల 6 వేల ఎకరాలు చుక్కల భూముల జాబితా నుంచి తొలగించి శాశ్వత భూహక్కు పట్టాలను ఇస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతులకు మంచి జరగాలని కోరుకుంటున్న మనసున్న ప్రభుత్వమన్నారు. వంద సంవత్సరాల క్రితం భూసర్వే జరిగిందన్నారు. అప్పటి నుంచి గ్రామాలలో విభేదాలు, కేసులు, కొట్లాటలు, కోర్టు కేసులు వున్నాయన్నారు. రైతులకు మంచి చేసి ఆదుకోవాలన్న సంకల్పంతో రాష్ట్రంలో తొలి సారిగా జగనన్న ప్రభుత్వం భూసర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ నెలాఖరుకు 2 వేల గ్రామాలలో భూసర్వే పూర్తయి విభేదాలకు, వివాదాలకు తావులేకుండా పూర్తిస్థాయిలో భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న భావనతో చుక్కల భూముల సమస్యకు చారిత్రాత్మక పరి ష్కారం చేసి చూపించామన్నారు. రైతుల భూము లకు ఎక్కువ ధరలు పలికే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో 2016 సంవత్సరంలో 22ఎ నిషేధిత జాబితా కింద రైతుల్ని ఇబ్బందులు పెడుతూ చర్యలు చేపట్టాడన్నారు. రైతన్నలకు ద్రోహం చేశాడన్నారు. తాను చేపట్టిన పాదయాత్రలో నేనున్నాను, నేను విన్నాను, నేను అండగా వుంటాను అని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఒక్క రూపాయిలంచం లేకుండా చుక్కల భూముల సమస్యలు పరిష్కరించి రైతులకు పట్టాదార్ పాసు పుస్తకాలు అందించే బృహత్తర కార్యక్రమానికి కావలిని వేదికగా చేసుకోవడం ఎంతో ఆనందంగా వుందన్నారు. దశాబ్దాల సమస్యకు చెరమగీతం పాడుతూ చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారం చేశామన్నారు. రైతన్నలు ఇక శాశ్వితంగా సర్వహక్కులతో భూముల్ని మీకు ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకోవచ్చునని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. రైతులకు రైతు భరోసా కేంద్రాలను, వైఎస్‌ఆర్ రైతు భరోస పంటల బీమా, భూరక్ష పథకం, జీరో వడ్డీకే రుణాలు, దళారుల ప్రమేయం లేకుండా రైతులకు మద్దతు ధర కల్పిస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమన్నారు.

**కావలికి వరాల జల్లులు:** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కోరిక మేరకు కావలి నియోజకవర్గానికి 150కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నానని హామీ ఇచ్చారు.కావలి పెద్దచెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కోసం 35 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నానని సిఎం ప్రకటించారు. సంగం నుంచి హైలెవల్ కెనాల్ నిర్మాణానికి 20కోట్లరూపాయలు సిఎం మంజూరు

≫2

## కర్ణాటక ఫలితాలపై తెలంగాణ నేతల్లో ఉత్కంఠ!

2లో

### కింగ్‌మేకర్‌కాదు, కింగే అంటున్న జెడిఎస్

## విద్యుద్ఘాతంతో 4 గజరాజులు మృతి

10లో



## ఇమ్రాన్‌ఖాన్‌కు 2 వారాల బెయిల్

### ఇస్లామాబాద్ హైకోర్టు ఆదేశం

**ఇస్లామాబాద్, మే 12:** అల్ ఖదీర్ ట్రస్ట్ కేసులో పాకిస్థాన్ మాజీప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్(పిటిఐ) పార్టీ అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్‌కు ఊరట లభించింది. ఈ కేసులో ఇస్లామాబాద్ హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం శుక్రవారం ఆయనకు రెండు వారాలపాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. విచారణ సందర్భంగా కోర్టు వద్దకు ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. భారీ బందోబస్తు మధ్య ఆయన్ని కోర్టులో హాజరుపరిచారు. ద్విసభ్య ధర్మాసనం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఇదేకేసులో ఇదేకోర్టు ప్రాంగ

≫2

## ప్రపంచ ఆహార భాండాగారం భారత్

### ఉద్యాన రంగంలో 14 శాతం ఉపాధి అవకాశాలు, దానిలో 42శాతం మహిళలే

### ఉద్యాన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్



శుక్రవారం డాక్టర్ వై.ఎస్.ఆర్.హార్టికల్చర్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో డిగ్రీలు ప్రదానం చేస్తున్న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

**తాడేపల్లిగూడెం,మే12,ప్రభాతవార్త:** భారతదేశాన్ని ప్రపంచానికి ఆహార భాండాగారంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అభివర్ణించారు. పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెంగ్రామంలో గల డాక్టర్ వై.ఎస్.ఆర్. హార్టికల్చర్ యూనివర్సిటీ 5వ స్నాతకోత్సవం ఛాన్సలర్,రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సూపర్ పవర్ గా భారతదేశం ఎదుగుతోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న జనాభాకు అనుగుణంగా వారి మనుగడను కొనసాగించడానికి వ్యవసాయం, హార్టికల్చర్ పంటలు ఎన్నో సవాళ్లు విసురుతున్నాయన్నారు. భవిష్యత్‌లో పోషకాహార భద్రత మరింత ఎక్కువ ప్రాముఖ్యతను సంతరించుకోనుందని ఆయన పేర్కొన్నారు. ఉద్యాన ఉత్పత్తి ఇప్పటికే దేశంలోని వ్యవసాయోత్పత్తిని అధిగమించిందని, ఇది స్థూల జాతీయోత్పత్తిలో 6శాతంగా ఉండడం శుభ పరిణామం అని గవర్నర్ పేర్కొన్నారు. ఉద్యానపరంగా 14 శాతం ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని, అందులో 42శాతం మహిళలే కావడం గొప్ప విషయమన్నారు. ఆహారం, పోషకాహార భద్రత సవాళ్లు మన జాతీయ భద్రతలో అంతర్భాగంగా ఇమిడి ఉన్నాయన్నారు. ఎన్నో తరాలుగా మన దేశం జాతీయ ఆహార భాండాగారిన్న ఆచరాణాత మార్గంలో సమృద్ధిగా నిర్వహించిందన్నారు. ఇది మాన్‌సూన్‌ల మార్పులపై భారతీయ వ్యవసాయంపై ఆధారపడకుండా వాటికి అతీతంగా కావడం భారతదేశ ప్రత్యేకత అని గవర్నర్ అన్నారు. గత కొన్ని దశాబ్దాలు గా ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతమైన ఉద్యానవన వృద్ధిని సాధించామని, ఉద్యానవనాన్ని రాష్ట్రంలో సూర్యోదయ రంగంగా గుర్తించామని, 17.84 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 312.34 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితె దేశంలోనే రెండోస్థానంలో ఉందని ఆయ న స్పష్టం చేసారు. ఉద్యానవన ఉత్పత్తిలో ఇన్‌పుట్ వినియోగ సామర్థ్యాన్ని పెంచడానికి రోబోటెక్ టెక్నాలజీలు, డ్రోన్‌ల రూపకల్పన,ఉపయోగం వంటి సరిహద్దుసాంకేతికతలతోవిశ్వవిద్యాలయం కూడా ముందుకు సాగడం హర్షణీయమ

≫2

## సిఎంను నిద్ర లేపడానికే టిడిపి రైతు పోరుబాట

### చంద్రబాబు



**తణుకు-ప్రభాతవార్త:** ఇరగవరం నుండి తణుకు వరకు జరిగిన 12 కిలో మీటర్ల పోరుబాట కార్యక్రమం మూడు రోజులు పాటు ఈ ప్రాంతంలో పర్యటించడం రైతు సమస్యలపై పని చేయడం నిద్ర పోతున్న ముఖ్యమంత్రిని లేపటమే ప్రధాన లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం రాత్రి తణుకులో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రావలసిన బాధ్యత లేదా రైతు కన్నీళ్లు తుడవాలిమ్సన అవసరం లేదా అని ప్రశ్నించారు. రైతులకు న్యాయం జరగాలన్నా, యువతకు న్యాయం జరగాలన్నా రాష్ట్రం పురోగతి సాధించాలన్నా సైకో పాలన పోవాలన్నారు. ముఖ్యమంత్రికి ఏ వ్యవస్థ మీద నమ్మకం లేదని అందుకు పదేపదే కోర్టు గుమ్మం ఎక్కవలసి వస్తుందన్నారు. ముఖ్యమంత్రిని గొంతెమ్మకోర్కెలు ఎవరుకోరలేదని స్పష్టం చేసారు.

మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధా కృష్ణ, తెలుగుదేశం నాయకులు జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, మాజీ మంత్రులు పితాని సత్యనారాయణ, పీతల సుజాత, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూ నాణ్యతను మెరుగుపరచండి

10లో

## సుకుమాలో ఎదురుకాల్పులు

### మావోయిస్టు మృతి

**చర్ల ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లాలో మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు మృతిచెందగా భారీ ఎత్తున మావో సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. సిర్సేటి గ్రామ సమీపంలో కొడెల పారా అటవి ప్రాంతంలో కూబింగ్ ఆపరేషన్ ముగించుకొని తిరుగు ప్రయాణం భద్రతా బలగాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో మావోయిస్టు దాడి నుంది తేరుకున్న భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరపగా ఈ కాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందగా మరో నలుగురు గాయపడినట్లు తెలిసింది. ఈ ఎదురుకాల్పులో డిఆర్‌జిఎస్, టిఎఫ్‌సిఆర్‌పిఎఫ్ బలగాలు సంయుక్తంగా పాల్గొన్నాయి.

కాల్పుల అనం తరం ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకొని కూబింగ్‌ను ముమ్మరం చేసారు. ఎదురు కాల్పుల్లో మృతిచెందిన మావోయిస్టు మృత దేహం గురించి అరా తీస్తున్నట్లు సుకుమా జిల్లా ఎస్‌పి తెలిపారు.

## ఓట్లు వేయండి.. సిఎం అవుతా

### ఎన్నికల్లో త్రిముఖ పోటీకి దిగి బలికాలేను

### వ్యూహం నేను వేస్తా, పార్టీ బాధ్యత మీది

### మండల, డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశంలో పవన్ కల్యాణ్



**విజయవాడ,మే12, ప్రభాతవార్తప్రతినిధి:** ఓట్లు వేయకుండా సీఎం ఎలా అవుతానని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ తన పార్టీ శ్రేణులను ప్రశ్నించారు.సీఎం,సీఎం అని కేకలు వేస్తే ముఖ్యమంత్రిని కాలేనన్నారు.రాష్ట్రంలో డిసెంబరులో ఎన్నికలు పెట్టే అవకాశముందని, జూలై నుంచి రాష్ట్రంలోనే ఉంటానని స్పష్టం చేసారు.పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన జనసేన మండల, డివిజన్ అధ్యక్షుల సమావేశంలో పవన్ కల్యాణ్ తీవ్ర ఉద్వేగంతో మాట్లాడుతూ క్రేన్లతో గజమాలలు వేసేకన్నా,ఓట్లువేయాలని, అలా చేస్తేనే తాను సీఎం అవుతానన్నారు.తాను మరోసారి ఎన్నికల్లో త్రిముఖ పోటీకి దిగి ఓడిపోవడానికి సిద్ధం లేనన్నారు.తనకు కనీసం ఎంఐఎంకిచ్చినట్లో, తమిళనాడులో విజయ్‌కాంత్ పార్టీకి ఇచ్చినట్లు కనీస సీట్లు ఇవ్వనిదే,సీఎం అభ్యర్థిత్వం ఏవిధంగా అడగగలనని ప్రశ్నించారు. జనం ఓట్లు వేయాలన్నారు. ప్రజాశక్తిని ఓట్లు కింద మార్చుకోవాలంటే నా అంత బలీయంగా తిరగాలన్నారు.ఒక్కొక్కరు వంద ఓట్లు వేయించగలిగే సత్తా ఉండాలన్నారు.ఏంచేసినా నిర్మాణాత్మకంగా చేయాలన్నారు,సీఎం అనే పదవి రావాలంటే సముచిత స్థానంలో గెలిపించాలన్నారు.తాను మానవతావాదిని, దేశభక్తుడిని,ఏటా కార్యకర్తల ఆరోగ్యం కోసం రూ.కోటి ఖర్చు చేస్తున్నానన్నారు.నేను సర్వస్వాన్ని వదిలి మీ కోసం 2014 మద్దతిచ్చామన్నారు. తప్పులు ఎండగట్టామన్నారు. ప్యూడలిస్టిక్ సిద్ధాంతాలతో రాష్ట్రాన్ని వైకాంగ్రెస్ పార్టీ నలిపేస్తోందన్నారు.ఎన్నికల్లో మనకు జగన్ ప్రత్యర్థి అని గుర్తుపెట్టుకోవాలన్నారు.ఆయన పార్టీ రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసింది. రాష్ట్రంలో గుండాయిజాన్ని పెంచి పోషించిందన్నారు.రైతులు,నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.వైకాంగ్రెస్‌పార్టీనేనన్నారు. నిరుద్యోగులను మోసగించిన వైకాంగ్రెస్‌ను ప్రత్యర్థిగా భావించాలా అన్నారు. హెలికాప్టర్ వెళ్తుంటే పచ్చనిచెట్లు కొట్టేస్తారా?...ప్రజల్లో పచ్చదనాన్ని చంపేస్తున్నారన్నారు. రాష్ట్రానికి

≫2

## జన సంక్షేమం కోసం యజ్ఞం

● సిఎం జగన్ మహాసంకల్పం స్వీకరణతో యాగం ప్రారంభం ● వేదఘోషతో శోభిల్లుతున్న విజయవాడ



శుక్రవారం ముఖ్యమంత్రి జగన్‌ను యాగశాలకు ఆహ్వానిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మ పరిరక్షణ. సమస్త జన స ంక్షేమం, రాష్ట్ర సస్యశ్యామలమై. సర్వతో ముఖాభివృద్ధి సాధించేందుకు ఏపీ ప్రభుత్వం అష్టోత్తర శత కుండాత్మక చండీ, రుద్ర, రాజశ్యామల. సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం శుక్రవారం ప్రారంభమైంది. విజయవాడ నగరంలో ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో వేదమంత్ర ఘోష నడుమ దేవాదాయశాఖ ఏర్పాటు చేసిన ఈ మహాయజ్ఞాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి యజ్ఞసంకల్పం తీసుకోవడం,నాంది ప్రస్తానం, కపిలగోపూజలతో ప్రారంభించారు. సంప్రదాయక దుస్తులు ధరించి సీఎం జగన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన మహాసంకల్పం స్వీకరించిన తరువాత మహియజ్ఞం ఆరంభమైంది.యాగశాల ప్రాంగణంలో నేడు ఉదయం 5గంటలకు మహామంగళ వాయిద్య, హృద్యనాదం, భగవత్ ప్రీతిగా వేదస్వస్తి, గోపూజ.విఘ్నేశ్వర,విష్వక్సేన పూజలు, పుణ్యావాహవచనం, దీక్షాధారణ,అజస్ర దీపారాధన తదితర కార్యక్రమాలు మొదలయ్యాయి.సీఎం జగన్ యాగనియమావళిని అనుసరించి నిర్దేశిత సమయానికి యజ్ఞ ప్రాంగణానికి చేరుకున్నారు. ఆయనకు దేవాదాయశాఖా మంత్రిత్వశాఖను చూస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ,మంత్రి జోగిరమేష్,ఎండోమెంట్ కమీషనర్, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తదితరులంతా ఘనంగా స్వాగతం పలికారు. వేద పండితులు ఆయన వేదమంత్రోచ్ఛరణ నడుమ సీఎం జగన్‌ను ఆహ్వానించారు. సీఎం జగన్ యజ్ఞ సంకల్పం తీసుకున్న అనంతరం మహాయజ్ఞం ప్రారంభమైంది.గోశాల వద్ద ప్రత్యేక పూజలు సీఎం జగన్ చేసారు. కపిలగోవుకు సీఎం జగన్ భక్తిశ్రద్ధలతో హారతిని ఇచ్చారు.అఖండ దీపారధనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం జగన్‌కు తాత్వికులు, మహాపండితులు, రుత్వికులు మహదాశీస్సులు అందించారు.ప్రభుత్వాదినేత స్వయంగా ధార్మిక కార్యక్రమాలకు హాజరై, ప్రజల మనోభా వాలకు అనుగుణంగా ఆర్షధర్మం నిర్వహించడం బాధ్యతన్నారు.ఇది గ్రహించడం ప్రతి ప్రభుత్వాదినేతకు కీలకంగా గుర్తుంచుకోవాల్సిన అవసరమన్నారు. ప్రజాభిష్టానికి తమ ప్రభుత్వం

≫2

వార్త

మార్పు చెందడానికి మార్గాలు లేని రాజ్యం జీవన వనరులు లేని రాజ్యం వంటిది.

-ఎడ్మండ్ బర్క్

# 'కల్తీ'కి కాపలాదారులెవరు?

ప్రజాసంక్షేమమని పదేపదే చెప్పుకునే పాలక పెద్దలు కల్తీ వల్ల జరుగుతున్న అరిష్టాలు,అనర్థాలు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. దేశవ్యాప్తంగా కేవలం ఈకల్తీ కారణంగానే కోట్లాదిమంది రోగపీడితులు అవుతున్నారు.యేడాదికి లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. ఇంకొందరు ఏళ్ల తరబడి మంచానికే పరిమితమై కృంగికృశించి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అయినా ఎందుకోఏమోకానీ ఈ కల్తీని అరికట్టే విషయంలో పాలకులు సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారనే విమర్శలు ఏనాటినుంచో ఎదుర్కొంటున్నారు. ఫలితంగా కల్తీ పొగమంచులా విస్తరించిపోతున్నది.తినే పప్పులో కల్తీ, నూనెలో కల్తీ, కారంలో కల్తీ, చివరకు ప్రాణాపాయస్థితి నుండి కాపాడే మందుల్లో కల్తీ. అదేకాదు పౌష్టికా హారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ ఇదీఅది అనకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. రానురాను ఈ కల్తీ మనిషి మనుగడకే ప్రమాదంవాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. కల్తీ ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, అంతటా వ్యాపిస్తున్నా అడిగేవారు, అడ్డగించే వారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది.ఒకరకంగా చెప్పా లంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. ఒకటిని విడిచి మరొకటి ఉండదు. అందుకే పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది.మరొకపక్క దీనిని అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలే చేశారు. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయలు ప్రజాధనం వ్యయంచేసి పెద్దసంఖ్యలో అధికారులను నియమించారు. సదరు చట్టాలు కానీ,అధికారులు కానీ ఈకల్తీని నిరోధించలేకపోతున్నారు. అప్పుడప్పుడు జనం కన్నీరు తుడవడానికి తమ ఉనికిని గుర్తు చేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారేతప్ప ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న ఈ కల్తీని నిరోధించేందుకు నిర్మాణాత్మక పటిష్టమైన చర్యలు చేపట్టి పునరావృతం కాకుండా చేయలేకపోతున్నారు. ఇది ఎక్కడో మారుమూల గ్రామాల్లో జరగడం లేదు. ఇక్కడా, అక్కడా అని తేడా లేకుండా అన్ని పట్టణాల్లోనూ, నగరాల్లోనూ చివరకు కేంద్రమంత్రులు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సీనియర్ అధికారులు కొలువై ఉండే రాజధాని నగరాల్లో సైతం కల్తీ నిరాటంకంగా జరుగుతున్నది. అమాయక ప్రజలు నిలువు దోపిడీకి గురవుతున్నారు. క్షయ, కేన్సర్ వంటి రోగాలకుగురై కోలుకోలేక ఆర్థికంగా చితికిపోయి కృంగికృశించిపోతున్నారు. వ్యవసాయానికి మూలమైన నకిలీ నాసిరకం విత్తనాలు ఆ రంగాన్నే అతలాకుతలం చేస్తున్నాయి. పోలీసులు పట్టుకొని కేసులు పెడుతున్నారు. అయినా ఇది ఆగడం లేదు. ఇక నకిలీ మందులు విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ముప్పైశాతం వరకు డిస్కౌంట్ పేరుతో పెద్దపెద్ద బోర్డులు పెట్టి నాసిరకం మందులు అమ్మే కార్యక్రమం దక్షిణభారతదేశంలో విపరీతంగా పెరిగిపోయినట్లు వార్తలు అందుతున్నాయి. అప్పుడప్పుడు ఈ నాసిరకం నకిలీ మందులు పట్టుబడుతున్నా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. అంతేకాదు విదేశాలకు ఎగుమతి చేస్తున్న మందుల్లో కూడా నాణ్యతాలోపాలు బయటపడడంతో దేశప్రతిష్ట మసకబారిపోతున్నది. ఇక నిరుపేదల నుండి కోటీశ్వరుల వరకు నిత్యం వాడే టీ,కాఫీపొడుల్లో కూడా కల్తీ జరుగుతున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా దాదాపు నలభైకోట్ల కిలోలకుపైగా టీ,కాఫీ పొడులు వాడుతుండగా తెలుగు రాష్ట్రాల్లో మూడు, నాలుగు కోట్ల కిలోలు ఉన్నట్లు అధికారవర్గాల అంచనాను బట్టి తెలుస్తున్నది. ఇందులో భారీ ఎత్తున కల్తీ జరుగుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా వాడేసిన టీపొడిని సేకరించి తూకం బాగా వచ్చేందుకు ఏకంగా ఇనుపరజను కలుపుతున్నారనే ఆరోపణలున్నాయి. ఇవేమీ కొత్త విషయాలు కాదు. అప్పుడప్పుడు దాడుల్లో బయటపడుతూనే ఉన్నాయి. ఇక చిన్నపిల్లలు ఇష్టపడే చాక్లెట్లు, బిస్కెట్లల్లో కూడా ఎప్పటికప్పుడు బయటపడుతూనే ఉన్నాయి. అన్నింటికంటే మించి నూనెల్లో కల్తీ తారాస్థాయికి చేరింది. ఆ మధ్య జంతు కళేబరాలను లారీల్లో తీసుకువెళ్తూ కొందరు పట్టుబడ్డారు. వాటి నుంచి నూనె తీసేందుకు తీసుకువెళ్తున్నట్లు వెలుగుచూసింది. నూనెల్లో కల్తీ కోట్లాది మంది ఆరోగ్యాన్ని కాటువేస్తున్నది. ఇక పాలల్లో జరుగుతున్న కల్తీమానవ జీవనాన్నే ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. యూరియా లాంటి రసాయనిక ఎరువులు కలిపి పాలను తయారు చేసి అమ్ముతున్నారంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో అర్థంచేసుకోవచ్చు. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది ఒకసమస్యగా మారిపోయింది. కల్తీ గురించి ఎవరికి ఫిర్యాదు చేయాలో?ఎవరు చర్యలు తీసుకుంటారో సామాన్యులకు తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయి. సిబ్బంది కొరత, సాంకేతిక పరికరాలు అవసరం మేరకు లేకపోవడం లాంటి కారణాలతో సకాలంలో పరీక్షలు నిర్వహించలేక కల్తీ నిర్ధారణ చేయలేకపోతున్నారు. ఆహార నాణ్యతా సూచీలో దేశంలోని ప్రథమస్థానంలో ఉన్న తమిళనాడులో కొంతమేరకు నియంత్రించగలుగుతున్నారు.ఆ ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. నాణ్యతాపరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నారు. అన్నింటి కంటే మించి నాణ్యతాప్రమాణాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడమేకాక అవసరం మేరకు సిబ్బందిని యుద్ధప్రాతిపదికపై నియమించాల్సిన అవసరం ఉంది. ఇందులో ఎలాంటిజాప్యం చేసినా ప్రజారోగ్యాన్ని కల్తీ కాటు వేయకతప్పదు.

మనిషి బుద్ధిని కోల్పోయి, ఉద్రేకానికి లొంగిపోయినప్పుడు తన మానవత్వాన్ని కోల్పోతాడు.



ఇలియెట్

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు.కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో కృంగిపోవడం తగదు.



సోక్రటీస్

## ప్రజావాక్కు



### విద్యార్థుల ఆత్మహత్యలు విషాదకరం

తెలుగురాష్ట్రాల్లో వెలువడిన ఇంటర్మీడియేట్ ఫలితాల అనంతరం విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరం.పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయామనికొందరు, తోటి స్నేహితులు పాసై,తాము ఫేల్ అయ్యామని మరికొందరు బలవన్మరణానికి పాల్పడడంవిషాదాకరం. రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు పదిమంది మరణించడం జీర్ణించుకోలేనిది. క్షణికావేశంలో వారు తీసుకున్న నిర్ణయాలు తల్లిదండ్రులకు తీరని కడుపుశోకం మిగిలిస్తోంది. పరీక్షల్లో తప్పినంత మాత్రాన జీవితం అయిపోయినట్టు చదువు అంతటితో ఆగినట్టు కాదని గ్రహించి పిల్లలు ధైర్యంగా ఉండాలి. మరోసారి అవకాశంలో ఉత్తీర్ణత సాధించవచ్చనే మనోస్థైర్యంతో సంసిద్ధులవ్వాలి. ఒకసారి ఫెయిల్ అయినంత మాత్రాన విద్యాజీవితం ముగిసినట్టు కాదని, మరోసారి ప్రయత్నించి విజయం సాధించవచ్చని, తల్లిదండ్రులు, స్నేహితులు సమాజం వారిని వెన్నుతట్టాలి. అదే విధంగా ఇలాంటి సమయంలో వాళ్ల కదలికలను నిత్యం ఓ కంట కనిపెడుతూ ఉండాలి. వారి మనసును బాధించేలా ఇరుగుపొరుగు, తల్లిదండ్రులు ఉత్తీర్ణ సాధించనవాళ్ల హేళన చేసేలా ప్రవర్తించవద్దు. మాట్లాడొద్దు.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### ఎస్సీ,ఎస్టీ చట్టాలపై అవగాహన అవసరం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగంలోని ఎస్సీ ఎస్టీ ఆర్టికల్స్, ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో ఎస్సీ,ఎస్టీలకు ప్రత్యేకంగా రూపొందించిన చట్టాలను, జీవోలను ఆయా వర్గాల లోని విద్యావంతులకు శిక్షణ తరగతులు నిర్వహించి వారి ద్వారాఎస్సీ,ఎస్టీ కాలనీలలోని ప్రజలకు ప్రతినెల 30వ తేదీన నిర్వహించే సివిల్ రైట్స్ డే రోజున చట్టాలపై అవగాహన కల్పించాలి.ఎస్సీ,ఎస్టీలపైదాడులు దౌర్జన్యాలు వివక్షత చూపిన వారిపై ఎస్సీ,ఎస్టీ యాక్ట్ ప్రకారం చర్య తీసుకునే విధంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### పరిశుభ్రత పాటించని సినిమా హాళ్లు

సినిమా హాళ్లల్లో టికెట్ ధరకు సరిపడా సేవలు అందుబాటులో ఉండడంలేదు. మూత్రశాలలు, మరుగుదొడ్లలో అపరిశుభ్రత తాండవిస్తుంది. కనీసం మంచినీరు ఉచితంగా అందించడం లేదు. లోపలుండే దుకాణాల్లో గరిష్ట చిల్లర ధరకంటే అధిక ధరకు తినుబండారాలు, మంచినీరు సీసాలు, బిస్కెట్లు,విక్రయిస్తున్నారు. ఇలాంటి వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

### జగనన్నా !వినండి

ముఖ్యమంత్రిగారూ ప్రతిపక్ష నేతగా మీపాదయాత్రలో ఎన్నికల వాగ్దాన పత్రంలోఎన్నికల సభల్లో మీరుచెప్పినవి కొన్ని. కేంద్రం నిధులివ్వకపోతే పోలవరం మనం కట్టుకోలేమా? అమరావతి రాజధానితోపాటు గుంటూరు, విజయవాడ నగరాలను కూడా బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీ జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేస్తాం అన్నారు. అమ్మఒడి ఎంతమంది పిల్లలు బడికి వెళితేఅందరికీ ఇస్తామనిచెప్పి ఒక్కరికే కుదించి రకరకాల ఆంక్షలు పెట్టారు. సంపూర్ణ మద్యనిషేధం అని చెప్పి అందుకు భిన్నంగా మద్యం అమ్మకాలు పెంచి తాగుబోతులు భవిష్యత్తులో తాగే దాని మీద కూడా అప్పు తీసుకు వచ్చారు. అందరికీ ఉచితంగా ఇళ్లకట్టిస్తామని కొండ గుట్టలపై వాగుల్లో, వంకల్లో సెంటుస్థలం ఇచ్చి చేతులు దులుపుకున్నారు. రైతులకు చెప్పిన ఏ వాగ్దానం సమగ్రంగా అమలుపరిచింది లేదు.

-ఉప్పలపాటి రాజా, ఏలూరు జిల్లా

### తలసరి ఆదాయం ఎలా పెరిగింది?

రాష్ట్రంలో తలసరి ఆదాయం పెరిగిందంటూ పాలకులు యధావిధిగా ప్రజల ముందుకు దొంగ లెక్కలు తీసుకువచ్చారు. పలు కారణాలతో వ్యవసాయ రంగం పూర్తిగా కుదేలు అయింది. 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు.మరోవైపు కొత్తగా ఉద్యోగాలు వచ్చిందిలేదు. పరిశ్రమలు మూతపడుతున్నాయి. బతుకుతెరువుకోసం ప్రజలు పెద్దసంఖ్యలో రాష్ట్రం వదిలిపోతున్నారు. ఉన్నఉద్యోగుల వేతనాలు పెరగలేదు.దేశమంతా ద్విచక్ర వవాహనాల కొనుగోళ్లు పెరుగుతుంటే మనరాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. మరి తలసరి ఆదాయం ఎలా పెరిగింది. తలసరి ఆదాయం అంటే మంత్రుల ఆదాయమా?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పనుల్లో జాప్యం

ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలు, కల్వర్ట్‌లపై వంతెనల పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. గుత్తేదారులు చాలానిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్మాణపు పనులకు సంబంధించి సంబంధిత అధికారుల నుంచి పనుల వివరాలు తెలిపే విధంగా చర్యలు తీసుకోవాలి.గుత్తేదారు ఆలసత్వం వీడే విధంగా చూడాలి. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు, వంతెనలు సాధ్యమైనంతత్వరగా అందుబాటులోకివచ్చేటట్లు ప్రభుత్వ యంత్రాంగం సత్వర చర్యలు తీసుకోవాలి.

-షేక్‌అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒత్తిళ్ల బలిపీఠంపై విద్యార్థిలోకం!

**తలతాకట్టు పెట్టి, అప్పోసొప్పోచేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలోచెల్లించడం వారు ఆశించిన మేరకు తాము చదవలేకపోవడం, చదివినా మనసుకు ఎక్కకపోవ డం, మరోపక్క ఈ వాస్తవ పరిస్థితులను తల్లిదండ్రులకు వివరిం చలేక, ఒప్పించలేక ఇటుబోధన చేసే అధ్యాపకులతో మనసువిప్పి తమ బాధలు చెప్పుకోలేక తమలోతాము మానసిక సంఘర్షణకు గురై తనువు చాలిస్తున్నవారు ఎందరో ఉన్నారు. ఇది పాలకులకు కూడా తెలియందికాదు. ఈ విద్యావ్యాపారంలో ప్రభుత్వంలోఉన్న కొందరు పెద్దలు కూడా భాగస్వాములు కావడంతో ఫిర్యాదులు చేసినా ఫలితాలు ఉండడం లేదు. పిల్లుల తప్పులను ఎలుకలకు ఫిర్యాదు చేసినట్లుగా అవుతుందే తప్ప ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదు. ఉజ్వల భవిష్యత్ ఉన్న భావిభారత పౌరులు అర్థాంతరంగా తనువులు చాలించడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు. రాజకీయాలకు అతీతంగా నేతలు, మేధావులు, ప్రజా స్వామ్య వాదులు అందరూ ఆలోచించాల్సిన తరుణమిది.**

దామెర్ల సాయిబాబ

మేధస్సును పంచేవారు మనిషి, మనసును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతో ఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనసును పెంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న ఎందరో విద్యార్థినీవిద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. మొన్న తెలంగాణలో ఇంటర్మీడియేట్ ఫలితాలు ప్రకటించిన తర్వాత ఎనిమిది మందికిపైగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అన్నింటికంటే మొన్న మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పీక్లాతండా శివారులోని బోడగుట్టతండాకు చెందిన గుగులోత్ కృష్ణ ఆత్మహత్య సంఘటన ఆయన తల్లిదండ్రులనే కాదు అందరిని కలచివేసింది. కూలీనాలీ చేసుకొని జీవనం గడిపే ఆ తల్లిదండ్రులు తమ కొడుకును ఎలాగైనా ఉన్నత చదువు చదివించి డాక్టర్ చేయాలనే ఆశలు కన్నారు. కృష్ణకూడా శక్తివంచన లేకుండా రాత్రింబవళ్లు కష్టపడ్డాడు. ఏటూరునాగరంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియేట్ (బైపిసి) పరీక్షలు రాసి ఇంటికొచ్చాడు. ఎందుకోఏమో ఆయనలో ఒక సబ్జెక్టులో ప్రశ్నలకు సమగ్ర జవాబులు రాయలేకపోయాయనే అనుమానం తలెత్తింది. అదే పెనుభూతంగా మారి తల్లిదండ్రుల ఆశలు తాను నెరవేర్చలేకపోతున్నానేమోననే సందేహంతో గతనెల పదకొండు తేదీన ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. 'అమ్మా, నాన్న నన్ను క్షమించండి, నాకు ఎంబిబిఎస్‌లో సీటు రాదు. అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నానని సుసైడ్ నోట్ రాసి ప్రాణాలు వదిలాడు. కానీ ఇంటర్మీడియేట్ ఫలితాలు మొన్న మంగళవారం రావడంతో అందులో కృష్ణకు 892 మార్కులతో డిస్టింక్షన్‌తో పాస్‌కావడంతో ఆ తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. అన్ని మార్కులు సాధించాడని సంతోషించాల్సిన సమయంలో కుమారుడే లేకపోవడంతో ఈ మార్కులు ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? 'బతికి ఉంటే బాగుండేది కొడుకా' అంటూ కుమారుడి ఫొటోను ముందుపెట్టుకొని కన్నీరుమున్నీరవుతున్న దృశ్యాలు బండరాతి గుండెలను కూడా కరిగించాయి. ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. భారత్‌లో 1995-2019 మధ్యకాలంలో లక్షాడెబ్బైరెండువేల అరవై మంది వివిధ కారణాలతో విద్యార్థినీవిద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడినట్లు జాతీయ నేరగణాంకాల విభాగం (ఎన్‌సిఆర్‌బి) లెక్కలు కలవరపరుస్తున్నాయి. దేశంలో ప్రతిగంటకు ఒక విద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నాడని జాతీయ నేరగణాంకాల విభాగం పార్లమెంటులో ఇటీవల వెల్లడించింది. పద్నాలుగు, పెద్దనిమిదేళ్ల వయస్సునవారు 2017లో ఎనిమిదివేల మంది, 2018లో ఎనిమిదివేల నూటఅరవై రెండు మంది, 2019లో ఎనిమిదివేల మూడువందల డెబ్బైఏడు మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు ఎన్‌సిఆర్‌బి రికార్డులు వెల్లడిస్తున్నాయి. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయామనే ఒకే ఒక కారణంతో ఆ మూడేళ్లలో నాలుగువేల నలభై మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. 2007లో దేశంలో ప్రతిరోజూ సగటున పదిహేడు మంది విద్యార్థినీ విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటుంటే 2016 నాటికి ఆ సంఖ్య ఇరవైఆరుకు చేరుకున్నట్లు ఎన్‌సిఆర్‌బి స్పష్టం చేసింది. చదువుల ఒత్తిడిని తట్టుకోలేక సతమతమవుతున్నవారికి మరో చిన్న సమస్య ఎదురైనా ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతుండడం ఆందోళనకర అంశం.మూడు, నాలుగు దశాబ్దాలక్రితం ఈ పరిస్థితి లేదు. విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుంచి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే విషయం. విద్యార్థులకు జరుగుతున్న కష్టనష్టాలపై అధ్యయనం చేసి లొసుగులను సరిదిద్దే పర్యవేక్షణాయంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. పాఠశాలస్థాయి నుండే ఒత్తిడులు పెరిగిపోతున్నాయి. 'అమ్మా' అని స్పష్టంగా పిలవలేని మూడేళ్లు నిండని పసిపిల్లల కోసం ప్రీస్కూళ్ల పేరుతో లక్షలాది రూపాయలు వసూలుచేసే కార్పొరేట్ పాఠశాలలు వెలిశాయి. ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో ఎయిర్‌కండిషన్ గదులు, బస్సులు, తదితర ఆకర్షణలు చూపి మధ్యతరగతి కుటుంబాల నుండి ఒకటో తరగతి చదువులకే లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు. కొవిడ్ తర్వాత స్కూళ్లు ప్రారంభం కావడంతో ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు అదనపు ఫీజులు వసూలు చేసే పాఠశాలలు కూడా లేకపోలేదు. పాఠశాల చదువుల నుంచే ఇంజినీరింగ్, మెడిసిన్, చదువులకు పునాదులు వేస్తున్నట్లు నమ్మించి విద్యావ్యాపారాన్ని పెంచుకుంటున్నారు. ఇక ఇంటర్మీడియేట్ విద్య ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. ఇంటర్ విద్య ఉన్నత విద్యకు వారధిగా ఉంటుంది. ఈ స్థాయిలోనే విద్యార్థులు తమ గమ్యాన్ని ఎంచుకుంటారు.లక్ష్యాన్ని నిర్దేశించుకుంటారు.ఈ దశలో పాలకులకు కూడా ఒక నిర్దిష్టమైన, స్పష్టమైన విధానం ఉండాలి. కానీ గత రెండు మూడు దశాబ్దాలుగా పరిశీలిస్తే అధికారంలో ఉన్నప్పుడే కాదు ముఖ్యమంత్రులు, చివరకు మంత్రులు మారినప్పుడు కూడా విధానాలు మారిపోతున్నాయి. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. ఇంటర్ స్థానంలో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేక ఆనాడు దీనిని అధిగమించేందుకు ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు రెండువేల కేంద్రాల్లోపైగా ఇంటర్ పరీక్షలు నిర్వహించి ఎంసెట్ మూడువందలకే పరిమితం చేసి పకడ్బందీ పర్యవేక్షణతో అవకతవకలకు అవకాశం లేకుండా నిర్వహించాలని నిర్దేశించారు. కానీ ఇందులో కూడా ఆనాటి పాలకులు ఘోరంగా విఫలమయ్యారు. తప్పులతో ప్రశ్నప్రతాలు రూపొందించడం, లీకులు లాంటి ఎన్నో అవకతవకలు చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత ఇంటర్ మార్కులు కలిపే విధానానికి శ్రీకారం చుట్టారు. దీంతో కొన్ని ప్రైవేట్ కాలేజీలు విజృంభించాయి. ఈ వేయిటేజ్ ఇవ్వడం వల్ల అరకొర వసతులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు నష్టపోతారని, ఎన్ని అభ్యంతరాలు వచ్చినా పాలక పెద్దలకు చెవికెక్కలేదు. ఈ యేడాది ఉన్నట్టుండి ఏమైందోఏమోకానీ వెయిటేజ్ కలిపే విధానానికి మంగళం పాడారు. ఈ విధానం ఎంతకాలం ఉంటుందో ఏమో చెప్పలేం. ఆ సంగతి అలావదిలి పెడితే ఈ పిల్లల ఒత్తిడికి తల్లిదండ్రులు కూడా ఒక కారణం అని చెప్పొచ్చు. తమ పిల్లలను ఇంజినీరో, డాక్టరో చేయాలనే ఆరాటం,ఆసక్తి తల్లిదండ్రుల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సి వస్తుంది. పిల్లల చదువుల కోసమే ఉన్న ఊరును, వ్యవసాయాన్ని పక్కకుబెట్టి పల్లెల నుండి పట్టణాలకు వలసవచ్చి దొరికిన చిన్నాచితక ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. వచ్చే కొద్దిపాటి జీతంలో పొదుపు చేసి ఫీజులు కడుతున్నారు. మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. కేవలం కార్పొరేట్ కాలేజీలో చదవితేనే తాము కోరుకున్న కాలేజీల్లో నచ్చిన కోర్సు దొరుకుతుందని నమ్మకం రానురాను పెరిగిపోతున్నది.కొన్ని కార్పొరేట్ కాలేజీలు కూడా ఎన్నివేలమంది తమకాలేజీలో చదివితే ఎన్ని ర్యాంకులు వచ్చాయో స్పష్టంగా చెప్పరు. కేవలం పదుల సంఖ్యలో వచ్చిన ర్యాంకుల గూర్చి కొన్ని యాజమాన్యాలు పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటున్నాయి. ఇంజినీరింగ్, ఐఐటి, మెడికల్ వంటి ప్రొఫెషనల్ విద్యను అభ్యసించిన పిల్లలకువెంటనే ఉద్యోగాలు దొరకడమో లేకవిదేశాల్లో జీవనోపాధి దొరకడంచూస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలు కూడా అలాంటి జీవన సుఖం పొందాలని ఆరాటపడుతున్నారు. ఈ బలహీనతలను సొమ్ము చేసుకోవడానికి కొన్ని కార్పొరేట్ కాలేజీలు తమవంతు ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి.పిల్లలపై పెరుగుతున్న ఒత్తిడి అంతా ఇంతా కాదు.ఈ మానసిక ఒత్తిడికి,అశాంతిని భరించలేక అటుతల్లిదండ్రులను ఒప్పించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తలతాకట్టు పెట్టి, అప్పోసొప్పోచేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలోచెల్లించడం వారు ఆశించిన మేరకు తాము చదవలేకపోవడం, చదివినా మనసుకు ఎక్కకపోవడం, మరోపక్క ఈ వాస్తవ పరిస్థితులను తల్లిదండ్రులకు వివరించలేక, ఒప్పించలేక ఇటుబోధన చేసే అధ్యాపకులతో మనసువిప్పి తమ బాధలు చెప్పుకోలేక తమలోతాము మానసిక సంఘర్షణకు గురై తనువు చాలిస్తున్నవారు ఎందరో ఉన్నారు. ఇది పాలకులకు కూడా తెలియందికాదు. ఈ విద్యావ్యాపారంలో ప్రభుత్వంలోఉన్న కొందరు పెద్దలు కూడా భాగస్వాములు కావడంతో ఫిర్యాదులు చేసినా ఫలితాలు ఉండడం లేదు. పిల్లుల తప్పులను ఎలుకలకు ఫిర్యాదు చేసినట్లుగా అవుతుందే తప్ప ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదు. ఉజ్వల భవిష్యత్ ఉన్న భావిభారత పౌరులు అర్థాంతరంగా తనువులు చాలించడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు. రాజకీయాలకు అతీతంగా నేతలు, మేధావులు, ప్రజాస్వామ్య వాదులు అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. ●

ఒక్క మాట

# ఇంధన పొదుపుపై అవగాహన అవసరం

రామకిష్టయ్య సంగనభట్ల

మండించినప్పుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధనం వాడకం నిత్య కృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నది. ఇష్టారాజ్యంగా, ఇబ్బడిముబ్బడిగా ఇంధన వనరుల వినియోగం భవిష్యత్ అవసరాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ అనివార్యంగా ప్రతి ఒక్కరి బాధ్యతగా మారింది. అవసరాలకు మించి వినియోగం చేస్తూ, పొదుపుపై అదుపు లేకుంటే భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. శక్తిరహితంగా ఏ పనీ సాధ్యంకాదు. అందుకు తగిన సాధనం ఇంధనమే. మనకు తెలియకుండానే మనం ప్రతిక్షణం ఎన్నో రకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. మన ఇంట్లో వాడుకునే లైట్లు,ఫ్యాన్లు,టీవీ, సెల్‌ఫోన్, మిక్సీగ్రైండర్, పొయ్యి మొదలు రైలు,బస్సు బైక్, విమానం,రాకెట్ ప్రతీది ఇంధనంపై ఆధారపడే ఇలా నడుస్తుంది. ఇంధనం లేకుండా ఒక్క క్షణం కూడా గడవదంటే అతిశయోక్తి కాదు. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు,విద్యుత్ కట్టెపుల్లలు సహా ఎన్నోరకాల ఘన,ద్రవ,వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు మనకు నిత్యజీవితంలో ఇంధనాలుగా ఉపయోగపడుతున్నాయి.అలాంటి ఇంధనాలే లేకపోతే ముందుముందు ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటాయి. ఇబ్బడిముబ్బడి ఇంధన వనరుల వినియోగం భవిష్య అవసరాలను ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మారింది. జనాభా రోజురోజుకూ భారీగా అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్నది. జనాభా పెరుగుదలతోపాటే పెట్రోల్, డీజిల్, గ్యాసు, విద్యుత్ వంటి ఇంధన వనరుల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. రానురాను ఇంధనాలు సరిపోని



క్లిష్టతర పరిస్థితులు రాబోతున్నాయి. ఒకరకంగా దేశ ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పారిశ్రామిక రంగ ప్రగతిని నిర్దేశించేదే ఇంధన వనరులు.అందుకే అభివృద్ధి చెందుతున్న దేశంగా మనదేశంలో ఇంధన వనరుల వినియోగం ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగింది.ఫలితంగా సంప్రదాయ ఇంధన వనరులు హరించుకుపోతున్నాయి. ఇలాంటి ఇంధన వనరులను రక్షించడమే నేడు ప్రధార కర్తవ్యంగా మారింది. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. ప్రస్తుతం మనం చేస్తున్న వృధా, భవిష్యత్తు తరాలకు అంధకారాన్ని మిగులుస్తుంది. దీనికి మనమే బాధ్యతవహించాలి. అందుకోసం సాంప్రదాయేతర ఇంధన వనరులైన సౌర,పవన, టైడల్,విద్యుత్ వనరులపై ఆధారపడాలి. పెట్రోల్, డీజిల్‌గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను బయోడీజిల్, బయోగ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తుతరాలకు మేలు చేసినవారం అవుతామని ఇకనైనా గ్రహించాలి. పునరుత్పాదక ఇంధన పథకాలకు నరేంద్రమోడీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో విశేష కృషిచేస్తున్నది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణహితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యంఇస్తున్నది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతో చేయూతఅందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా అన్ని మంత్రిత్వశాఖల్లో ప్రాజెక్టు అభివృద్ధి విభాగాలను విదేశ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటుచేసింది. ఇంధన పేదరికాన్ని అంతంచేసే దిశగా,స్వచ్ఛమైన శిలాజఇంధనాలను పర్యావరణహితమైన ఇంధనాలను తగినపరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గనిర్దేశం చేస్తున్నది.స్వచ్ఛంగాశిలాజ ఇంధన వినియోగం,స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కువగా ఆధారపడటం, విద్యుత్ సేవలను పెంచడం,తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్ వంటి ఇంధనాలవైపు మరలడం, అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వదృష్టి కేంద్రీకృతమై ఉంది. ●

# మూసీ ప్రక్షాళన నేటి తక్షణ కర్తవ్యం!

డా.పి.నారాయణ

హైదరాబాద్ నగరం నడి మధ్య నుండి పాత, కొత్త నగరాలను వేరు చేస్తూ ఆహ్లాదంగా పారే ఒకప్పటి ముచుకుందా నది నేటి మూసీ నది రసాయన, వ్యర్థాల నిలయంగా మారింది. కృష్ణా నదికి ఉపనదైన మూసీ నది వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లో 2,168 అడుగుల ఎత్తులో పుట్టి భాగ్యనగర వాసుల దాహార్తిని తీర్చిన జలాశయం. హుస్సేన్ సాగర్ సరస్సును మూసీ ఉపనదిపై నిర్మించారు. అంటేనే మూసీ నీరు ఎంత స్వచ్ఛంగా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. మూసీ నదిపై హైదరాబాద్ నగరంలో దాదాపు ఏడు వంతెనలు ఉన్నాయి. వీటిలో పురానాపూల్ అత్యంత పాత వంతెన. హైదరాబాద్ గుండా సుడుల సయ్యాటలు ఆడుతూ సందర్శకులను అలరిస్తూ వాడపల్లి వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. ఇంతటి ఘన చరిత్ర కలిగిన మూసీ నదిపట్ల అప్పటి ఉమ్మడి పాలకుల స్వార్థపూరిత వైఖరి వలన ప్రజల ఆరోగ్యం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ఏ ప్రభుత్వం వచ్చినా మాటలతో కాలం వెళ్లబుచ్చడమే కానీ మూసీ శుద్ధి కార్యాచరణకి నడుము కట్టలేదు. విపరీతమైన పారిశ్రామిక కారిడార్లకు అనుమతులు ఇచ్చి వాటి నుండి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలకు డంపింగ్ యార్డ్ లాగా మారింది. 1908 సెప్టెంబర్ 28న వచ్చిన వరదల వలన మూసీ ఉగ్ర రూపాన్ని జంట నగరాల ప్రజలు చవిచూశారు. అప్పటి అనుభవాల నుండి కొంత మేరకు ఆధునీకరణ చేసినా ఎక్కడా కూడా ఈ నది ప్రక్షాళన కార్యక్రమం ఎంచుకోలేదు. ఫలితంగా ఇప్పటికీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. స్వార్థమే పరమావధిగా భావిస్తున్న రాజకీయ నాయకులకు ప్రజల ఆరోగ్యం, ప్రకృతి గమనం గురించిన ధ్యాస ఉండదు అనేది కాలం నిరూపిస్తున్నది. ఈ నది పరివాహక ప్రాంతంలో ప్రజలు, పశుపక్ష్యాదులు అనేక అవస్థలు పడుతున్నారు. విషపు నీళ్లతో, విషపుగాలితో పండిన పంటలు తినడంతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. జీవవైవిధ్యం దెబ్బతింటున్నది. గత పాలకుల వలనే స్వరాష్ట్ర పాలకులు కూడా మూసీ పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. తెలంగాణ వస్తే మూసీకి మునుపటి కళ వస్తుంది అనుకున్న వాళ్లకు నిరాశే మిగిలింది.



మూసీ అంటేనే దుర్గంధాలకు నెలవు అనే భావన నెలకొన్నది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో మన చరిత్ర సంస్కృతి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఉపన్యసించిన వారికి మూసీ నదీ హైదరాబాద్ చరిత్ర, సంస్కృతిలో విడదీయలేని అనుబంధం అనేది మరిచి గత పాలకుల వలనే పాలన కొనసాగిస్తున్నారు. 68 శాతం ప్రజలు ఆర్థరైటిస్, 79 శాతం ప్రజలు చర్మ వ్యాధులతో, 44 శాతం ప్రజలు డయేరియా బారినపడి అవస్థలు పడుతున్నారు. నవయవ్వనంతో ఉరకలెత్తే మునుపటి మూసీనది లాగా జలకళ ఉట్టిపడేలా ప్రక్షాళన చేసి స్వచ్ఛమైన గాలి, నీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉన్నది. ఉమ్మడి నల్గొండ ప్రజల బాధలు వర్ణనాతీతం. ఫ్లోరిన్ భూతం పట్టిపీడిస్తున్నది. భూగర్భజలాలు విషపూరితమై స్వచ్ఛమైన జలాలకు బదులు విషపుజలూటల ఊయాలలోనే ఊపిరి వదులుతున్నారు. ఈ విషాలన్నింటి మూలంగా పర్యావరణ కాలుష్యం పెరిగిపోయి శ్వాస సంబంధిత వ్యాధులతో ఇబ్బందిపడుతున్నారు. కిడ్నీ సమస్యలతో సతమతమై ఆర్థిక బాధలకు తాళలేక అటు అనారోగ్యం ఇటు ఆర్థిక కష్టాలతో తట్టుకోలేక ఆత్మహత్యల పాలవుతున్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజ అభివృద్ధి పురోగమిస్తోంది. ఆరోగ్యవంతమైన మానవుడు ఉత్పత్తిలో భాగం అయినప్పుడు ఉత్పాదకత పెరుగుతుంది. సగటు దేశ,వ్యక్తి ఆదాయం పెరుగుతుంది. ఆర్థికవృద్ధిరేటు దూసుకెళ్తుంది. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. ఒకప్రొఫెసర్ ముందుగానే మూసీనది ద్వారా వస్తున్న ప్రమాదాన్ని గుర్తించి, ప్రజలు పడుతున్న అవస్థలు చూసి ప్రభుత్వాలు తాము ఇచ్చిన హామీల్లో ఒక్కటైన మూసీ సుందరీకరణను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు సుదీర్ఘ పాదయాత్ర ప్రారంభించారు. అడుగుఅడుగు కదుపుతూ హైదరాబాద్ మహానగరం గుండా సాగుతున్న ఈ పాదయాత్ర చరిత్రలో లిఖించదగినది. తన వ్యక్తి గత పనులకు వెచ్చించే సమయాన్ని ప్రజాప్రయోజనం కోసం వినియోగిస్తూ ప్రజలను చైతన్యపరుస్తూ ప్రభుత్వానికి తన బాధ్య తను గుర్తు చేస్తూ సాగుతున్న ఈ పాదయాత్రలో ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు, సామాజిక కార్యక్రమాలు భాగస్వామ్యం అవుతున్నారు.జీవవైవిధ్యాన్ని కాపాడాలి. ప్రజలను, ఇతర జీవజాతిని, ప్రకృతిని బతికించుకో వడం ఇప్పుడు మన ముందున్న తక్షణ కర్తవ్యం.మూసీని శుద్ధిచేసి పర్యావరణపరిరక్షణ, ప్రజల ఆరోగ్యాలు కాపాడాల్సిన బాధ్యత గుర్తెరిగి ప్రభుత్వం మూసీ నది సుందరీకరణ కార్యాచరణకు పూనుకోవాలి. ●

# గుంటూరు వార్త

### మిగులు ధాన్యం కొనుగోలు చేసేదాకా

## రైతుల పక్షాన పోరాటం

: 'ప్రత్తిపాటి'

**చిలకలూరిపేట,మే12,ప్రభాతవార్త:**
మిగులుధాన్యం కొనుగోలు చేసేంతవరకు ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి ధాన్యం కొనుగోలు చేసేలా రైతుల పక్షాన పోరాడుతూనే ఉంటామని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి, ఉభయగోదావరి



జిల్లాల టిడిపి ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం తణుకు నియోజకవర్గం ఇరగవరం గ్రామంనుండి అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు రైతు పోరుబాట కార్యక్రమం చేపట్టారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి వివరించారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. ఉభయగోదావరి జిల్లాలలో షుమారు 30 లక్షల టన్నుల ధాన్యం ఉంటే చంద్రబాబునాయుడు పర్యటనవలన ప్రభుత్వం మొద్దునిద్రవీడి 8లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన 22లక్షల ధాన్యాన్ని రైతుల వద్దనుంచి ప్రభుత్వం కొనుగోలు చేసేంతవరకు రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై వత్తిడి తెస్తామని ఈ సందర్భంగా చెప్పారు. రైతుపోరుబాటకు ముందు 72 గంటల అల్టిమేటం ప్రభుత్వానికి చంద్రబాబునాయుడు ఇచ్చారన్నారు. అప్పటికి ఎటువంటి న్యాయం రైతులకు జరగకపోతే రైతులతో కలసి తాడేపల్లి ప్యాలెస్‌ను ముట్టడి చేస్తామని చంద్రబాబు హెచ్చరించిన సంగతి ఈ సందర్భంగా ప్రత్తిపాటి గుర్తుచేశారు.

## యార్డుకు 81వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, మే 12 ,ప్రభాతవార్త :**
గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 81,402 బస్తాల మిర్చి శుక్రవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 94,975 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 30,645 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.9,000నుంచి 22,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.10,500నుంచి 21,000 వరకు, 273 నంబర్ రకం రూ.14,000 నుంచి రూ.20,500 వరకు, 341 నంబర్ రకం రూ.10,000 నుంచి 23,000 వరకు, తేజ రకం రూ.9,000నుంచి రూ.23,500వరకు, బాడిగి రూ.10,000 నుంచి 22,000వరకు,తాలురకం రూ.5,500 నుంచి రూ.13,500 వరకు ధరపలికింది.

## ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించాలి

**విజయవాడ, ఏప్రియల్ 12, ప్రభాత'వార్త' :**
వాహన దారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోడానికి, తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని రహదారి భద్రతా కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు సంబంధిత

**జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు**

అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి కమిటీ చైర్మన్, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు రవాణా, పోలీస్, ఆర్ అండ్ బి, రెవెన్యూ, నగరపాలక సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ, జాతీయ రహదారుల అధికారులతో నిర్వహించిన రహదారి భద్రతా కమిటీ సమావేశ జూమ్ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ తరచూ ప్రమాదాలు జరుగుతున్న 111 ప్రదేశాలను గుర్తించామని, ఆయా



ప్రదేశాల్లో ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాల సంఖ్యను డిస్‌ప్లే బోర్డు ఏర్పాటు ద్వారా వాహనదారులు అప్రమత్తంగా ఉంటారన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ వరకు 115 ప్రాణాంతక ప్రమాదాలు జరుగగా 120మంది ప్రాణాలను కోల్పోయారన్నారు. ఈ ప్రమాదాలపై రవాణా, పోలీస్, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ, జాతీయ రహదారుల అధికారులు సంయుక్తంగా లోతైన అధ్యయనంతో విశ్లేషణ చేసి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదాలను తొలగించేందుకు ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్టం 52ఏ ప్రకారం 15 సంవత్సరాలు పూర్తయిన కేంద్రరాష్ట్ర ప్రభుత్వ వాహనాలను స్క్రాపింగ్ చేయాలని ఆదేశించారు. కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ యం.సురేంద్ర, డిఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, ఆర్ అండ్ బి ఎస్ఇ జాన్‌మోషే పాల్గొన్నారు.

## వర్షం ఈదుర గాలులు

**యడ్లపాడు, మే 12, ప్రభాతవార్త :** వాయుగుండం ప్రభావంతో గురువారం ఉదయం నుండి భారీ ఈదురు గాలులు,వర్షం పడే అవకాశం లేకపోయినప్పటికి రాత్రి సమయంలో ఒక్కసారి పడటంతో



కళ్ళాలలో ఉన్న మిర్చి పంట తడిచిపోకుండా టార్పాల్ పట్టలు కప్పినా ఈదురుగాలులకు టార్పాల్ పట్టలు సైతం చెల్లా చెదురు అయి ్యందని, దీనికి కారణంగా కళ్లాలలో ఉన్న పంట తడిచిపోయిందని రైతులు తెలుపుతున్నారు. అంతే కాకుండా కొత్తపాలెం, కొండవీడు ప్రాంతాలలో ఉన్న ఉద్యాన పంటలు అరటి, మునగ వాలిపోయాయని, వీటితోపాటు మామిడి కాయలు రాలాయని అంటున్నారు. ఈదురుగాలులు భారీగా వీయటంతో అంతా ఇబ్బందులకు గురైనామని అంటున్నారు. మోచా తుఫాన్ కారణంగా రైతులకు ఇబ్బందులు తప్పటం లేవని అంటున్నారు.

### నేడు రాజధానిలో ఇళ్ల పట్టాల పంపిణీకి మద్దతుగా

## వైకాపా భారీ ర్యాలీ

**తుళ్లూరు, మే12, ప్రభాతవార్త:**
రాజధానిలో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీకి మద్దతుగా శనివారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్టు తాడికొండ నియోజవకర్గ వైఎస్సార్ సీపీ నేత శృంగారపాటి సందీప్ అన్నారు. శుక్రవారం తుళ్లూరు పోలీసులను ర్యాలీకి అనుమతి కావాలని వైఎస్సార్ సీపీ నేతలు కోరారు. ఈ



సందర్భంగా శృంగారపాటి సందీప్ మాట్లాడుతూ రైతులది అన్యాయమైన డిమాండ్ అని న్యాయస్థానం పరిగణలోకి తీసుకొని డిస్మిస్ చేస్తే.. రైతుల ముసుగులో టీడీపీ నేతలు రాజకీయం చేయడం తగదన్నారు. కోర్టు స్వయంగా ఇళ్ల పట్టాల పంపిణీని అడ్డుకోలేమని ఉత్తర్వులు ఇస్తే టీడీపీ నేతలు పనులు జరుగుతున్న లేఅవుట్‌ల వద్దకు వెళ్లి అధికారులను దుర్భాషలాడుతూ దాడులకు యత్నిస్తుండడం దుర్మార్గమన్నారు. వీళ్ల రైతులా.. రైతుల ముసుగులో ఉన్నా టీడీపీ గూండాలా అని ప్రశ్నించారు. రాజధానిలో కేవలం చంద్రబాబు సామాజిక వర్గం వాళ్లే ఉండాలా.. పేదలు ఉండకూడదా అంటూ నిలదీసారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న సీఎం జగన్ దేవుడు అని.. అందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యావాదాలు తెలుపుతూ తుళ్లూరు–ఐనవోలు, ఐనవోలు–వెంకటపాలెం వరకు భారీ ర్యాలీ చేయనున్నట్టు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు తుమ్మూరు రమణారెడ్డి, ఆలోకం సురేష్, సలివేంద్ర సురేష్, ఆరేపల్లి జోజి, అన్నూరి జక్రయ్య, చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

## టాటా టీ గోల్డ్ మై టర్న్ టు కేర్ ప్యాకేజింగ్

**విజయవాడ, ఏప్రియల్ 12, ప్రభాత'వార్త' :** ప్రపంచ మాతృ దినోత్సవం సందర్భంగా మాతృప్రేమకు నివాళులర్పించేందుకు టాటా టీ యొక్క వైవిధ్యమైన పోర్ట్ ఫోలియోకు చెందిన టాటా టీ గోల్డ్ కేర్ ఇప్పుడు 'మై టర్న్ టు కేర్' అంటూ నూతన ప్రచారం ప్రారంభించింది. తమ వినియోగదారులు తమ తల్లితో కలసి ఉన్న చిత్రంతో కూడిన టాటా టీ గోల్డ్ కేర్ ప్యాక్‌ను ప్రత్యేకంగా తీర్చిదిద్ది వినియోగదారులకు అందించనుంది. వెయ్యిమంది వినియోగదారులకు ఈ ప్యాక్‌ను నేరుగా ఇళ్లకు రెండు నుంచి నాలుగు వారల వ్యవధిలో డెలివరీ చేస్తారు.

## కోనాడ అశోక్ సూర్య పురస్కారాలు

**విజయవాడ, ఏప్రియల్ 12, ప్రభాత'వార్త' :**
ప్రముఖ కళాపోషకుడు కోనాడ సూర్య పురస్కారాలు గురించి కుటుంబ సభ్యులు శుక్రవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ అందరికి సుపరిచితమైన డా.కోనాడ



అశోక్ సూర్య చనిపోయి సంవత్సర కాలమవుతున్నా ఆయన పేరుమీద కుటుంబ సభ్యులు పురస్కారాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, అశోక్ సూర్య ఎంతోమంది కళాకారులకు, పాత్రికేయ మిత్రులకు మార్గదర్శకంగా ఉంటూ వాళ్ల కష్టసుఖాల్లో పాలు పంచుకొని సహాయ సహకారాలు అందించిన వ్యక్తి అన్నారు. అనంతరం అశోక్ సూర్య కుమార్తె డాక్టర్ లావణ్య మాట్లాడుతూ తండ్రి పేరుతో వెబ్‌సైట్ మరియు ట్రస్ట్‌ను స్థాపిస్తామని, ఈ నెల 13న ఫార్చ్యూన్ మురళీ హోటల్లో సాయంత్రం 6 గంటలకు పురస్కారాల కార ్యక్రమాన్ని నిర్వహిస్తామని అతిధులుగా నందిగం ఎమ్మెల్యే ఎంపి ముఖ్య అతిదులుగా పాల్గొంటారని, 8మంది డాక్టర్లకు 8మంది ప్రముఖ కళాకారులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పాత్రికేయులకు ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో కోనాడ అశోక్ సూర్య కుమారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వరుస హత్యాలకు పాల్పడిన సైకో కిల్లర్ అరెస్ట్

- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వైరవిశంకర్‌రెడ్డి

**నరసరావుపేట, మే 12 ప్రభాతవార్త :**
పట్టణంలో వరుస హత్యాలకు పాల్పడిన సైకో కిల్లర్ అంకమ్మరావును ఒకటో పట్టణ సిఐ అశోక్‌కుమార్‌ఆధ్వర్యంలో పోలీస్‌లు అరెస్ట్ చేసారు. వివరాలను జిల్లా ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి



**సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి,సిఐలు, సమావేశంలో ప్రవేశపెట్టిన సైకో కిల్లర్**

శుక్రవారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలోపట్టణ సిఐలు అశోక్‌కుమార్, వీరేంద్రబాబులతో కలిసి తెలియచేసారు. చిన్న వయస్సు నుండి చెడు వ్యసనాలకు బానిసై గంజాయి తాగుతూ జల్సాలకు సైకో అంకమ్మరావు అలవాటు పడ్డారు. ఇతనిపై ఉన్న 14కు పైగా కేసులలో జైలుకు వెళ్లడం, బైటకు రావడం అలవాటుగా మారింది.ఇతనిపై ఉన్న కేసులు అన్ని హత్యాలు, దోపిడీ కేసులుగా పలు స్టేషన్‌లలో నమోదు అయ్యాయి. నెల రోజుల క్రితం జైలు నుండి విడుదలైసాంబశివ ఫర్నిచర్ షాప్ వద్ద గుర్తు తెలియని మహిళపై సిమెంట్ బ్రిక్‌తో దాడి చేసి రూ.400లు, స్టేషన్‌రోడ్డులోని మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.60ల కోసం గుర్తు తెలియని వ్యక్తిపై, విజయదుర్గ షాప్ వద్ద కరివేదుల సంపత్‌రెడ్డిపై రూ.120లకోసం దాడి చేసి హత్యా చేసాడు.సాంకేతిక పరిజ్ఞానంతో సిసి కెమెరాలలో నమోదైన వీడియోల ద్వారా నిందితుడు అంకమ్మరావును పోలీస్ సిబ్బంది తమ దర్యాప్తులో గుర్తించారు.ఈ నెల 12న శివసంజీవయ్య కాలనీ వద్ద అరెస్ట్ చేసారు. వరుస హత్యాల నిందితున్ని అరెస్ట్ చేయటంలో ప్రతిభ చూపిన సిఐలు అశోక్‌కుమార్,వీరేంద్రబాబులతో పాటు వారి సిబ్బందిని ఎస్‌పి వై రవిశంకర్‌రెడ్డి ఈ సందర్భంగా అభినందించారు. సమావేశంలో ఎస్ఐలు వెంకటేశ్వరరావు, ఏఎస్ఐలు, కానిస్టేబుల్స్ ఉన్నారు.

## నర్సుల సేవలు వెలకట్టలేనివి

**గుంటూరు కల్చరల్, మే12, ప్రభాతవార్త :**
ప్రజా ఆరోగ్యసంరక్షణలో నర్సులు తమ ప్రాణాలను లెక్కచేయక చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అవగాహన సంస్థ సభ్యులు జేజేలు పలికారు.స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఉదయం అంతర్జాతీయ నర్సుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ మనకు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా ఆస్పత్రికి వెళ్ళినప్పుడు డాక్టర్ కన్నా ముందు వచ్చి మనకు సహాయం చేసేది నర్సులే నన్నారు.కోవిడ్ మహమ్మారి సమయంలో నర్సులు పోషించిన పాత్ర,అందించిన సేవలు అందరి ప్రశంశలు పొందిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు.విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని,హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లారెన్స్ నైటింగేల్ పుట్టినరోజు మే 12 సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని 1965 నుండి జరుపుతున్నారన్నారు.కార్యక్రమంలో సంస్థ సభ్యులు,అచ్యుత ఇందుశేఖర్,ఎల్ మురళీకృష్ణ,ఎ.హరి,తదితరులు ప్రసంగించారు.

## కంప్యూటర్ అక్షరాస్యతతో విద్యార్థులకు సాధికారత

**విజయవాడ, ఏప్రియల్ 12, ప్రభాత'వార్త' :** గ్రామీణ భారత దేశంలో డిజిటల్ విద్యను ప్రోత్సహించే దృక్పథానికి అనుగుణంగా భారతదేశంలోని డక్టైల్ పైపులు, వస్తువుల తయారీలో అగ్రగామిగా ఉన్న ఉన్న ఎలక్ట్రోరల్ కాస్టింగ్ లిమిటెడ్ ఇటీవల తన కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ శ్రీ కాళహస్తి పరిసర గ్రామాల్లో ఉంటున్న విద్యార్థులకు సాధికారత కల్పించేందుకు కంప్యూటర్ అక్షరాస్యత శిక్షణ ప్రారంభించి, తొండమనాడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 ఉండి 9 తరగతుల విద్యార్థులకు 2022 జూన్ నుండి 2023 ఏప్రిల్ వరకు సుమారు 140 మంది విద్యార్థులకు కంప్యూటర్ అక్షరాస్యత ప్రోగ్రామ్‌లను నిర్వహించింది.

## శ్రీహనుమాన్‌జీ శోభయాత్రను జయప్రదం చేయండి

-జూపూడి రంగరాజు

**గుంటూరు కల్చరల్, మే12, ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేటలోని రంగనాయకస్వామి దేవస్థానంలో జరిగిన ప్రతికా సమావేశంలో ప్రముఖ న్యాయవాది శోభయాత్ర కన్వీనర్ జూపూడి రంగరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హైందవ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మే 14న సాయంత్రం 6గంటలకు శ్రీ హనుమాన్‌జీ శోభయాత్ర నిర్వహించబడుతుందని హనుమాన్ భక్తులందరూ యాత్రలో పాల్గొనాలని యాత్ర ద్వారా హిందువుల యొక్క సంఘటిత శక్తిని చాటోచ్చని హిందువుల ఐక్యత ప్రస్తుత సమాజంలో చాలా అవసరమని ప్రతి ఒక్క యువకుడు హనుమంతుని ఆదర్శంగా తీసుకొని హిందూ ధర్మరక్షణకై నడుం



బిగించాలని కావున హిందువుల ఐక్యత కోసం ఏర్పాటు చేయబడిన ఈ శోభయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మరో అతిధిగా పాల్గొన్న రంగనాయకస్వామి గుడి చైర్మన్ రమణ మాట్లాడుతూ మే 14సాయంత్రం 6గంటలకు 5/17 బ్రాడీపేటలోని ఆంజనేయస్వామి దేవస్థానం నుండి బయలుదేరి బ్రాడీపేట 4వ లైన్ మీదుగా శంకర్ విలాస్ నుంచి ప్లైఓవర్ మీదుగా ఉమెన్స్ కాలేజి నుంచి కొత్తపేట ఆంజనేయస్వామి దేవస్థానానికి ఈ శోభయాత్ర చేరుతుందని కావున ప్రతి ఒక్క హనుమాన్,రామభక్తులు ఈ శోభయాత్రలో పాల్గొని జయప్రదం చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హైందవ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు అనిల్ బెహరా,హర్షవర్ధన్ శాస్త్రి,తురగా ప్రసాద్,రామరాజు త్రికోటేశ్వరరావు,అన్నా కిషోర్,శ్రీరామరాజ్యం సామంతరాజు,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్

**ఎ కొండూరు, మే 12, ప్రభాత'వార్త' :**
ఎ కొండూరు శాఖ గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్‌లో భాగంగా శుక్రవారం గ్రంథాలయం



అధికారి పి.సత్యప్రసన్న కుమారి విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ రకాలపై స్థానిక హెచ్‌ఎం డి.దుర్గారావు ద్వారా వివరించారు. తెలుగు గ్రామర్, పద్యాలు, అర్థాలు, బుక్ రీడింగ్, క్యారమ్‌బోర్డు, చెస్ బోర్డు, లూడో ఆటల పోటీలు నిర్వహించారు.

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్‌కు సత్కారం

**గుంటూరు విద్య, మే12, ప్రభాతవార్త :** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొరిటెపాడు బ్రాంచ్ చీఫ్ మేనేజర్‌కు పి.బ్రహ్మానందరావుకు అసోసియేటెడ్ హీరో షోరూం నిర్వాహకులు శుక్రవారం షోరూంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్నికైన వాహనాలతో వినియోగదారులకు మరింత భద్రత కలుగుతుందని బ్యాంక్ మేనేజర్ పి.బ్రహ్మానందరావు న్యూ సూపర్ స్ప్లెండర్ ప్లస్ ఎక్స్‌టెక్ 125 సిసి నూతన వాహనాన్ని గుంటూరులోని అసోసియేటెడ్ హీరో షోరూం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొరిటెపాడు బ్రాంచ్ చీఫ్




మేనేజర్ పి.బ్రహ్మానందరావు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్నికైన ఈ తరహా వాహనాన్ని వాడటం ద్వారా రోడ్డు భద్రత ఎక్కువ ఉంటుందని తెలిపారు.గతంలో కూడా నేను స్ప్లెండర్ వాహనాన్ని వాడానని ఎంతో మన్నికగా ఉందని పేర్కొన్నారు.అసోసియేటెడ్ హీరో డీలర్ సేల్స్ మేనేజర్ అంజి మాట్లాడుతూ నూతన వాహనంలో అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయని ముఖ్యంగా బ్లూటూత్ సౌకర్యం ఉందని మూడు రంగుల్లో ఈ వాహనం లభ్యతగా ఉందని ఆసక్తి ఉన్న రైడర్స్ షోరూమ్‌కి వచ్చి టెస్ట్ డ్రైవ్ కూడా చేసుకోవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేటెడ్ హీరో షోరూమ్ చంద్రశేఖర్‌తో పాటు షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

## 14న అవగాహన...లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, మే12, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం యోగా,ప్రాణాయామాల ద్వారా ఆరోగ్యంగా ఉందాం! అంశంపై సభ నిర్వహిస్తుంది.మే 14 ఆదివారం ఉదయం 11గంటలకు అవగాహన కార్యాలయం లో జరిగే సభలో ప్రముఖ యోగాచార్యులు,యోగానిపుణులు అచ్యుత ఇందుశేఖర్,బైసు మల్లికార్జునరావు లు వక్తలుగా పాల్గొంటారన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో టెన్షన్,అశాంతి,కోపం తదితరాల నుండి బయట పడాలంటే యోగా,ప్రాణాయామాలే పరిష్కారాలని అందరూ నమ్ముతున్న ఈ రోజుల్లో వాటి గురించి తెలుసుకోవడానికి కార్యక్రమానికి హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## బసవపురాణం ప్రవచనం

**గుంటూరు కల్చరల్, మే12, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై శుక్రవారం గుళ్ళపల్లి సుబ్బారావు సేవాసంస్థ కన్వీనర్ రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో గురువారం,శుక్రవారం రెండురోజుల పాటు డాక్టర్ సుంకర గోపాల్ చే బసవ పురాణం ప్రవచనం జరిగింది.శుక్రవారం ప్రవచనాన్ని ప్రారంభిస్తూ నందీశ్వరుడి మహిమలను,భోళాశంకరుని లీలను వివరిస్తూ ఆసక్తికరంగా అనేక ఉప కథలను వినిపించారు.కార్యక్రమాలను ఆలయ పాలకమండలి అధ్యక్షులు సి.హెచ్.మస్తానయ్య,సహ కార్యదర్శి వూటుకూరి నాగేశ్వరరావు,సంస్థ కన్వీనర్ రాఘవేంద్రరావు జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు.ప్రవచనానంతరం నిర్వాహకులు డాక్టర్ సుంకర గోపాల్‌ను సత్కరించారు.

## దొండపాడు, నెక్కల్లులో రైతుల తిరుగుబాటు

**తుళ్లూరు, మే12, ప్రభాతవార్త:** దొండపాడు, నెక్కల్లులో శుక్రవారం రైతులు నిరసనకు దిగారు. ఇళ్ల స్థలాలు పనులు కోసం అధికారులు యంత్రాలతో లేఅవుట్ ప్రాంతాలకు చేరుకున్నారు. జేసీబీ, ప్రొక్లయిన్లు పనులు చేయడానికి సిద్ధమవ్వగా.. రైతులను పనులను అడ్డుకున్నారు. అధికారుల తీరును నిరసిస్తూ పెట్రోల్ బాటిళ్లు పట్టుకుని మహిళా రైతుల నిరసనగా దిగారు. పోలీసులకు, రైతులకు మధ్య పెనుగులాటలో మహిళా రైతులపై పెట్రోల్ పడింది. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు

## లోకేష్ పాదయాత్రకు సంఘీభావ యాత్ర

: మాజీ మంత్రి ఆనంద్‌బాబు



**తెనాలి, మే 12, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 100రోజుల మైలు రాయిని చేరుకుంటున్న జాతీయ తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు 175నియోజకవర్గాల్లో సంఘీభావ పాదయాత్రలు నిర్వహించనున్నట్లు మాజీమంత్రి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని తెనాలి, వేమూరు నియోజకవర్గాల పార్టీ కార్యాలయంలో వేమూరు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆనందబాబు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గంలోని చుండూరు మండలం యడ్లపల్లి గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర నుండి నడిగడ్డపాలెం మీదుగా చుండూరు అంబేద్కర్ నగర్‌లో గల అంబేద్కర్ విగ్రహం వరకు ఈనెల 15వ తేదిన ఉదయం 7గంటలకు సంఘీభావ పాదయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని నాయ కులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. వేమూరు నియోజక వర్గంలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు, అభిమానులు, యువత తరలి రావాలని ఆనందబాబు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిబిఎస్ టెన్త్ పలితాల్లో 'వివేకనంద' విద్యార్థుల ప్రతిభ



**తెనాలి,మే 12, ప్రభాత వార్త :** స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని వివేకానంద సెంట్రల్ స్కూల్ విద్యార్థులు సిబిఎస్ టెన్త్ ఫలితాల్లో నూటికి నూరు శాతం విజేతలు కావడం పట్ల స్కూల్ యాజమాన్యం హర్షం వెలిబుచ్చింది. శుక్రవారం స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిబిఎస్ టెన్త్ ఫలితాల్లో విజేతలై అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధానంగా 2023మార్చిలో జరిగిన సిబిఎస్ టెన్త్ పరీల్లో 70మంది విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ క్రమంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కాగా జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో కూడా అత్యధిక ఫలితాలు సాధించి స్కూల్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం జరిగిందని కళాశాల సిఇఒ వెంకట్రాం తెలిపారు. 70మంది విద్యార్థుల్లో 26మంది విద్యార్థులు డిస్టిక్షన్‌లో ఉత్తీర్ణులై సంస్థకు గర్వకారణంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, అధ్యాపకులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై పోరాటం చేస్తున్న సీపీఐ నాయకులను అరెస్టు హేమమైన చర్య

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



**కొల్లిపర,మే 12 ప్రభాతవార్త:** అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను పరామర్శింకపోగా రైతు సమస్యలపై పోరాటం చేస్తున్న సీపీఐ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయటం హేమమైన చర్య అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర రైతు యసమస్యలపై ఛలో సీఎం క్యాంపు కార్యాలయం కార్యక్రమం పిలుపులో భాగంగా తాడేపల్లిలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను అరెస్టు చేసి కొల్లిపర పోలీస్‌స్టేషనుకు తరలించారు.అనంతరం మధ్యాహ్నం 3 గంటల సమయంలో రామకృష్ణను మరలా దుగ్గిరాల పోలీస్‌స్టేషనుకు తరలించారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అకాల వర్షాలకు పంటలు తడిచిపోయి రైతులు నష్టపోయారన్నారు.వర్షాలు కారణంగా రైతులకు ఎకరానికి రూ.40 వేల నుండి లక్ష వరకు నష్టం జరిగిందన్నారు.రైతుల కోసం అన్ని పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయమని ముఖ్యమంత్రికి ధరఖాస్తు ఇస్తామంటే కూడా వాటిని తీసుకునే పరిస్థితి లేదన్నారు.నియంత దోరణిలో ముఖ్యమంత్రి పరిపాలన చేస్తున్నట్లు చెప్పారు.రైతు సమస్యలపై వెంటనే ముఖ్యమంత్రి స్పందించాలన్నారు.కార్యక్రమంలో సీపీఐ నాయకులు కంచర్ల కాశియ్య,తుంగా బాలస్వామి,కైలా లాజరు,కనపర్తి ప్రభుదాసు,టీడీపీ నాయకులు కంచర్ల అమృతరాజు,ఆరే శేఖర్ తీదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో గ్రామాలను అభివృద్ధి చేయాలి




**కొల్లిపర,మే 12 ప్రభాతవార్త:** గ్రామాభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, ,అధికారులు సమన్వయం తో పని చేయాలని ఎంపిపి భీమవరపు పద్మావతి అన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భ:గా పద్మావతి మాట్లాడుతూ జగనన్నకాలనీలో గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయించటానికి కృషి చేయాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించటానికి అధికారులు తమ వంతు కృషి చేయాలన్నారు.సమావేశంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం హామీతో కొల్లిపర రూపురేఖలు మారుస్తా...!!

-ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర,మే 12 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇటీవల తెనాలిలో జరిగిన పర్యటనలో కొల్లిపర అభివృద్ధి కోసం రూ.10 కోట్లు నిధులతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారని..ఆ నిధులతో అడ్డరోడ్డు నుండి కొల్లిపర వరకు మెయిన్ రహదారిని వెడల్పు చేసి డివైడర్‌తో కూడిన సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో కొల్లిపర రూపురేఖలు మారుతాయని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని గ్రామాల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు,అధికారులతో చర్చించారు.ప్రతి గ్రామంలో చేపట్టవలసిన అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులతో చర్చించారు.స్మశాన



వాటికలు ఏఏ గ్రామాలకు కావాలో వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అన్నాబత్తుని మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకారం కూడా అవసరం అన్నారు.అంతేకాకుండా రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని మినీ మార్కెట్‌ను రూ.5 కోట్లతో ఏర్పాటు చేయాటానికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేయటం జరిగిందని త్వరలో నిర్మాణం కూడా జరుగుతుందన్నారు.కొల్లిపర సమీపంలో రేపల్లె కాల్వపై శిధిలావస్థకు చేరుకున్న వంతెన పునః నిర్మాణం చేయాలని రైతులు కోరారని దాని నిర్మాణానికి కూడా రూ.4 కోట్లు నిధులు మంజూరైనట్లు చెప్పారు.దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన సీఎం సంక్షేమాన్ని అందిస్తున్నట్లు చెప్పారు.రోడ్లు..సచివాలయాలు పూర్తి చేసిన వెంటను ప్రభుత్వం నగదు అందిస్తున్నట్లు చెప్పారు.గ్రామాల్లో 14,15 ఆర్థిక సంఘ నిధులతో నిర్మాణాలు ప్రారంభించాలన్నారు.సీసీరోజీ గ్రాంటుతో రోడ్ల నిర్మాణాలకు ప్రాధాన్యత కల్పించాలన్నారు.నియోజకవర్గంలో 80 సచివాలయాలకు సుమారు రూ.16 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు.సచివాలయాలను పూర్తయిన వెంటనే నగదు జమ వేస్తున్నట్లు చెప్పారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమానికి..అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి,తెనాలి మార్కెట్ యార్డు ఛైర్మన్ అవుతు సీత,తహశీల్దార్ నాంచారయ్య,ఇన్‌ఛార్జి ఎంపిడిఓ చంద్రమోహన్,మండల ఉపాధ్యక్షులు అద్దంకి బోసుబాబు,వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,వల్లభాపురం ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి,మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,అవుతు శేఖర్‌రెడ్డి,అవుతు నగేష్‌రెడ్డి,వంగా సుధాకరరెడ్డి,కళ్ళం వీరారెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## ఘనంగా ప్రారంభమైన హనుమజ్జయంతి ఉత్సవాలు



**పొన్నూరు,మే 12,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయంలో శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో హనుమజ్జయంతి ఉత్స వాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉత్స వ మూర్తులకు తిరుమంజనము, అలంకరణ నిర్వహించారు. విష్వక్సే నపూజ, పుణ్యాహవాచనం, అంకురారోపణ కార్యక్రమాలను నిర్వహించారు. అర్చకస్వాములు అగ్నిహోత్రం కృష్ణమాచార్యులు, వేదాన్తం లక్ష్మీనరసింహమూర్తి, దీవి ఫణి శ్రీధర్, రంగనాథాచార్యులు పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ నాగసూరి ప్రతాప్‌బాబు నేతృత్వంలో కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

## రైతులను పట్టించుకోని ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



**పొన్నూరు,మే 12,ప్రభాతవార్త:** అకాల వర్షాలతో రైతులు పండించిన ఉత్పత్తులు తడిసి, ముద్దయి ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని పెదపాలెం గ్రామంలో ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించిన కరప్రతాలను పంపిణీ చేశారు. వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుంటే కేసులు నమోదు చేయడం, పోలీసులతో భయపెట్టించడం వంటి వాటిని చేస్తున్నారన్నారు. అకాల వర్షాలతో రైతులు పంట నష్టపోయి కనీసం ధైర్యం చెప్పేందుకు కూడా మంత్రులు, ఎమ్మెల్యేలు పర్యటించకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. అమరావతి రాజధానిని పూర్తిగా చుట్టేశారన్నారు. మూడు రాజధానులని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. గిట్టుబాటు ధరలు కల్పించడం ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రైతు భరోసా కేంద్రాలు భోగస్ కేంద్రాలుగా తయారయ్యాయన్నారు. ఒక్క రైతు భరోసా కేంద్రం నుంచి అయినా రైతులు పండించిన ఉత్పత్తులను కొనుగోలు చేశారా..? ఎరువులు కూడా అందక రైతులు బ్లాక్ మార్కెట్‌లో కొనుగోలు చేయాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, చలమశెట్టి సీతారామయ్య, సముద్రాల ఆశీర్వాదం, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాసిసాహెబ్, ఎద్దు సోంబాబు, లక్ష్మీనారాయణచౌదరి, పిన్నమనేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు



**పొన్నూరు,మే 12,ప్రభాతవార్త:** ఆరుగాలం శ్రమించి పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలతో పంట దెబ్బతిన్న ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని సీతారామపురం గ్రామంలో రైతులను కలిసి వర్షాలకు తడిసిన మొక్కజొన్న, జొన్న పంటలను పరిశీలించారు. ప్రభుత్వం నిబంధనలను పక్కన పెట్టి రైతుల వద్ద ఉన్న తడిసిన ఉత్పత్తులను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలికొండ రవిబాబు, కూరపాటి సతీష్, రైతులు అంబటి రాముడు, కూరపాటి నాగేశ్వరరావు, కాశింశెట్టి శివప్రసాద్, పక్కెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు రావి ఆశీర్వాదం

**పొన్నూరు,మే 12,ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చిట్టినేని వెంకట్రావు కుమార్తె ఆలపాటి దేవేంద్రనాథ్-పద్మజ ఇంట్లో జరిగే వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. రావి వెంకటరమణ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్తగా సుమారు తొమ్మిది సంవత్స రాలపాటు పనిచేశారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉండడంతో రావి తరచూ నియోజకవర్గంలో జరిగే వివిధ రకాల వేడుకల్లో పాల్గొంటూ ఇప్పటికీ వారి అభిమానాన్ని చూరగొం టున్నారు. రావి వెంకటరమణ వెంట నాయకులు బోయిన శివనాగేశ్వరరావు, ముక్కాల విజయకుమార్, మొల్లా కరీమ్, షేక్ నాజర్, షేక్ షఫాయితుల్లా, బివిఎస్ కృష్ణ, అన్నవరపు కృష్ణచైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌కార్డు వున్న ప్రతి ఒక్కరూ పనిలోకి రావాలి

**పొన్నూరు,మే 12,ప్రభాతవార్త:** ఉపాధిహామీ పథకంలో జాబ్ కార్డు వున్న ప్రతి ఒక్కరూ పనిలోకి వచ్చి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల కోరారు. మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను ఆమె శుక్రవారం సందర్శించి పరిశీలించారు. వేసవిలో పనులు లేక వలసలు వెళ్ళకూడదనే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.



ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామంలోని అభివృద్ధి పనులు చేయడంతోపాటు కూలీలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కూడా ఉపయోగ పడుతుందన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ కూలి పనులను వినియోగించుకోవాల న్నారు. కొత్తగా ఎవరైనా జాబ్ కార్డులు కావాలన్నా దరఖాస్తు చేసుకొంటే తక్షణమే ఇవ్వడం జరుగుతుందన్నారు. కూలీల నగదు కూడా నేరుగా వారి ఖాతాలోకే జమ అవుతుందన్నారు. ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ మాట్లాడుతూ కూలీలకు ప్రభుత్వ నిబంధనల మేరకు సంబంధిత అధికారులు వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కూలీలు పాల్గొన్నారు.

## యాతం సౌజన్య కు యూట్యూబ్ క్రియేటర్ సిల్వర్ అవార్డు



**బాపట్ల.మే12,ప్రభాతవార్త :** బాపట్ల మండలం ఆసోదివారిపాలెం ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యాతం సౌజన్యకు యూట్యూబ్ క్రియేటర్ సిల్వర్ స్విచ్ అవార్డు ను యూట్యూబ్ చానల్ శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహిత యాతం సౌజన్య మాట్లాడుతూ తన సౌజన్య టిఎల్ఎం యూట్యూబ్ చానల్ కు (1,40,000)ఒక లక్షా నలబై వేల మంది సబ్‌స్క్రైబర్స్ ఉన్నందున యూట్యూబ్ చానల్ వారు యూట్యూబ్ క్రియేటర్ సిల్వర్ అవార్డుకు ఎంపికచేయడం జరిగిందన్నారు.తనకు ఈ అవార్డు రావడానికి కారకులైన సబ్‌స్క్రైబర్స్ అందరికి పేరుపేరున ప్రత్యేక దన్యవాధాలు తెలియజేసారు.తాను తయారు చేసే విడియోలలో విద్యార్థులకు విద్య పట్ల అసక్తి కలిగించే విధంగా సులభతరంగా విద్యాభోధన చేస్తూ వారిలో ఆసక్తిని పెంపోందించి వారికి సులువుగా విద్యను అందించాలనే లక్ష్యంతో తనుపనిచేస్తున్నానన్నారు. తను తయారు చేసిన ప్రతి విడియోలో చిన్నారులకు టెకి ్నకల్ పాయింట్స్,అటపాటలతో విద్యను నేర్చుకునే విధంగా విడియోలు తయారు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో మీ అందరి సహకారం పూర్తిగా అందించాలని,గోల్డెన్ బటన్ అవార్డును సాధించే దిశగా తాను మరిన్ని వినూత్నంగా వీడియోలు తయారు చేస్తానని తెలిపారు.తనకు అవార్డును అందించిన యూట్యూబ్ చాలన్‌కి మరోక సారి ధన్యవాధాలు తెలియాజేశారు.

## 14న తెనాలిలో హనుమాన్ శోభాయాత్ర

**తెనాలి, మే 12, ప్రభాతవార్త :** పిలిచిన పలికే దైవం హిందూ బంధువులకు యశోధైర్యం మనోబలం పవనసుత హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 14వ తేది తలపెట్టిన హనుమాన్ శోభాయాత్రలో ప్రతి హిందూ బాగస్వామి కావాలని హనుమాన్ భక్తులు ఉప్పల వరదరాజులు పిలుపునిచ్చారు. స్థానిక డెలీషియస్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోహనుమాన్ శోభాయాత్ర కమిటీ నిర్వాహకులు కార్యక్రమ



కార్యచరణను వివరించారు. ఈ సందర్భంగా వరదరాజులు మాట్లాడుతూ కలియుగంలో పిలిచిన పలికే దైవం హనుమంతుడని హనుమత్ జయంతి అంటేనే ప్రతి హిందూ ఇంట పర్వదినమని ఆ సందర్భాన్ని పురస్కరించుకుని గత సంవత్స రం మాదిరిగా ఈ సంవత్స రం కూడా హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని విశేషంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోటరీ క్లబ్ తెనాలి శాఖ అధ్యక్షులు జెట్టి శివరామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ హనుమత్ జయంతి వేళ ఆ రోజు సాయంత్రం 4గంటలకు సుల్తానాబాద్ హనుమాన్ ఆలయం వద్ద నుండి పట్టణంలోని చిట్టి ఆంజనేయస్వామి ఆలయం వరకు వివిధ కూడళ్ళ మీదుగా శోభాయాత్ర కొనసాగుతుందని అందరి వేలుపైన హనుమాన్ శోభాయాత్రలో పాల్గొనే అవకాశాన్ని హనుమాన్ భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కర్పూరపు రఘునాధ గుప్తా మాట్లాడుతూ భక్తితత్వానికి ప్రతీకగా నిలిచే హనుమాన్ జయంతి సందర్భాన్ని చక్కని శోభాయాత్రతో ఏర్పాటు చేసుకోవడం ద్వారా హిందూ బంధువుల ఐక్యతను చాటుకోవడంతో పాటుగా భక్తి తత్వాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళడం జరుగుతుందని, సమాజ శ్రేయోభివృద్ధికి తోడ్పడే హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీని ప్రతి హిందూ సొంత పనులు పక్కన పెట్టి హనుమాన్ సేవకు సమాయన్ని కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో పాటిబండ్ల రామకృష్ణ, అన్నవరపు వేణు, వేమా సురేష్, కనమర్ల సుబ్రమణ్యం, కోలా వాసు, వెంకటేశ్వరరావు, కొత్తమాసు రామకృష్ణ, బోడపాటి ఆదిత్య, క్రాంతి, కొల్లా గురునాధ గుప్తా, కాళిదాసు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఔన్నత్యాన్ని చాటిన తెదేపా: 'ఆలపాటి'

**తెనాలి, మే 12, ప్రభాతవార్త :** సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అనే నినాదాన్ని విధానంగా మార్చుకుని తెలుగు జాతి ఔన్నత్యాన్ని దశదిశలా చాటిన మహాపురుషుడు నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ ద్వారా ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ శతాబ్ది ఉత్స వాలను తెనాలి ప్రాంతంలో నిర్వహించే విషయంలో నిర్వాహక కమిటీ చేస్తున్న కృషి అభినందనీయమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శకపురుషుడు శత జయంతి మహోత్స వాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని ధియేటర్‌లో శుక్రవారం



ఎన్టీఆర్ నటించిన దేశోద్ధారకులు చిత్రాన్ని ప్రదర్శించారు. సత్కారాల పండుగలో భాగంగా ప్రముఖ పౌరాణిక, నాటక కళాకారుడు దేశబోయిన శ్రీనివాసరావును ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా సోమవరపు నాగేశ్వరరావు, పెమ్మసాని పోతురాజు, అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవానిలు సహకరించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఒక మహామనిషి అని ఆయన శత జయంతి ఉత్స వాలను నిర్వహించుకోవడం బాధ్యతగా చేపట్టామని గత సంవత్స రం మే నెలలో కార్యక్రమాలను ప్రారంభించుకోవడం అప్పుడే సంవత్స ర కాలం పూర్తయ్యే దశకు చేరుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ధియేటర్ నిర్వాహకులు పెమ్మసాని పోతురాజు మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సినిమా ధియేటర్లలో ఏ ధియేటర్‌కు దక్కని అవకాశం తమ ధియేటర్‌కు దక్కిందని ఎన్టీఆర్ నటించిన 252చిత్రాలు తమ ధియేటర్‌లో ప్రదర్శించే అవకాశం లభించడం చరిత్రలో నిలిచిపోయే అంశమన్నారు. కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తున్న నిర్వాహక కమిటీ కార్యచరణ పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. గత సంవత్స ర కాలంగా కార్యక్రమాలకు సహకరిస్తున్న అందరికీ నూతన వస్త్రాలను ఆలపాటి చేతుల మీదుగా పంపిణీ చేశారు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవరపల్లి భవాని, ఈదర శ్రీనివాసరావు, సోమవరపు సాంబశివరావు, ఎన్టీఆర్ జగన్, దేవిశెట్టి భాస్కర్, గుమ్మడి ప్రసాద్, ముళ్ళపూడి వెంకట్, ఈదర వెంకట పూర్ణచంద్ర, మాదల కోటేశ్వరరావు, దేవినేని రమాదేవి, కమ్మెల రజనీ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కాలనీలో 'అన్నాబత్తుని' 'గడప-గడపకు మన ప్రభుత్వం'


**తెనాలి,మే 12, ప్రభాత వార్త :** ప్రజలకిచ్చిన హామీలను అమలు చేసే విషయంలో, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పించే విషయంలోను అనుసరిస్తున్న విధానాలే తమ ప్రభుత్వానికి కొండంత బలమని ప్రజల దీవెనతో సుదీర్ఘకాలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. మండలంలోని పెదరావూరు గ్రామంలోని ఎస్టీ కాలనీ నుండి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 4వ రోజు కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే శివకుమార్ ప్రారంభించారు. ఆయన వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కాకి రమాదేవి, ఎంపిటిసి2 రావూరి ఏసుదాసు, పలువురు వైసిపి నాయకులు



కార్యక్రమంలో పాల్గొని ప్రతి గడపకు వెళ్ళి వారికందుతున్న సంక్షేమ ఫలాల గురించి ఆరాతీశారు. వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అర్హులైన పేదలందరికి సంక్షేమ ఫలాలను సక్రమమైన పందాలో చేరువ చేయడం ద్వారా ప్రజాభిమానం చూరగొంటున్నారని అందులో ఎటువంటి సందేహం లేదని ఎమ్మెల్యే శివకుమార్ ఈ సందర్భంగా అన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో రూపంలో సంక్షేమం నేరుగా వారి ఖాతాలకు జమ కావడం ద్వారా అవినీతికి తావులేని సంక్షేమ సేవలు కొనసాగుతున్నాయన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ఎంచుకున్న కార్యక్రమాలు అమలు చేసే విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తున్నామని ప్రజలు తమ వెంటే ఉన్నారని భావనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఎమ్మెల్యే శివకుమార్‌కు సాదర స్వాగతం లభించింది. కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత భవిష్యత్తును తీర్చిదిద్దడమే సిఎం లక్ష్యం: 'కత్తెర'

**తెనాలి,మే 12, ప్రభాతవార్త :** నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్‌కుమార్ జాబ్‌మేళా కార్యక్రమ ప్రారంభ సందర్భంగా అన్నారు. నియోజకవర్గ మండల కేంద్రమైన తాడికొండ సత్యసాయి డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉపాధి కల్పన స్కిల్ డవలప్‌మెంట్, డిఆర్‌డిఎ శాఖల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.




కార్యక్రమాన్ని ప్రారంభించిన సురేష్‌కుమార్ మాట్లాడుతూ గతంలో ప్రైవేటు సంస్థల్లో కొందరికి మాత్రమే ఉద్యోగ అవకాశాలు మాత్రమే ఉండేవని, జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత అందరికి ఉద్యోగ అవకాశాలు కల్పనలో భాగంగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ అందరికి సమన్యాయం జరగాలన్న సంక్షేమ ఫలాలు అందాలని ముఖ్యమంత్రి చేస్తున్న కృషి శ్లాఘనీయమన్నారు. దేశానికి యువత భాగస్వామ్యం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని యువతకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి కల్పన కల్పించే విషయంలో ప్రభుత్వం ఉత్సాహంగా ముందుకు వెళుతుందన్నారు. 10వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు రూ.10వేల నుండి 40వేల వరకు వేతనం కూడా ఉంటుందని తెలిపారు. జాబ్‌మేళాకు యువత ఉత్సాహంగా రావడం ప్రభుత్వ లక్ష్యాన్ని గుర్తించడమేనన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు తాళ్ళ శివనాగరాజు యాదవ్, తోకల నరసింహారావు, ఉయ్యూరు వెంకటరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ అవుతు శ్రీనివాసరెడ్డి, పలువురు వైసిపి నాయకులు, ఉపాధి కల్పన శాఖ అధికారులు, డిఆర్‌డిఎ అధికారులు పాల్గొన్నారు.

## బంగళాముఖి అమ్మవారికి ప్రత్యేకపూజలు



**పిట్టలవానిపాలెం,మే12,ప్రభాతవార్త :** మండల పరిదిలోని చందోలు గ్రామంలో వెంచేసి యున్న బగలాముఖి అమ్మవారి దేవాలయంలో బాపట్ల డిఎస్పీ వేంకటేశులు శుక్రవారం ప్రతే ్యక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహామూర్తి డిఎస్పీ వెంకటేశులు కు స్వాగతం పలికి జ్ఞాపికతో ఘనంగా దేవస్థానం అధ్వర్యంలో సత్కరించారు. అనంతరం ఆయనకు అలయ విశేషాలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సీనియర్ సహాయకులు కొండవీటి శ్రీనివాసరావు,పాల్గొన్నారు.

# జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

**మాచర్ల క్రైమ్, మే 12 ప్రభాతవార్తః** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని 23వ వార్డులో శుక్రవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం అభివృద్ధిలో పయనిస్తుంటే ఓర్వలేక ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయ న్నారు. నవరత్నాలను ప్రవేశపెట్టి ప్రతి పేదవాడు ఆర్థికంగా



ఇబ్బంది పడకుండా చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం వైసీపీలోనే దక్కిందన్నారు. జగనన్న పాలన రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ముందుగా వార్డులోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, మాజీ చైర్మన్లు కామనబోయిన కోటయ్య యాదవ్, కిషోర్, కౌన్సిలర్ మున్నా మురళీ, లింగయ్య, గురవయ్య, నాగరాజు పాల్గొన్నారు.

# బ్యాంకు ఖాతాలో నగదు మాయం

### ఖాతాదారురాలికి తెలియకుండానే రూ. 70 వేలు అపహరణ

**రెంటచింతల, మే 12 ప్రభాతవార్తః** ఓ ప్రభుత్వోద్యోగి బ్యాంకు ఖాతాలో ఆమెకే తెలియకుండా నగదు మాయమైన సంఘటన రెంటచింతలలో జరిగింది. మండలంలోని రెంటాలకు చెందిన ఆశా వర్కర్ పల్లె అనురాధారెడ్డి తన బ్యాంకు ఖాతా లావాదేవీలను పరీక్షించుకునేందుకు మండల కేంద్రమైన రెంటచింతలలోని యూనియన్ బ్యాంకుకు వచ్చారు. కాగా తన బ్యాంకు ఖాతా నుంచి తనకు తెలియకుండానే రూ. 70 వేలు దాకా మాయమైనట్లు గుర్తించారు. తన ఖాతా నుంచి ఫిబ్రవరి 25, 26, 27 తేదీల్లో, మార్చి 21, 22, 23, 24 తేదీల్లో



రోజుకు రూ. 10 వేలు చొప్పున రూ. 70 వేలు మాయమైనట్లు బ్యాంకు ఖాతా ట్రాన్స్‌సెక్షన్స్‌లో చూపించింది. తనకు తెలియకుండా ఖాతా ఉంచి డబ్బులు మాయమవడంతో అనురాధారెడ్డి ఆందోళన చెందారు. దీనిపై సీఐ దార్ల జయకుమార్‌కు లిఖిత పూర్వక ఫిర్యాదునిచ్చారు. కాగా ఇదే తరహా బాధితులు సుమారు 20 వరకు ఉండవచ్చని తెలుస్తోంది. దీనిపై కొద్ది మంది మాత్రమే ఫిర్యాదులు చేశారు. తమ బ్యాంకు ఖాతాల ఉంచి మాయమైన నగదు తిరిగి ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని బాధితులు కోరుతున్నారు. దీనిపై ఓ బ్యాంకు ఉద్యోగి మాట్లాడుతూ వేలిముద్రల వలన నగదు డ్రా అవుతున్నట్లు చెప్పారు. ఆధార్ అప్‌డేట్, నమోదు, ప్రభుత్వ పథకాలు, ఈకేవైసీ తదితర వాటికోసం వేలిముద్రలు వేయడం వలన ఇలా జరిగి ఉండవచ్చని చెప్పారు.

# భారీగా ఉరుములు, ఈదురు గాలులు, ఒరిగిన చెట్లు

**యడ్లపాడు, మే 12, ప్రభాతవార్త :** భారీగా ఉరుములు, ఈదురుగాలుల తాకిడికి మండల పరిధిలోని చెట్లు నెలకొరిగాయి. గురువారం రాత్రి సమయంలో మండలంలో భారీ ఉరుములుతో, ఈదురుగాలులు రావటంతో గ్రామాలలో విద్యుత్తుకు అంతరాయం కలిగి చెట్లు నెలకొరిగాయి. అదేవిధంగా సొలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో ఉన్న చెట్లు నెలకొరగటం జరిగింది. భారీగా



వర్షం కూడా రావటంతో గ్రామాలు అన్నీ అర్ధరాత్రి వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని గ్రామస్తులు తెలుపుతున్నారు. రైతులు అరబోసిన మిర్చిని తడవకుండా ఉండేవిధంగా రాత్రి సమయంలోనూ కష్టపడవల్సిన పరిస్తితి నెలకొంది.

# వితన్నాల కొనుగోలుపై ప్రత్యేక దృష్టి సారించాలి

**యడ్లపాడు, మే 12, ప్రభాతవార్త :** రైతులు ముఖ్యంగా పంట మార్పిడి, పంట రకాల ఎంపిక, విత్తనాల కొనుగోలు వంటివాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల వ్యవసాయాధికారిని సిహెచ్ సరిత పేర్కొన్నారు. మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామంలోని అర్‌బికెలో



శుక్రవారం సాగుకు సమాయత్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె వివరిస్తూ పంట మార్పిడిపై అవగాహన, విత్తనాల ఎంపిక కొనుగోలు వంటివి ఏవిధంగా చేయాలన్న విషయాలపై రైతులకు వివరించారు. అదేవిధంగా భూసారపరిరక్షణ కొరకు మట్టినమూనా సేకరణ నిర్వహించి దానికి అనుగుణంగా రసాయనిక ఎరువుల వాడకం గురించి వివరించారు. మొక్క జొన్న వేసిన రైతులు ఇ క్రాప్ చేయించుకున్నారని, అలాగే ప్రొక్యూర్ మెంట్ కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులు ప్రభుత్వ మద్దతుధరకు అమ్మకమునకు సిద్ధపరుచటమైనదని, దీనికి గాను మొక్కజొన్న నెమ్ము శాతం 14శాతం ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు. కౌలుకు సాగుచేసే రైతులు తప్పనిసరిగా కౌలు గుర్తింపు కార్డులకు అర్జీలను స్దానిక విఅర్‌లకు అందజేయాలన్నారు.

# ప్రధానమంత్రి ఫామేషన్ మైక్రో ఫైనాన్స్ ఎంటర్‌ప్రైజస్ పై అవగాహన

**యడ్లపాడు, మే 12, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి ఫామేషన్ మైక్రో ఫైనాన్స్ ఎంటర్‌ప్రైజస్ కార్యక్రమానికి సంబంధించి అవగాహన కార య్రక్రమాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల హార్టికల్చర్ అధికారి మరియు ఫుడ్ ప్రాసెసింగ్ అధికారి కిషోర్, ప్రత్యేకాధికారి వెంకట్ రెడ్డి, ఎంపీడివో వై హనుమారెడ్డి, జిల్లా రిసోర్స్ పర్సన్ రాధా,ఏపీఎం జీవన్ మరియు సీసీలు పాల్గొనివివోఏలకు



అవగాహన కలుగజేసారు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ పథకము నందు ఉత్పత్తుల ఎంటర్‌ప్రైజస్ అభివృద్ధి చేసుకొనుట లేదా కొత్తవి ఏర్పాటు చేసుకొనుటకు 35శాతం బ్యాంక్ అండ్ సబ్సిడీతో ఏర్పాటు చేసుకొన వచ్చునని తెలిపారు. 18సంవత్సరాల నుండి 60సవత్సరాల లోపు వయసు కలిగిన అక్షరాస్యులు, పురుషులు, స్త్రీలు, ట్రాన్స్ జెండర్ ఎవరైనా అర్హులేనని తెలిపారు. యూనిట్ విలువ నందు 35శాతం లేదా 10లక్షల వరకు ఏది తక్కువ అయితే అది సబ్సీడీగా కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. లబ్దిదారులు యొక్క సిబిల్ స్కోర్ ఒకటి లేక 730 కంటే ఎక్కువగా ఉండవలెనని తెలిపారు. ఈ సబ్సీడి మూడు సంవత్సరాల తర్వాత మాత్రమే ఇవ్వబడుతుందని, యూనిట్ విలువలో పది శాతం లబ్దిదారుల వాటా, 90శాతం బ్యాంకులోనుగా ఉంటుందన్నారు. ఈ పథకమును ఉపయోగించుకొని అర్ధిక అభివృద్ధి చెందాలని కొత్త అలోచనలతో నూతన ఎంటర్‌ప్రైజస్ ప్రారంభించాలని స్పెషలాఫీసర్ తెలిపారు.

# పమిడిమర్రులో ఘనంగా సీతాలమ్మ తల్లి తిరునాళ్ల

**నకరికల్లు, మే 12 ప్రభాతవార్త :** మండలంలోని పమిడిమర్రు గ్రామంలో శుక్రవారం ఘనంగా సీతాలమ్మ తల్లి తిరుణాల మహోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఎలక్ట్రిక్ ప్రభనిర్మించిన కమిటి సభ్యులను ఆయన అభినందించారు. ప్రభను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ అవినీతిఅక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో



రాష్ట్రం దాటించి అధికార పార్టీని పంపేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని తెలిపారు. అధికారంలోకి రాగేనే అందరి లెక్కలు తేలుస్తామని హెచ్చరించారు. అవినీతి చేసిన వారిని వదిలే సమస్య లేదని డాక్టర్ అరవిందబాబు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వసంత యలమంద, రామకృష్ణ, శ్రీనివాసరావు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ఇర్లపాడు 'గ్రామోదయం'లో పాల్గొన్న కలెక్టర్

**నాదెండ్ల, మే12, ప్రభాతవార్త:** మండలంలోని ఇర్లపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం 7 గంటలకు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో అధికారులతో కలిసి పర్యటిస్తూ బలహీనంగా ఉన్న పిల్లలు, తక్కువ బరువున్న పిల ్లలను పరిశీలించి వారి



తల్లిదండ్రులతోటి మాట్లాడారు. వారికి కావలసిన పౌష్టికాహారాన్ని అందించమని అంగన్‌వాడి సిబ్బందికి ఆదేశించారు. అనంతరం గ్రామంలో రోడ్లు,కాలువలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎవి రమణ, యంపిడిఓ జాకీర్‌హుస్సేన్, రెవెన్యూ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జీఓ నెంబర్1 రద్దు.. ప్రజాస్వామ్య విజయం

### : కాంగ్రెస్ నేత రాధాకృష్ణ

**చిలకలూరిపేట, మే12, ప్రభాతవార్త:** జీఓ నెంబర్1 రద్దు నియంతృత్వంపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎం రాధాకృష్ణ అన్నారు. ప్రతిపక్షాల గళం వినపడకుండా చేసేందుకు ప్రజాస్వామ్యం గొంతు నొక్కేందుకు ప్రవేశపెట్టిన చీకటి చట్టం జీవో నెంబర్1 అని రాధాకృష్ణ విమర్శించారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్దానం జీఓ నెంబర్1ని శుక్రవారం రద్దు చేయడం ప్రజాస్వామ్యం సాధించిన గొప్ప విజయం అన్నారు. సుధీర్ఘకాలంపాటు ఈ దేశాన్ని పాలించిన కాంగ్రెస్‌పార్టీ



జగన్‌రెడ్డిలా ఆలోచించిఉంటే ఈ దేశంలో ప్రజాస్వామ్యం మనుగడ సాధించేనా అని రాధాకృష్ణ ప్రశ్నించారు. జగన్‌రెడ్డి రెండు నాలుకల దోరణి ప్రదర్శిస్తున్నారని, తాను పాదయాత్ర చేయవచ్చు ఇతర పార్టీవారు పాదయాత్రలు చేయకూడదు, తాను ప్రభుత్వాలమీద, పాలకులమీద తీవ్ర విమర్శలు చేయవచ్చుకానీ, తననుకానీ, తన పార్టీని కాని, తన ప్రభుత్వంలో లోపాలను కాని విమర్శించకూడదనే రీతిలో వ్యవహరించడం నియంతృత్వానికి పరాకాష్ట అన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్దానం ప్రజాస్వామ్యవిలువలు కాపాడేవిధంగా జీఓ నెంబర్1 రద్దుచేసి నియంతృత్వంగా వ్యవహరించాలనే పాలకుల కళ్లు తెరిపించిందని రాధాకృష్ణ ఈ సందర్భంగా వివరించారు.

# 'భాజపానేత సురేష్‌పై పోలీసుల దాడి అమానుషం'

**చిలకలూరిపేట, మే12, ప్రభాతవార్త:** కావలి పట్టణంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్దానిక సమస్యలపై ముఖ్యమంత్రికి వినతిపత్రం అ ందివ్వటానికి ప్రయత్నించిన సందర్భంలో బీజెపి రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షుడు యం సురేష్‌పై స్దానిక పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి సురేష్‌ను నెట్టి పడవేసి రెండు కాళ్ల మద్య అతని తలను పెట్టి హింసించిన సంఘటనను రాష్ట్ర బిజెపి ఓబిసి ప్రోగ్రాం కన్వీనర్ అన్న ం శ్రీనివాసరావు ఖండించారు. ఇది పోలీసులు దురుసుతనానికి పరాకాష్ట అన్నారు. ఈ సంఘటన వైసిపి ప్రభుత్వానికి మాయని మచ్చ అన్నారు. పోలీసులు వైసిపి కార్యకర్తలుగా ఖాకి చొక్కాలు విప్పి బులుగురంగు చొక్కాలు వేసుకున్న విధంగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. తక్షణమే సంబందిత పోలీసు అధికారిపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్‌చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వా ్యప్త ఉద్యమం చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు.

# తండ్రిని కోల్పోయిన విద్యార్థులకు ఆర్థికసాయం

**చిలకలూరిపేట, మే12, ప్రభాతవార్త:** పట్టణంలోని 19వ వార్డులోని సూదావారిపాలెంకు చెందిన సుధా రామకృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. కాగా శుక్రవారం రామకృష్ణ నివాసానికి ఎంఆర్ ఫౌండేషన్ అధినేత మల్లెల రాజేష్‌నాయుడు వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. రామకృష్ణ కుమార్తె, కుమారుడు ప్రైవేటు



స్కూల్‌లో విద్యాభ్యాసం చేస్తున్నారు. కాగా వారి విద్యాభ్యాసానికి ఇబ్బంది కలగకూడదని భావి ంచి వారిద్దరూ 10వ తరగతి పూర్తయ్యేవరకు ఖర్చులన్ని తానే భరిస్తానని రాజేష్‌నాయుడు తెలిపారు. దీనికి సంబందించి అప్పటికప్పుడు రూ లక్ష నగదును రామకృష్ణ కుటుంబసభ్యులకు అందచేశారు. రాజేష్‌నాయుడుతో పాటు సుధా హరిబాబు, ఇక్కుర్తి పవన్‌లు పాల్గొన్నారు.

# 27వ వార్డులో 'నగరోదయ' కార్యక్రమం

**చిలకలూరిపేట, మే12, ప్రభాతవార్త:** పట్టణంలోని 27వ వార్డులో జిల్లా కలెక్టర ఆదేశాలమేరకు శుక్రవారం ఉదయం నగరోదయ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావు, వార్డు కౌన్సిలర్ అన్నపురెడ్డి శ్రీలక్ష్మి, మున్సిపల్ సిబ్బంది, వైద్యసిబ్బంది, అంగన్‌వాడి సిబ్బంది, సచివాలక సిబ్బంది పాల్గొని వార్డు పరిధిలో ఏనిమియాలోపంతో బాధపడుదున్న గర్ ్భణిస్రీలను, పిల్లలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారందరికి పౌష్టికాహారాన్ని అందించారు.



# సిబిఎస్‌సి టెన్త్‌లో 'చౌదరయ్య' విద్యార్థుల జయకేతనం

**చిలకలూరిపేట, మే12, ప్రభాతవార్త:** సిబిఎస్‌సి పదవతరగతి పరీక్షా ఫలితాలను శు క్రవారం ప్రకటించారు. కాగా ఈ పరీక్షా ఫలితాలలో స్దానిక సాధినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్ విద్యార్దులు నూటికి నూరుశాతం విజయం సాధించారు. ఈ ఫలితాలలో పాఠశాలకు చెందిన సిహెచ్



ఆదిమహలక్ష్మి పాఠశాలలో 500 మార్కులకు గాను 477 సాధించి ప్రధమ స్దానాన్ని సాధించారు. అదేవిధంగా డి అపర్ణ 436తో ద్వితియస్దానం, షేక్ ఛాందిని 430 మార్కులతో తృతియస్దానం సాధించారు. కాగా విద్యార్దుల ందరిని పాఠశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ పేర్ని వీరనారాయణ, డైరక్టర్ డాక్టర్ సి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్‌యం భాషా అభినందించారు.

# వడదెబ్బకు వృద్ధుని మృతి

**చిలకలూరిపేటటౌన్, మే12, ప్రభాతవార్త:** పట్టణంలో మెడికల్‌షాపు వద్ద స్టూల్‌పై కూర్చున్న ఒక వ్యక్తి అకస్మాత్తుగా ప్రక్కకు పడిపోయి మృతిచెందిన సంఘటన శుక్రవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశం జిల్లా బొల్లాపల్లి మండలం పేర్లపాడు గ్రామానికి చెందిన ఉప్పలపాటి సూర్యనారాయణ (74) ఈ రోజు పట్టణానికి మధ్యాహ్నం గం 3.30 నిమిషాల సమయంలో గడియారస్దంభం సెంటర్‌వద్దనున్న దుర్గా మెడికల్‌షాపు వద్దకు వచ్చి ఎండవేడి తట్టుకోలేక షాపుముందు ఉన్న స్టూల్‌పై కూర్చున్నాడు. కొద్దిసేపటికే అతను ప్రక్కకు పడిపోవడం, మరణించడం జరిగింది. అతని జేబులో ఉన్న ఆధార్, సెల్‌పోన్‌ద్వారా విచారించగా అతని కుమారుడు హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలిసింది.



వెంటనే స్దానికులు అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయాన్ని కుమారుడికి తెలియచేశారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రైతులకు 50 శాతం రాయతీపై పచ్చిరొట్టె విత్తనాలు

**నూజెండ్ల, మే12, ప్రభాతవార్త:** పచ్చిరొట్టె పైర్ల సాగుతో భూ సారం పెరుగుతుందని తద్వారా అధిక దిగుబడి రైతులకు ఎంతో మేలుకరంగా ఉంటుందని మండల ప్రత్యేక అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ) బి. రవిబాబు తెలిపారు. మండలంలోని పమిడిపాడు రైతు భరోసా కేంద్రం నందు మండల స్ా ్థయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ రవిబాబు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు అధికంగా వాడటం నేల సారం



కోల్పోతుందని దీన్ని అధికమించేందుకు రైతులు పచ్చిరొట్టె పైర్ల సాగు కీలకమన్నారు. 50 శాతం రాయితీపై జీలుగు, జనుము, పిల్లిపెసర విత్తనాలు పొందేందుకు రైతులు పాస్ పుస్తకం, ఆధార్, బ్యాంక్ అకౌంట్ నకలుతో రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని చెప్పారు. అలాగే కౌలు రైతులు పంట సాగదారు హక్కు పత్రాలు కోసం వ్యవసాయ, ఉద్యానవన, రెవిన్యూ అధికారులను కలిసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ళ నిర్మాణాలు పరిశీలించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ బి. నరేంద్ర, సర్పంచ్ దాసి శ్రీను, కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ వ్యవసాయ సహాయకులు కోటయ్య, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంగా కొట్టే వెంకట్రావు

**వినుకొండ, మే12, ప్రభాతవార్త:** మాల మహానాడు జాతీయ కార్యవర్గం ఆదేశాల మేరకు సా ్థనిక కొత్తపేటలోని మాల మహానాడు కార్యాలయం నందు వినుకొండ నియోజకవర్గం అధ్యక్షులు కొమ్మతోటి పౌలు ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యుల నియామక పత్రాల అందజేత కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ వర్కింగ్



ప్రెసిడెంట్‌గా కొట్టే వెంకట్రావు, ఉపాధ్యక్షులుగా కొమ్మతోటి సుధాకర్, కార్యదర్శి బొందిలపాటి నాగేశ్వరరావు, బొల్లాపల్లి మండల అధ్యక్షులుగా పెనుమాల శ్రీనులను నియమిస్తూ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మాలపాటి నాగేశ్వరరావు, కొమ్మతోటి గురవయ్య, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# జివికెఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

**వినుకొండ, మే12, ప్రభాతవార్త:** బొల్లా వెంకటకోటయ్య సత్యవతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కట్టకింద బజారు నందు పేదలకు అన్నదాన కార్యక్రమం శు క్రవారం నిర్వహించారు. ఆర్టిసి యూనియన్ నాయకులు సూర రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై



కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. జి.వి.కె.ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. పేదలకు ఉపయోగపడే మరెన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధినేతలు బొల్లా శ్రీనివాసరావు, బొల్లా రమేష్‌బాబు, ఇజ్రాయిల్, శివయాదవ్, శ్రీకాంత్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఏఓ కార్యాలయంలో మండల్ లెవల్ అగ్రి అడ్వైజర్ బోర్డు సమావేశం

**దాచేపల్లి, మే 12, ప్రభాతవార్త:** స్దానిక మండల వ్యవసాయ అధికారి వారి కార్యాలయంనందు శుక్రవారం మండల్ లెవల్ అగ్రి అడ్వైజర్ బోర్డు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏఓ పాపకుమారి మాట్లాడుతూ రైతులు ఎవరు నకిలి విత్తనాలను కోనుగోలు చేయకుండా జాగ్రత్త పడాలని, కొనుగోలు చేసిన ప్రతి ఒక్కదానికి బిల్లును తీసుకోవడం ఆథరైజ్డ్ షాపుల్లోనే విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. ప్రతి ఒక్క రైతు ఈ సాయిల్ హెల్త్ కార్డు పొందే విధంగా మట్టి నమూనాలను ఆర్బికేల ద్వారా సేకరించి రైతులందరికి సాయిల్ హోల్ త్ కార్డులను అందించవలసినదిగా కోరారు. ఆ సాయిల్ హెల్త్ కార్డు ప్రకారం ఎరువులను ఉపయోగించాలని దీనిని ప్రతి ఒక్క రైతుకు అవగాహన కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్బికేలకు పచ్చి రొట్టె ఎరువులు ఒక వారం రోజుల్లో అందుబాటులో ఉంటాయని, కావున



ప్రతి ఒక్క రైతు కూడా మీ సంబంధిత రైతు భరోసా కేంద్రంల్లో మీకు అవసరమైన పచ్చిరొట్టె ఎరువులను తీసుకోవాలని తెలియజేసారు. మండల ఉద్యానశాఖఅధికారి వై. మోహన్ మాట్లాడుతూ డ్రిప్ మరియు స్ప్రింక్లర్స్ పైపుల మీద 50శాతం రాయితీతో అవసరమైన రైతులకు అందించబడును. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు 35శాతం రాయితీతో ఆసక్తి ఉండి చిన్నచిన్న పరిశ్రమలు పుట్టుకోవాలనుకున్న వారికి గవర్నమెంటు వారుప్రోత్సాహం ఇస్తుందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు సబంధించిన ఏమైనా సలహాలు సూచనలు కావాలని అనుకున ్న వారు జిల్లా రిసోర్స్ పర్సన్ శ్యాం ప్రసాద్ 8099808531 సంప్రదించాలన్నారు. ఈ కార్యాక్రమంలో నీటిపారుదలశాఖ ఇంజనీరింగ్ ఏఈ తదితరులు పాల్గోన్నారు.

# హనుమాన్ జయంతి ఉత్సవ శోభయాత్ర

**దాచేపల్లి, మే 12, ప్రభాతవార్త:** ఈనెల 14వ తేది ఆదివారం హన్‌మాన్ జయంతి సందర్భంగా హన్‌మాన్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో తేది ఆదివారం పట్టణంలోని శ్రీసీతారామస్వామి వారి దేవస్తానం వద్ద నుండి భారీ బైకు ర్యాలీ నిర్వహించనున్నట్లు హన్‌మాన్ ఉత్సవ కమిటి సభ్యులు శుక్రవారం తెలిపారు. ఈ కార్యాక్రమంలో అత్యధిక సంఖ్యలో హిందు బంధువులు పాల్గోని శ్రీసీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ

**మాచర్ల క్రైమ్, మే 12 ప్రభాతవార్తః** పట్టణంలోని ఐటీఐ కళాశాలలో ప్రవేశానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ప్రిన్సిపాల్ సీహెచ్‌ఎస్‌వి ప్రసాద్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ దరఖాస్తులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. జూన్ 6వ తేదీ సాయంత్రంలోగా దరఖాస్తు చేసుకోవాలి సూచించారు. కౌన్సిలింగ్ సమయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో రావాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ః 9440339878ను సంప్రదించాలన్నారు.



# చలివేంద్రం ఏర్పాటు

**మాచర్ల క్రైమ్, మే 12 ప్రభాతవార్తః** వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ ఇరుకుల రామకృష్ణ వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముందుగా పట్టణంలోని వాసవీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి, సుభాషిణి, నీరజ, చెన్నకేశవరావు, వెంకట నాగేశ్వరరావు, మేడం నాగేశ్వరరావు, నరసింహారావు, రాజ్‌కుమార్, సత్యనారాయణ, రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

# డ్రిప్ విధానంతో నీటి ఆదాతోపాటు ఆదాయం పెంచుకోవచ్చు

**రెంటచింతల, మే 12 ప్రభాతవార్తః** మిర్చి, పండ్ల తోటలకు డ్రిప్ విధానంతో నీరు పెడితే నీటి ఆదాతోపాటు ఆదాయాన్ని పెంచుకోవచ్చని, పెట్టుబడి కూడా తగ్గుతుందని ఏవో బోయపాటి బ్రహ్మారెడ్డి తెలిపారు. మండలంలోని మల్లవరం, జెట్టిపాలెం గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు డ్రిప్, స్ప్రింకర్లపై అవగాహన కల్పించారు. పరికరాలు కావాల్సిన రైతులు పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఐదెకరాలలోపు రైతులకు 90 శాతం సబ్సిడి, అంతకంటే ఎక్కువ పొలం ఉన్న రైతులు 50 శాతం సబ్సిడీపై పరికరాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఏవో హారీఫ్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**దుర్గి, మే 12, ప్రభాతవార్త :** మండలంలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్‌కో డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామయ్య, ఎఈ రాంబాబులు తెలిపారు. రెండవ శనివారం సబ్‌స్టేషన్ మెయింటన్స్, లైన్ల మరమ్మత్తుల కొరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# సూపర్ హీరో కాన్సెప్ట్‌తో 'ఏ మాస్టర్ పీస్'

తెలుగులో సూపర్‌హీరోస్ తరహా చిత్రాలు తక్కువే.. కానీ సరిగ్గా హ్యాండిల్ చేస్తే కచ్చితంగా ప్రేక్షకులు ఆదరిస్తారని ఆ చిత్రాలూ ప్రూవ్ చేశాయి.. త్వరలోనే తెలుగులో మరో సూపర్ హీరో సినిమా రాబోతోంది.. ఈసినిమాకు ఏ మాస్టర్ పీస్.. అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. శుక్ర, మాటరాని మౌనమిది. అంటూ బ్యాక్ టు బ్యాక్ కమర్షియల్ హిట్స్‌తో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న సుకు పూర్వాజ్ డైరెక్షన్‌లో సినిమా బండి బ్యానర్‌పై శ్రీకాంత్ కండ్రాగుల ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రెండో చిత్రమిది.. మొదటి చిత్రం సైఫై ..ఇతివృత్తంగా షూటింగ్ జరుపుకుంటుంది.. ఇపుడు లేటెస్ట్‌గా ఈ బ్యానర్ నుంచి వచ్చే రెండో మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఏ మాస్టర్ పీస్ అనేటైటిల్‌కు తగ్గట్టుగానే ఓ మాస్టర్ పీస్ లాంటి సూపర్ హీరో సినిమా రాబోతోందని ఈ పోస్టర్‌ను చూడగానే అర్థమవుతోంది.. ఇప్పటి వరకు హాలీవుడ్‌లో వచ్చిన సూపర్ హీరోస్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా ఉంది లుక్. ఇప్పటి వరకు విభిన్నమైన పాత్రలతో ఆకట్టుకున్న అరవింద్ కృష్ణ సూపర్‌హీరోగా నటిస్తున్నారు. ఈ మూవీని పోస్టర్‌లోనే అనేక విశేషాలు కన్పిస్తున్నాయి.. టైటిల్ లోని ఏ అక్షరం నిప్పులు చిమ్ముతూ వలయాకారంలో ఉంది. ఆ వలయం లోని శక్తి హీరోకూ ఉందనే అర్థం వచ్చేలా అతని కుడిచేతికి సైతం అదే కన్పిస్తుంది.. అతని వెనుక శివలింగంతో పాటు, నెలవంక నుంచి పౌర్ణమి వరకూ చంద్రుడి పరిణామక్రం, కూడ ఉంది.. పోస్టర్‌లో ఎక్కువ ఆసక్తి కల్గిస్తున్న అంశంకూడ ఇదే. సిం పుల్‌గా కన్పిస్తున్నా.. చాలా పవర్‌ఫుల్ పాత్రనే డిజైన్ చేసినట్టున్నారు దర్శకుడు.. హాలీవుడ్ రేంజ్ కంటెంట్‌తో వస్తున్నారని అర్థం అవుతోంది. పెద్దలతోపాటు పిల్లలకు కూడ నచ్చేలా ఈ సూపర్‌హీరో పాత్రను డిజైన్ చేశారు. అరవింద్‌కృష్ణ, అషురెడ్డి, స్నేహగుప్తా, జ్యోతిరాయ్, అర్చనా అనంత్, జయప్రకాష్



# 'అన్‌స్టాపబుల్' త్వరలో రాబోతోంది

'పిల్లా నువ్వులేని జీవితం', 'ఈడోరకం, ఆడోరకం' వంటి హాస్యభరిత ప్రధాన చిత్రాలతో రచయితగా తనదైన ముద్ర వేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలోరూపొందుతున్న హిలేరియస్ ఎంటర్‌టైనర్ 'అన్‌స్టాపబుల్'.. బిగ్‌బాగ్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్నారు.. ఈచిత్రంలో నక్షత్ర, ఆక్సా ఖాన్ హీరోయిన్లు.. ఎ2బి ఇండియా ప్రొడక్షన్‌లో




రిజత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన అన్‌స్టాపబుల్ టీజర్,పాటలకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను ఖరారుచేశారు. తెలంగాణ మంత్రి మల్లారెడ్డి ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించారు. జూన్ 9న ఈచిత్రం విడుదల కానుంది.. హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. బ్లాక్‌బస్టర్ ధమాకా కంపోజర్ బీమ్స్ సిసిరోలియో ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు..

# నిఖిల్ నేషనల్ థ్రిల్లర్ 'స్పై'

నిఖిల్ పాన్-ఇండియన్ మూవీ, నేషన్‌థ్రిల్లర్ 'స్పై'.. (మీరు నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను) అనే నినాదం ఇచ్చిన సుభాష్ చంద్రబోస్ యొక్క రహస్యాల ఆధారంగా రూపొందించబడిందని మేకర్స్ ఇటీవల విడుదల చేసిన వీడియో ద్వారా సూచించిన సంగతి తెలిసిందే.. ఢిల్లీలో చారిత్రా త్మకం ఈవెంట్ చోటుచేసుకో నుంది. స్పై టీజర్ మే15న కర్తవ్య పథ్ (రాజ్‌పథ్)లో విడు దల కానుంది.. ఈ ఐకానిక్ ల్యాండ్ మార్క్‌లో మూవీ టీజర్ లాంచ్ కావటం ఇదే తొలిసారి.. కౌంట్ డౌన్ ఇపుడు ప్రారంభమవుతున్నందున మీ క్యాలెండర్‌లను మార్క్‌చేసుకోండి. అందరితోపంచుకోండి.. అద్భుతమైన ఘట్టం ఒకటి తెరపైకి రాబోతోందని అందరికీ తెలియజేయండి అంటూ మేకర్స్ ప్రకటించారు.. ప్రముఖ ఎడిటర్ గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు . ఈ చిత్రాన్ని ఈడీ ఎంటర్‌టైన్ మెంట్స్ పై కె.రాజశేఖర్‌రెడ్డి, సిఇఒగా చరణ్‌తేజ్ ఉప్పలపాటి నిర్మించారు.. నిఖిల్ సరసన ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా కన్పించనుంది.. సన్యా ఠాకూర్ సెకండ్ ఫీమేల్ లీడ్‌లో పవర్‌ఫుల్ రోల్ పోషి స్తోంది.. ఆర్యన్ రాజేష్ తన కమ్‌బ్యాక్‌లో ప్రత్యేకపాత్రలో నటిస్తున్నారు. కంప్లీట్ యాక్షన్ ప్యాక్డ్ స్పై థ్రిల్లర్ తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.. ఈ ఏడాది జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.





స్వప్న సినిమా నిర్మాణంలో టాలెంటెడ్ దర్శకురాలు నందినిరెడ్డి దర్శకత్వంలో సంతోష్ శోభన్, మాళవిక నాయర్ నటించిన కంప్లీట్ ఫ్యామిలీ మూవీ అన్నీ మంచి శకునములే.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు. మే 18న ఈచిత్రం విడుదల కానుంది.. చిత్రంలో కీలకపాత్రలో నటించిన ప్రముఖ సీనియర్ నటి గౌతమి మీడియాతో మాట్లాడారు.

# గౌరవంగా భావిస్తున్నా

**ఇది మీకు సెకండ్ ఇన్నింగా?.. థర్డ్ ఇన్నింగా?**

ఎలా అయినా అనుకోవచ్చు.. ఇన్నింగ్ ఉండటమే సంతోషం (నవ్వుతూ)

**ఇప్పటికీ షూటింగ్, సినిమాను ఎంజాయ్ చేయగలుగుతున్నారా?**

ఎంజాయ్ చేయగలుగుతున్నాను కాబట్టే ఇంకా చేయగలుగుతున్నాను.. ఈ విషయంలో సంతోషపడుతున్నాను. ఒక రకంగా గర్వపడతున్నాను.. సినిమా నా ఫస్ట్ లవ్ అనే అనొచ్చు... సినిమా అనేది ఎండ్ లెస్.. నటిగా కాకుండా సినిమాకు సంబంధించిన చాలా విభాగాల్లో పనిచేశాను.. కానీ ఇప్పటికీ అదే ఎక్సయిట్‌మెంట్ .నేర్చుకోవటానికి చాలా ఉంది. ఇపుడు ఫిల్మ్ మేకింగ్ ఇంకా ఆసక్తికరంగా ఉంది.. యంగ్‌స్టర్స్ చాలా ఇంపాక్ట్ ఫుల్ సినిమాలు చేస్తున్నారు.



నా కెరీర్ ప్రారంభంలో రాజేంద్రప్రసాద్‌గారితో నటించాను.. మళ్లీ ఇపుడు అదే జోడీలో చేయటం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఇప్పటికీ తను ఉండే సన్నివేశంపై అందులో కన్పించే నటీనటులపై ఎంతో ప్రత్యేక శ్రద్ధ వహించటం నాకు చాలా ముచ్చటేసింది. నిజంగా అలాంటి అంకితభావం ఉండాలి..

**'అన్నీ మంచి శకునములే' చిత్రంలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నా పాత్ర పేరు మీనాక్షి... చాలా లవ్లీ క్యారెక్టర్. ఒక డ్రీమ్ మదర్.. వైఫ్, ఫ్రెండ్ ఎలా ఉండాలని ఉంటుందో మీనాక్షి పాత్ర అలా ఉంటుంది. తను ఫ్యామిలీని అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తుంది. ఇందులో ముఖ్యంగా చెప్పాల్సింది నా కెరీర్ ప్రారంభంలో రాజేంద్రప్రసాద్‌గారితో నటించాను.. మళ్లీ ఇపుడు అదే జోడీలో చేయటం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఇప్పటికీ తను ఉండే సన్నివేశంపై అందులో కన్పించే నటీనటులపై ఎంతో ప్రత్యేక శ్రద్ధ వహించటం నాకు చాలా ముచ్చటేసింది. నిజంగా అలాంటి అంకితభావం ఉండాలి

**ఈచిత్రంలో మీ ప్రయాణం ఎలా మొదలైంది.?**

స్వప్నగారు ఫోన్‌చేశారు. గౌతమిగారు ఇందులో ఒక పాత్ర ఉంది. మీరు తప్ప ఎవరూ కన్పించటం లేదు. ఒకసారి వింటారా? అని అడిగారు. విన్నాను.. చాలా నచ్చింది. అలా జర్నీ మొదలైంది.

**మహిళా దర్శకురాలు మహిళా నిర్మాత, అంతా ఫీమేల్ డామినేషన్ కన్పింసుంది కదా?**

మంచిదే కదండి.. (నవ్వుతూ).. నేను ఎపుడూ జెండర్‌ని బట్టి ప్రతిభ, సామర్థ్యాన్ని జడ్జ్ చేయను.. ఒక లక్ష్యం ఉంటే దాని కోసం ఎవరైనా ప్రయత్నించాల్సిందే.. ఈ విషయంలో అయితే అద్భుత మైన ప్రొడ్యూసర్, అద్భుతమైన డైరెక్టర్ నందినిరెడ్డి గోల్డెన్ హార్ట్ డైరెక్టర్.. తను ఎపుడూ ప్రశాంతంగా ఉంటుంది. స్వయం నియంత్రణ ఉన్న దర్శకురాలు..స్వప్నగారు విషయానికొస్తే. ఒక గొప్ప నిర్మాతకు ఉండాల్సిన లక్షణాలన్నీ తనలోకన్పించాయి.. నేను ఎక్కడో చెన్నైలో ఉంటే వెదికి పట్టుకుని మరి కథని ఆపాత్రని చెప్పించారు.. ఒక దర్శకుడి విజన్‌కి తగ్గట్టు పనిచేసే, వారికి ఏం సమకూర్చాలో తెలిసి నిర్మాత ప్రియాంక.. స్వప్న ఇద్దరూ వండర్‌ఫుల్ ప్రొడ్యూసర్స్.. ఈ విషయం లో అశ్వనీదత్ గారికి నిజంగా హ్యాట్సఫ్ . ఇద్దరు పిల్లల్ని ఎంతో చక్కగా ప్రోత్సహించి ఇంత గొప్ప స్థితికి తీసుకొచ్చారు.

**కొత్త సినిమాల గురించి?**

బోయపాటిగారి సినిమా చేస్తున్నాను. అలాగే ఒక వెబ్‌సిరీస్ పూర్తయింది.. అలాగే మరోఅమెజాన్ వెబ్‌సిరీస్ చేస్తున్నాను. ఇంకా కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి..

**మీ ప్రాజెక్టులు చూస్తుంటే వచ్చిన గ్యాప్‌ను ఫిల్‌చేయటానికి ప్రయత్నిస్తున్నారని అనుకోవచ్చా?**

నేను వర్క్ హాలిక్ . ఏదో పని ఉండాల్సిందే.. ఇన్నాళ్ల తర్వాత కూడా ఇలాంటి మంచి పాత్రలు వెతుక్కుంటూ రావటం ఒక గౌరవంగా భావిస్తున్నాను.

**మీ అమ్మాయికి నటనపై ఆసక్తి ఉందా?**

మా అమ్మాయి ఫిల్మ్ మేకింగ్ చదువుతోంది..తనకు కెమెరా వెనుక ఉండటం ఇష్టం.

# సత్యదేవ్ 'జీబ్రా'



టాలెంటెడ్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హీరోలుగా ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూనిక్ క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జీబ్రా.పద్మజ ఫిలింస్ ప్రై.లి ,ఓల్డ్ టౌన్ పిక్చర్స్ పతాకాలపై ఎస్ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ సినిమాలో హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ప్రముఖ నటుడు సత్యరాజ్ కీలకపాత్రలో కన్పించనున్నారు. సత్య, సునీల్ తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ 80 శాతం పూర్తయింది.. మేకర్స్ తాజాగా శుక్రవారం పోస్ట్‌ప్రొడక్షన్ పనులను ప్రారంభించారు. త్వరలోనే ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఇదివరకు ఎన్నడూ చూడని ఆర్థిక నేరాల నేపథ్యంలో యదార్థ సంఘటన స్ఫూర్తితో ఈచిత్రం రూపొందనుంది.. ఈచిత్రానికి కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. సుమన్ ప్రసార బాగే సహనిర్మాతగా ఉన్నారు. ఈచిత్రం తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో పాన్‌ఇండియా మూవీగా విడుదల కానుంది.

# 'నేను స్టూడెంట్ సార్' రిలీజ్ డేట్

'స్వాతిముత్యం' సినిమాతో సక్సెస్‌ఫుల్‌గా అరంగేట్రం చేసిన యంగ్ హీరో బెల్లంకొండ గణేష్. ఇపుడు 'నేను స్టూడెంట్ సార్' తో థ్రిల్ ఇవ్వటానికి రెడీ అవుతున్నారు.. ఈచిత్రానిక రాఖీ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్‌పై 'నాంది' సతీష్ వర్మ నిర్మించారు. యాక్షన్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఈచిత్రం టీజర్‌పై మంచి అంచనాలు నెలకొల్పాయి.. ఫస్ట్ సింగిల్‌కు మంచి ఆదరణ లభించింది.. కాగా, ఈచిత్రం కొత్త విడుదల తేదీకి సంబంధించి అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. నేను స్టూడెంట్ సార్ జూన్ 2న విడుదల కానుంది.. జూన్ రెండో వారంల తర్వాత విద్యాసంస్థలకు వేసవి శెలవులు ముగుస్తాయి కాబట్టి ఇది అనువైన డేట్‌గా తెలిపారు. గణేష్, అవంతిక దస్సాని సహా ప్రముఖ తారాగణం ఉన్న ఈ పోస్టర్‌ద్వారా మేకర్స్ అనౌన్స్‌చేశారు. రిలీజ్ డేట్ ఎంతోదూరంలో లేదు కాబట్టి ప్రమోషన్స్ జోరు పెంచనున్నారు. సముద్రఖని, సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో కన్పించనున్నారు. కృష్ణచైతన్య కథ అందించారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు..



# 'సుడిగాలి' సుధీర్ కొత్త చిత్రం

సుడిగాలి సుధీర్, దివ్య భారతి హీరోహీరోయిన్లుగా 'పాగల్' ఫేమ్ దర్శకుడు నరేష్ కుప్పిలి దర్శకత్వం వహిస్తున్న చిత్రం ఎస్ఎస్4.. నిర్మాతలు చంద్రశేఖర్‌రెడ్డి మొగుళ్ల , బెక్కం వేణు గోపాల్.. లక్కీమీడియా , మహారాజా క్రియేషన్స్ బ్యానర్స్ ఈచిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. శుక్రవారం ఈసినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ప్రముఖ నిర్మాతలు డి.సురేష్‌బాబు, కెఎస్ రామారావు, సూర్యదేవర రాధాకృష్ణ, కెఎల్ దామోద ప్రసాద్ ఈ




పూజాకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. చదలవాడ శ్రీనివాసరావు క్లాప్ ఇచ్చారు. జెమిని కిరణ్ కెమరా స్విచ్చాన్ చేశారు.. నిర్మాత చంద్ర శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ సినిమా స్క్రిప్టు ఏడాది క్రితం ఫైనల్ అయ్యిందని, 4,5 నెలల నుంచి ప్రీప్రొడక్షన్ గట్టిగా చేశామన్నారు.. ఈసినిమాకు సంబంధించి బెక్కం వేణుగోపాల్‌గారే కర్త,కర్మ, క్రియ అన్నారు. ఈసినిమాకు లియో మ్యూజిక్ అందిస్తున్నారని తెలిపారు. మాచిత్రాన్ని అందరూ సపోర్ట్‌చేస్తారని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు నరేష్ కుప్పిలి మాట్లాడుతూ, సుధీర్‌గారికి ఈ కథను ఒక గంట నెరేట్ చేయగానే ఆయనకు బాగా నచ్చి ఒప్పుకున్నారని అన్నారు. మా ప్రొడ్యూసర్స్ ఈసినిమా విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా అన్నీ చేసి పెట్టారన్నారు. నిర్మాత బెక్కం వేణుగోపాల్, హీరో సుడిగాలి సుధీర్ తదితరులు మాట్లాడారు.

# 'చక్రవ్యూహాం' టీజర్ రిలీజ్

విలక్షణ పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటుడు అజయ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ మూవీ 'చక్రవ్యూహాం'.. చెట్కూరి మధుసూధన్ దర్శకత్వం వహిస్తున్నారు. సహస్ర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత శ్రీమతి సావిత్రి నిర్మిస్తున్నారు. ఈసినిమా అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని జూన్ 2న విడుదలకు సిద్ధమైంది. ఈసందర్భంగా టీజర్‌ను గ్రాండ్‌గా విడుదల చేశారు. ఈచిత్ర దర్శకుడు మధుసూధన్ మాట్లాడుతూ, మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను దివంగత సూపర్‌స్టార్ కృష్ణగారు విడుదల చేశారని



గుర్తుచేసుకున్నారు. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. యూనిట్ బాగా సహకరించిందన్నారు. ప్రముఖ నటుడు అజయ్ ఈచిత్రంలో పవర్‌ఫుల్ పోలీసు రోల్‌లో కన్పించనున్నారని తెలిపారు. విడుదలైన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది.. అద్భుతమైన విజువల్స్ చాలా బాగున్నాయి.. మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రాన్ని జూన్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకులముందుకు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. అజయ్,జ్ఞానేశ్వరి, వివేక్‌త్రివేది, ఊర్వశి పరదేశి, ప్రజ్ఞా నయన్, శుభలేఖ సుధాకర్, రాజీవ్‌కనకాల, ప్రియ, శ్రీకాంత్ అయ్యంగార్, కిరీటి, రాజ్ తిరందాసు, రవితేజ, మోహన్ తదితరులు నటిస్తున్నారు.

# నార్కోటిక్స్‌బ్యూరో ముంబయిజోన్‌చీఫ్‌పై సిబిఐ కేసు



**న్యూఢిల్లీ, మే 12:** బాలివుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్ కుమారుడు ఆర్యన్‌ఖాన్ కేసును పర్యవేక్షించిన యాంటి నార్కోటిక్స్ అదికారి సమీర్ వాంఖడేపై సిబిఐ అధికారులు శుక్రవారం అవినీతికేసును నమోదుచేసారు. షారూక్‌ఖాన్ కుమారుడు ఆర్యన్‌ను అరెస్టుచేసిన కేసులో ఆయనపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. వాంఖడే నివాసం ఇతర కార్యాలయాల్లోను సిబిఐ సోదాలు నిర్వహించింది. వాంఖడే ముంబయి జోన్ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సిబి)కి జోనల్ చీఫ్‌గా ఉన్నారు. వాంఖడేతో పాటు మరి కొందరు అధికారులే 2021లో నగర కోస్తా తీరంలో ఉన్న వాణిజ్య నౌకపై దాడిచేసి షారూక్ కుమారుడు మరికొందరిని అరెస్టుచేసారు. సరైనా ఆధారాలు లేవని నార్కోటిక్ అధి కారులు నమోదుచేసిన అభియోగాల న్నింటినీ కోర్టు కొట్టివేసింది. దీనితో ఆర్యన్‌ఖాన్ నాలుగు వారాల జైలు జీవితం నుంచి విముక్తి పొందారు. గత ఏడాది మేనెలలోనే కోర్టు ఆర్యన్‌ఖాన్‌పై నమోదుచేసిన అభి యోగాలన్నింటినీ సాక్ష్యాధారాలు లేనందున కొట్టివేసింది.

# 68మంది న్యాయాధికారుల పదోన్నతులపై సుప్రీం స్టే!




**న్యూఢిల్లీ, మే 12:** గుజరాత్‌లో 68మంది జ్యుడిషియల్ అధికారులకు కల్పించిన పదోన్నతులపై సుప్రీంకోర్టు స్టే విదించింది. ఈ పదోన్నతులు సీనియారిటీ, నిబందనలకు అనుగునంగాను ప్రతిభ ఆధారంగాను జరగలేదని సుప్రీం బెంచ్ అభిప్రాయపడింది. జస్టిస్ ఎంఆర్‌షా, జస్టిస్ సిటిరవికుమార్‌లతోకూడిన బెంచ్ ప్రస్తుతం గుజరాత్ హైకోర్టు సిఫారసుల ప్రకారం ఇచ్చిన పదోన్నతులపై స్టేవిదించింది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన నోటిఫికేషన్‌పైనా స్టే అమలవుతుందని వెల్లడించింది. ప్రస్తుతం హైకోర్టు సిఫారసులపై సుప్రీంకోర్టులో అప్పీలు విచారణ అనంతరం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని బెంచ్ వెల్లడించింది. పదోన్నతులు పొందిన 68 మంది అదికారుల్లో రాహుల్‌గాంధీకి క్రిమినల్‌పరువునష్టంకేసులో రెండేళ్ల జైలుశిక్ష విధించిన సూరత్‌మేజిస్ట్రేట్ హరిష్ హస్ముక్‌భాయ్ వర్మకూడా ఉన్నారు. ఆయన్ను జిల్లాజడ్జికేడర్‌కు పదోన్నతి కల్పించారు. ఆయనకు రాజ్‌కోట్‌లో పోస్టింగ్‌కూడా ఇచ్చారు. నియామకాల నిబంధనలు, జిల్లాజడ్జిల పోస్టులు భర్తీ 65శాతం ప్రతిభ సీనియారిటీ ఆధారంగా జరుగుతాయని, అంతేకాకుండా అభ్యర్థులు అర్హత పరీక్షలను కూడా పూర్తిచేయాల్సి ఉంటుందని, వాటిప్రకారం మాత్రమే పదోన్నతులు జరుగుతాయని వాదించారు. ఈఏడాది ఏప్రిల్ 13వ తేదీ ఇందుకు సంబంధించి నోటీసు జారీచేసింది. ఆ తర్వాత మళ్లీ 28వ తేదీ నోటీసులు జారీచేసింది. జస్టిస్ షా, జెబి పార్దీవాలాలు ఈకేసులో రాష్ట్రం పదోన్నతుల ఉత్తర్వులు క్రమబద్దమైన పద్దతిలో జరగలేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రప్రభుత్వం తన ఉత్తర్వుల జారీలు నిబందనలు అతిక్రమించిందని వెల్లడించారు. నోటీసులు జారీచేసిన తర్వాతనే రాష్ట్రప్రభుత్వం పదోన్నతుల ఉత్తర్వులు జారీచేయడం గర్హనీయమని అన్నారు. ఈపదోన్నతులు కోర్టుప్రొసీడింగ్స్‌కు లోబడి ఇవ్వడంజరిగిందని బెంచ్ గతనెల 28వ తేదీనే స్పష్టంచేసింది. ఉత్తర్వులు జారీచేసేలోపే హడావిడిగా పదోన్నతులు ఉత్తర్వులు జారీచేయడంపట్ల గుజరాత్‌ప్రభుత్వం నిబంధనలు అతిక్రమించిందని సుప్రీం న్యాయమూర్తులు పేర్కొన్నారు. 28వ తేదీ ఇచ్చిన ఉత్తర్వుల్లో సుప్రీంకోర్టు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని వివరణకోరింది. రాష్ట్రం అంత హడావిడిగా పదోన్నతులు జారీచేయడంలో కలకారణాలు వివరించాలని కోరింది. ఈనెల 15వ తేదీ జస్టిస్ షా రిటైర్ అవుతుండటంతో సుప్రీం ప్రధాన న్యాయమూర్తి డివైచంద్రచూడ్ మరొక న్యాయమూర్తిని ఈ బెంచ్‌కు కేటాయించాల్సి ఉంటుంది. సీనియర్‌సివిల్‌జడ్జికేడర్‌లో ఉన్న ఇద్దరు న్యాయాధికారులు ఈపిటిషన్ దాఖలుచేసారు. ప్రతివాదులుగా గుజరాత్‌హైకోర్టు ప్రతినిధిగా రిజిస్ట్రార్‌జనరల్, గుజరాత్‌ప్రభుత్వం తరపున న్యాయశాఖ కార్యదర్శిలను చేర్చారు. రవికుమార్, సచిన్‌లు ఇద్దరూ కూడా అర్హత పరీక్షకు హాజరయ్యారు. వాస్తవానికి సచిన్‌కు అందరికంటే ఎక్కువ మార్కులు వచ్చినా వీరిద్దరికీ పదోన్నతులు కల్పించకపోవడంపై తీవ్ర అన్యాయం జరిగిందని వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# అమెరికాలో పెను భూకంపం

**వాషింగ్టన్, మే 12:** అమెరికాలో పెను భూకంపం సంభవించింది. కాలిఫోర్నియాను వణికించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.5గా రికార్డయింది. ఈ భూకంపం వల్ల ప్రాణ హాని సంభవించినట్లు ఇప్పటి వరకు తెలియలేదు. కొంత మేర ఆస్తి నష్టం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. భూకంపం ధాటికి కొన్ని భవనాలు బీటలు వారినట్లు యుఎస్ మీడియా వెల్లడించింది. కాలిఫోర్నియా ఉత్తరప్రాంతంలో ఆ దేశ కాలమానం ప్రకారం సాయంత్రం 4.19 నిమిషాలకు భూమి కంపించింది. కాలిఫోర్నియా ఉత్తర ప్రాంతంలోని సియారా నెవెడా, ఫ్లుమాస్ కంట్రీ, లేక్ అల్మనార్, లాస్సెన్ నేషనల్ పార్క్ సమీపంలోని సుసాన్ విల్లె టౌన్‌ను భూకంప కేంద్రంగా గుర్తించారు. ఉపరితలం నుంచి సుమారు నాలుగు కిలోమీటర్ల లోతున ఫలకాల్లో చోటు చేసుకున్న కదలికల వల్ల భూమి ప్రకంపించినట్లు యుఎస్ జియాలాజికల్ సర్వే తెలిపింది. దీని తీవ్రత సుమారు 260 కిలోమీటర్ల దూరంలో ఉన్న సాక్రమెంటో సిటీలో కనిపించింది. భూకంపం సంభవించిందంటూ సాక్రమెంటోల నివాసులు ట్వీట్ల ద్వారా తెలియచేశారు. వస్తువుల కదలికలకు సంబంధించిన విడియో క్లిప్పింగ్స్‌ను ట్వీట్ చేశారు. భూమి కంపించిన వెంటనే స్థానికులు రోడ్డు మీదికి పరుగులు తీశారు. ప్రధాన భూకంపం తర్వాత కూడా స్వల్పంగా భూ ప్రకంపనలు సంభవించాయి. వాటి తీవ్రత రిక్టర్ స్కేలుపై గరిష్టంగా 3.1గా రికార్డయినట్లు యుఎస్ జియాలాజికల్ సర్వే పేర్కొంది. భూకంప ప్రభావం సాక్రమెంటో సిటీ, ప్లేసర్, ఎల్ డొరాడో, సాన్ సొవాక్విన్, సొలానో, కొలుస, నెవడా, యోలో, రెనో వంటి ప్రాంతాల్లో కంపించినట్లు తెలిపింది. దీంతో స్థానికులు ఇళ్లల్లోకి వెళ్లడానికి భయపడ్డారు. చాలాసేపటి వరకు రోడ్ల మీదే కాలం గడిపారు.

## లక్షల్లో వ్యూస్ కోసం

# విమానం కూల్చివేస్తూ యూట్యూబర్ సెల్ఫీ

**కాలిఫోర్నియా, మే 12:** యూట్యూబ్‌లో మిలియన్లకొద్దీ వ్యూస్ ఉండాలన్న పిచ్చితో ఒక యువ యూట్యూబర్ తన సింగిల్ ఇంజన్ విమానాన్ని అడవుల్లో కూల్చివేసిన వైనం అధికారుల దృష్టికి వచ్చింది. అంతేకాకుండా చేతిలో సెల్ఫీస్టిక్, పారాచూట్‌డ్రెస్‌తో ఇంజన్‌డ్రైవింగ్‌సీటులోనే కనిపించిన యూట్యూబర్ ట్రెవర్‌జాకబ్ అమెరికా పౌరవిమానయాన నిబంధనలను ఉల్లంఘించాడని, ఆరోపణలు రుజువైతే గరిష్టంగా 20ఏళ్లపాటు జైలుశిక్షపడుతుందని అధికారులు వెల్లడించారు. తన విమానం కూలిపోతున్న విడియోను సుమారు 30 లక్షలమంది వీక్షించారని జాకబ్ విచారణలో అధికారులకుసైతం వెల్లడించిన వైనం చూసి దర్యాప్తుబృందం విస్తుపోయింది. అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ప్రైవేటు పైలట్ సర్టిఫికేట్‌ను రద్దుచేసింది.



29 ఏళ్ల ట్రెవర్‌జాకబ్ యూట్యూబర్‌గా చేస్తున్న సాహసాలు ఒక్కోసారి ప్రాణాపాయానికి దారితీసినా వెనుకాడటంలేదు. ఈ సింగిల్ ఇంజిన్ విమానం కూల్చివేస్తూ తీసుకున్న సెల్ఫీ 2న021 డిసెంబరు నాటిదని తేలింది. తన విమానాన్ని కాలిఫోర్నియాలోని లాస్‌పాడ్రేస్ నేషనల్ ఫారెస్టులో కూల్చివేసాడని తేలింది. ఈ విడియోకు నేను నావిమానాన్ని కూల్చేసా అన్న టైటిల్‌తో విడుదలచేసాడు. అయితే విచారణలో విమానంలో సాంకేతిక లోపాలున్నాయని అందువల్లనే కూలిపోయిందని చెప్పాడు. ముందు ప్రమాదవశాత్తు కూలిపోయిందనే భావించిన ఏవియేషన్ అధికారులు నిబంధనల ప్రకారం ముందు సాంకేతికలోపం ఏర్పడితే ఎయిర్‌కంట్రోల్ సిబ్బందిని సంప్రదించాలి, ఇంజన్ రీస్టార్ట్‌కు కృషిచేయాలని, గ్లైడింగ్ రేంజిలో మరికొన్ని సురక్షిత ప్రాంతాలున్నా అటవీప్రాంతంలోనే కూల్చివేసినట్లు తేల్చారు. విమానం కూలిపోయిన తర్వాత యూట్యూబర్ విమానశకలాలను కూడా అక్కడినుంచి తరలించినట్లు వైమానిక అధికారులు గుర్తించారు. యూట్యూబర్ తాను అనుభవజ్ఞుడైన పైలట్, స్కైడైవర్‌నని చెప్పాడు,. తన ఏకైక సింగిల్‌విమానాన్ని దక్షణ కాలిఫోర్నియాలోని లాంపాక్ ఎయిర్‌పోర్టునుంచి సియర్రా నెవాడా పర్వతాల్లోని మామ్మూత్ సరస్సులవేపు ఎప్పుడూ వెళ్లలేదన్నాడు. లాస్‌ఏంజెల్స్ కోర్టులో తన అభ్యర్థనలను దాఖలుచేయాలనినిర్ణయించాడు. అయితే నేరం రుజువైతే ఆతనికి 20 ఏళ్ల జైలుశిక్ష ఖాయం అని వైమానిక అధికారులు చెపుతున్నారు.

# మూడునెలలపాటు ఎయిర్‌ఇండియా పైలట్ లైసెన్సు రద్దు

**న్యూఢిల్లీ, మే 12:** పౌరవిమానయానశాఖ డైరెక్టర్‌జనరల్ ఎయిర్ ఇండియా పైలట్ లెసెన్సునుమూడునెలలపాటు సస్పెండ్‌చేసింది. కాక్‌పిట్‌లోకి మిత్రుల్ని అనుమతించినందుకు నిబంధనలు ఉల్లంఘించాడని లైసెన్సును సస్పెండ్‌చేసింది. గత ఫిబ్రవరి 27వ తేదీ ఢిల్లీ దుబాయి విమానంలో పైలట్ తన మిత్రడిని కాక్‌పిట్‌లోకి తీసుకెళ్లాడు. పైలట్ లైసెన్సు సస్పెండ్‌చేయడమేకాకుండా ఎయిర్‌ఇండియాకు సరైన చర్యలు తీసుకోనందుకుగాను 30 లక్షల జరిమానా విధించింది. పాలనాపరమైన చర్యలు తీసుకోవాలని కోప్యాసింజర్‌పైనా చర్యలు తీసుకోవాలని డిజిసిఎ ఆదేశించింది. అలాగే నిర్దిష్టకాలం పాటు ఆమె మేనేజిరియల్ విధులను కూడా సస్పెండ్‌చేయాలని ఆదేశించింది. ఢిల్లీ దుబాయిరూటులో ఎఐ915 విమ3ఆనంలో ఈసంఘటన జరిగింది. విమానం క్రూసిబ్బందిలో ఒకరినుంచి ఎయిర్ ఇండియా సిఇఒకు ఫిర్యాదుకూడా అందింది. అయితే ఇప్పటిఈరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఎయిర్‌ఇండియాకు సైతం జరిమానా విధించింది. చర్యలు తీసుకోవడంలో జాప్యంచేసినందుకుగాను డిజిసిఎకు ఫిర్యాదుచేసారు. దీనిపై స్పందించిన డిజిసిఎ వెంటనే చర్యలుచేపట్టింది.

# రూ.30 వేల ఉద్యోగిని.. రూ.30 లక్షల టివి


## 10 లగ్జరీ కార్లు, 100 పెంపుడు కుక్కలు

## ఒక్క రోజు తనిఖీల్లోనే రూ.7 కోట్ల ఆస్తులు బట్టబయలు

## మధ్యప్రదేశ్‌లో ఓ చిరు అధికారిణి అవినీతి చిట్టా

**భోపాల్, మే 12:** మధ్యప్రదేశ్‌లో ఓ ప్రభుత్వ అధికారిణి(ఒప్పంద ఉద్యోగిని) భారీ మొత్తంలో అవినీతికి పాల్పడినట్లు అవినీతి నిరోధకశాఖ అధికారులు గుర్తించారు. ప్రభుత్వశాఖలో చిరు ఉద్యోగిగా చేరిన ఆమె దశాబ్దకాలంలోనే కోట్లాది రూపాయలు అక్రమంగా కూడబెట్టింది. ఆమె ఇంట్లో 20 వాహనాలుండగా, వాటిలో 10వరకూ లగ్జరీ కార్లు. రూ.30 లక్షల విలువచేసే 98 అంగుళాల అత్యాధునిక టివి సెట్‌తోపాటు ఇతర ఆస్తులు, 100 వరకూ పెంపుడు కుక్కల్ని అధికారులు కనుగొన్నారు. ఒక్కరోజు తనిఖీల్లోనే దాదాపు రూ.7 కోట్ల విలువైన ఆస్తుల్ని గుర్తించారు. భోపాల్‌కు చెందిన హేమామీనా(36) మధ్యప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్‌లో 2011లో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగంలో చేరారు. ప్రస్తుతం ఆమె ఇన్‌ఛార్జ్ అసిస్టెంట్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. నెలకు రూ.30 వేల జీతం తీసుకునే మీనా..ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించారని అవినీతి నిరోధకశాఖకు 2020లో ఫిర్యాదు అందింది. ఈ క్రమంలోనే లోకాయుక్త స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగానికి చెందిన బృందం గురువారం సాధారణ దుస్తుల్లో మీనా ఇంటికి వెళ్లి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్కడికి చేరుకోగానే గేట్ దగ్గర అధికారులను వాచ్‌మెన్ తొలుత అడ్డుకోగా..సోలార్ ప్యానెల్స్ రిపేర్ చేసేందుకు వచ్చామని చెప్పి లోపలికి వెళ్లారు. ఇంట్లోకి వెళ్లగానే మీనాను తమ కస్టడీలోకి తీసుకొని తనిఖీలు ప్రారంభించారు. మీనాకు వచ్చే ఆదాయంకన్నా ఆమె ఆస్తుల విలువ 232 శాతం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. ఆమె తొలుత 20 వేల చదరపు అడుగుల వ్యవసాయ భూమిని ఆమె తండ్రి పేరుమీద కొనుగోలు చేశారు. ఆ తర్వాత ఆ స్థలంలో రూ.కోటితో లగ్జరీ విల్లాను నిర్మించారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చేపట్టే ప్రాజెక్టుల కోసం తీసుకొచ్చిన నిర్మాణ మెటీరియల్‌ను మీనా తన ఇంటి కోసం వినియోగించినట్లు అధికారులు గుర్తించారు. ఆమె ఇంట్లో 100 పెంపుడు కుక్కలు, 20కి పైగా మేలుజాతి పశువులు, అత్యంత ఖరీదైన ఆధునిక వ్యవసాయ పరికరాలువంటి వాటిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కుక్కలకు రొట్టెలు తయారు చేయడానికి ఓ రోటీ మిషన్ ఆమె ఇంట్లో ఉంది. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్‌కు చెందిన విలువైన పరికరాలను ఆమె ఇంట్లో గుర్తించారు. రైసెన్, విదిశ జిల్లాల్లోనూ ఆమెకు వ్యవసాయ భూములు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆమె ఆస్తులపై తనిఖీలు ఇంకా కొనసాగుతాయని వారు పేర్కొన్నారు.

# ది కేరళ స్టోరీ ప్రదర్శన నిలిపివేతపై బెంగాల్, తమిళనాడు ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు




**న్యూఢిల్లీ, మే 12:** ది కేరళ స్టోరీ సినిమా ప్రదర్శనను నిలిపివేసిన విషయంలో సుప్రీంకోర్టు పశ్చిమబెంగాల్‌తోపాటు తమిళనాడు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. బెంగాల్‌లో ఈ సినిమాపై అక్కడి టిఎంసి ప్రభుత్వం నిషేధం విధించింది. కాగా, తమిళనాడులో మాత్రం అక్కడి స్టాలిన్(డిఎంకె) ప్రభుత్వం ఈ సినిమాపై నిషేధం విధించలేదు. కానీ, శాంతిభద్రతల సమస్య తలెత్తే ప్రమాదమున్నదని భావించిన అక్కడి థియేటర్ యజమానులు ఈ సినిమాను ప్రదర్శించొద్దని నిర్ణయించారు. దాంతో, ఈ సినిమా నిర్మాతలు ఈ రెండు రాష్ట్రాల్లో తమ సినిమా ప్రదర్శనపై ఉన్న ఆంక్షల్ని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. ఈ సినిమా దేశవ్యాప్తంగా ప్రదర్శితమవుతోంది. అలాంటపుడు మీ ప్రభుత్వం దీనిని ఎందుకు నిషేధించింది..? దాని వెనుక ఉన్న హేతుబద్ధత ఏమిటి..? అని బెంగాల్ ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. తదుపరి విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది. ఈ నెల 16 వరకల్లా ఆ రెండు ప్రభుత్వాలు తమ స్పందన తెలియజేయాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

# ప్రపంచదేశాల్లో 68.82 కోట్లకు పెరిగిన బాధితులు

## 68.73 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 12:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ సుడులు తిరుగుతూనే ఉంది. చిన్నచిన్నదేశాలు ఈవైరస్ తాకిడికి ఆందోళన చెందుతున్నాయి. శుక్రవారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 68.82 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.73 లక్షలమందిచనిపోయారు. మరో 39,052 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లమందికికరోనా సోకి వారిలో 20.56 లక్షలమందిచనిపోయారు. మరో 6329 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.50 కోట్లకుపైగా ఉంటే మరో 20.31 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా సోకివారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6310 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.21 కోట్లకపైగా నమోదుకాగా మరో 25.50 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.70కోట్లమందికికరోనాసోకి వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,651 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమందిపరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,17,489 మందిపరిస్థితి మరింత ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకు పైగాబాధితులుంటే వారిలో 2,58,750 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,78,194 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 27,611 మందిచనిపోయారు. రికవరీలు 1.41 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,722 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది.

# మోడీ మన్ కీ బాత్ వినలేదని 36 మంది నర్సింగ్ స్టూడెంట్లపై చర్యలు


**ఛండీగఢ్, మే 12:** ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ వందో ఎపిసోడ్ వినలేదని కాబోయే నర్సులపై కాలేజ్ మేనేజ్‌మెంట్ చర్యలు తీసుకుంది హాస్టల్‌లో ఉంటున్న సదరు విద్యార్థులు వారం పాటు బయటకు వెళ్లేందుకు వీల్లేదంటూ ఆదేశాలు జారీచేసింది. పదే పదే చెప్పినా, మన్ కీ బాత్ వినకుంటు చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా సదరు విద్యార్థులు వినలేదని ఆరోపించింది. దీంతో చర్యలు తీసుకోక తప్పట్లేదని 36 మంది నర్సింగ్ స్టూడెంట్లకు నోటీసులు పంపించింది. ఛండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ ఈ చర్యలు తీసుకుంది. ఏప్రిల్ 30న ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమం వినేందుకు మెడికల్ కాలేజీ ఏర్పాట్లు చేసింది. విద్యార్థులంతా తప్పకుండా ఈ కార్యక్రమం వినాలని ఆదేశించింది. కాలేజ్ సెమినార్ హాలులో ఏర్పాట్లు చేశామని, తప్పకుండా హాజరుకావాలని పదే పదే సూచించింది. హాజరుకాని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించింది. మేనేజ్‌మెంట్ ఆదేశాల మేరకు కాలేజ్ హాస్టల్‌లోనూ వార్డెన్ స్టూడెంట్లకు తెలిపారు. అయినప్పటికీ, నర్సింగ్ స్టూడెంట్లు 36 మంది మన్ కీ బాత్ వినే కార్యక్రమానికి డుమ్మా కొట్టారు. దీంతో తాజాగా వారిపై చర్యలు తీసుకుంటూ కాలేజ్ మేనేజ్‌మెంట్ నోటీసులు పంపించింది. వారం పాటు కాలేజ్ హాస్టల్ నుంచి బయటకు వెళ్లేందుకు అనుమతి లేదని అందులో పేర్కొంది. మరోపక్క మెడికల్ కాలేజ్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎంపీ మహువా




మొయిత్రా ఈ ఘటనపై స్పందిస్తూ, మోడి మన్ కి బాత్‌ను తాను కూడా ఎప్పుడూ వినలేదని, మరి తనపైనా చర్యలు తీసుకుంటారా? అని ప్రశ్నించారు.
తాను కూడా తన ఇంట్లో నుంచి వారం పాటు బయటకు వెళ్లకుండా నిషేధిస్తారా? అని ఆలోచిస్తుంటే భయమేస్తోందని వ్యంగ్యంగా ట్వీట్ చేశారు.
ఛండీగఢ్ మెడికల్ కాలేజీ తీరుపై సోషల్ మీడియాలోనూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# సుడులు తిరుగుతున్న మోఖా తుఫాన్ చిత్రీకరించిన ఇన్ శాట్ ఉపగ్రహం

**న్యూఢిల్లీ, మే 12:** బంగాళాఖాతంలో ఏర్పడిన మోఖా తుఫాన్ మరింత బలపడి శుక్రవారం ఉదయం అతి తీవ్ర తుఫాన్‌గా మారింది. మధ్య ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న మోఖా తుఫాన్



ఉత్తర దిశగా గంటకు 13 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. కాగా మోఖా తుఫాన్‌ను అంతరిక్షం నుంచి భారత వాతావరణ ఉపగ్రహం ఇన్ శాట్-3 డిఆర్ చిత్రీకరించింది. వందల కిలోమీటర్ల దూరం నుంచి గాలులను, మేఘాలను బలంగా ఆకర్షిస్తూ, సుడులు తిరుగుతున్న మోఖా తుఫాన్ వలయాన్ని ఇన్ శాట్ ఉపగ్రహంలోని అత్యాధునిక కెమెరాలు బంధించాయి. ఇందులో సైక్లోన్‌ఐ స్పష్టంగా ఏర్పడిన వైనం వెల్లడవుతోంది. ఇక మోఖా తుఫాన్‌పై భారత వాతావరణ సంస్థ (ఐఎండి) తాజా బులెటిన్ విడుదల చేసింది. పోర్టుబ్లెయిర్‌కు పశ్చిమ వాయవ్య దిశగా 530 కిలోమీటర్ల దూరంలోనూ, బంగ్లాదేశ్‌లోని కాక్స్ బజార్‌కు దక్షిణ నైరుతి దిశగా 950 కిలోమీటర్ల దూరంలోనూ, మయన్మార్‌లోని సిట్వే తీరానికి దక్షిణ నైరుతి దిశగా 870 కిలోమీటర్ల దూరంలోనూ కేంద్రీకృతమై ఉంది. ఇది మరింత బలపడి ఉత్తర ఈశాన్య దిశగా పయనిస్తుందని, మే 14 మధ్యాహ్నం నాటికి కాక్స్ బజార్ (బంగ్లాదేశ్), క్యాక్ ప్యు (మయాన్మార్) మధ్య తీరం దాటనుందని ఐఎండి అంచనా వేసింది. దీని ప్రభావంతో ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు, ఎపి, తెలంగాణ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మోఖా తీరం చేరితే బంగ్లాదేశ్, మయన్మార్‌లో విలయం తప్పదని వాతావరణ నిపుణులు భావిస్తున్నారు. భూభాగంపైకి చేరే సమయానికి మోఖా తీవ్ర తుఫాన్‌గానే ఉంటుందని, గంటకు 75 కిలోమీటర్ల వేగంతో వీచే గాలులకు, కుంభవృష్టి వర్షాలకు పేద దేశాలైన బంగ్లాదేశ్, మయన్మార్ అల్లకల్లోలం అవుతాయని అంచనా వేస్తున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1575, మృతులు 12

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,78,179

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1575 కేసులు నమోదయ్యాయి. మృతి 12 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,78,179కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,28, 417మంది కోలుకోగా 18 ,009మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,753చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,096కి చేరగా,80,18,345మంది వరకు కోలుకున్నారు.1,48,541మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,02,618కి చేరింది.అందులో 68,25,613మంది కోలుకున్నారు. 71,890 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,604కి చేరింది.అందులో 40,46,794మంది కోలుకున్నారు. 40,353 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,10,177కి చేరింది. అందులో 35,71,463మంది కోలుకున్నారు. 38, 075మంది మరణించారు.

# కోర్టు ఆదేశాలను కేంద్రం ధిక్కరిస్తోంది: సుప్రీంకు కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, మే 12:** కేంద్రం కోర్టు ధిక్కరణకు పాల్పడుతోందంటూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తీర్పు ప్రకారం తాను తీసుకుంటోన్న చర్యలకు అడ్డుతగులుతోందని, ఢిల్లీ ప్రభుత్వ సేవల విభాగం కార్యదర్శి ఆశీషన మోరె బదలీని అమలు చేయడం లేదంటూ తన పిటిషన్‌లో ఆరోపించారు. ఐఎఎస్‌లు సహా ఇతర అధికారుల బదలీలు, నియామకాలపై ఢిల్లీ ప్రభుత్వానికే నియంత్రణ ఉంటుందని గురువారం సుప్రీం తీర్పు వెలువరించిన విషయం విదితమే. దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి చర్యలు ప్రారంభించారు. అభివృద్ధికి ఆటంకం కలిగించే అధికారుల భరతం పడతానని హెచ్చరించిన ఆయన, ఆశీష్‌ను విధుల నుంచి తప్పించారు. ఇదే ప్రస్తుత వివాదానికి కారణమైంది. ఈ విషయాన్ని ఢిల్లీ ప్రభుత్వం తరపున ఏఎమ్ సింఘ్వీ సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. మేం ఎవరిని బదలీ చేయమని వారు చెబుతున్నారు. కోర్టు తీర్పు ప్రకారం నేను ధిక్కరణ పిటిషన్ వేయొచ్చే. కానీ దానికి సమయం పడుతుంది. అందుకే మీరు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను అని సింఘ్వీ కోర్టుకు వెల్లడించారు. వచ్చే వారం దీనిపై వాదనలు వినేందుకు ప్రధాన న్యాయమూర్తి అంగీకరించారు. అందుకే ఓ బెంచ్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడగానే ఆప్ ప్రభుత్వం ఆశీష్ మోరెను బదలీ చేసి, ఆయన స్థానంలో ఢిల్లీ జల్ బోర్డు మాజీ సిఇం ఎ.కె.సింగ్‌ను నియమించింది.

# అవసరమైతే మళ్లీ సుప్రీంకు వెళ్తా: ఉద్ధవ్



**ముంబై, మే 12:** శివసేన వర్సెస్ శివసేన వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సిఎం ఏక్ నాథ్ షిండే, బిజెపికి మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే సవాలు విసిరారు. ఎన్నికలకు వెళ్దాం రమ్మంటూ ఛాలెంజ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికలకు వెళ్దాం రండి. ప్రజలే అంతిమ నిర్ణయం తీసుకుంటారు. నేను రాజీనామా ఇచ్చినట్టే, నైతిక బాధ్యత వహించి సిఎం కూడా రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. గత యేడాది తిరుగుబాటు చేసి, తన ప్రభుత్వం పడిపోవడానికి కారణమైన శివసేన ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీనిపై నిర్ణీత సమయంలోగా తగిన నిర్ణయం తీసుకోకుంటే మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం స్పీకర్ విదేశాల్లో ఉన్నారు. ఆయన తిరిగి రాగానే ఎమ్మెల్యేపై అనర్హత వేటుపై నిర్ణయం తీసుకోవాలి అని ఉద్ధవ్ డిమాండ్ చేశారు. దేశంలో నిస్సిగ్గు వ్యవహారాలు జరుగుతన్నాయని, వాటిని ఆపాలని ప్రధాన మంత్రితని కోరుతున్నా. మహారాష్ట్ర పేరు ప్రతిష్టలను దిగజార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇలాంటివి జరగడానికి వీల్లేదు అని అన్నారు. గతేడాది మహారాష్ట్రలో రాజకీయ సంక్షోభం సమయంలో మాజీ గవర్నర్ భగత్ సింగ్ కోష్యారీ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టిన విషయం విదితమే. ఈ నేథప్యంలో కోష్యారీపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఉద్ధవ్ డిమాండ్ చేశారు. ఒకరిపై చర్యలు తీసుకుంటే, ఇంకెవరూ ఇలాంటి చట్టవిరుద్ధమైన పనులు చేయరని అన్నారు.

# ఎన్‌ఆర్‌ఐ అకాడమీపై ఇడి నజర్ - రూ.306 కోట్ల ఆస్తుల జప్తు

**న్యూఢిల్లీ, మే 12:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక వైద్యకళాశాల పాలకవర్గ ప్రతినిదుల కార్యాలయంకు చెందిన 307 కోట్లరూపాయల ఆస్తులను ఇడి జప్తుచేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిదిలో కేసులునమోదుచేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఈ ఆస్తులను జప్తుచేసినట్లుప్రకటించారు. కొవిడ్‌రోగులనుంచిమాత్రమేకాకుండా కళాశాలల్లోప్రవేశం పొందగోరే విద్యార్థులనుంచి కూడా భారీ మొత్తాలువసూలుచేసి వాటిని మొత్తం ఇతర ఖాతాలకు బదలాయిస్తున్నట్లు ఇడి ఆరోపించింది. గుంటూరుజిల్లాలోని ఎన్ఆరః అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సంస్థకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్‌లు నిమ్మగడ్డ ఉపేంద్రనాద్, మణి అక్కినేని అనే వారిపైనా చర్యలు తీసుకుంటున్నట్లుప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని 15.61 కోట్ల బ్యాంకు ఖాతాల నగదును కూడా స్తంభింపచేసినట్లు ఇడి వివరించింది. భూములు,భవనాలు ఈ సంస్థకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లలోకూడా ఉన్నాయని ఇడి వివరించింది. మొత్తం జప్తుచేసిన ఆస్తుల విలువ మనీలాండరింగ్ నిరోధకచట్టం కింద మదింపుచేస్తే రూ.307.61 కోట్లవరకూ ఉన్నట్లు ఇడి ప్రకటించింది. ఎన్‌ఆర్‌ఐఅకాడమి అధికారులు, సభ్యులు అక్రమపద్దతుల్లో సొసైటీ భారీ మొత్తాలను వారి వ్యక్తిగతలబ్ధికోసం మళ్లించారని ఆరోపించింది. కొవిడ్‌రోగులకు భారీ మొత్తాలు ఛార్జిచేసారని, ప్రభుత్వం సిఫారసుచేసిన రేట్లకు రెట్టింపు వసూలుచేసినట్లు ఇడి ఆరోపించింది. అయితే వీటిని ఎక్కడా రికార్డుల్లోచూపించలేదని, అలాగే ఎంబిబిఎస్, పిజి విద్యార్థులనుంచి మేనేజ్‌మెంట్ కోటా కింద భారీ మొత్తం నగదు వసూలుచేసారని ఇడి వెల్లడించింది. విద్యార్థులనుంచి విదేశీ కరెన్సీ రూపంలో ఫీజులు వసూలుచేసిందని, అమెరికాలో వారికున్న కొన్ని సొసైటీలకు ఈ ఫీజులు చెల్లించినట్లు విదేశీ కరెన్సీని చూపించిందన్నారు. ఒక ప్రైవేటు లిమిటెడ్‌కంపెనీని స్థాపించారని, ప్రభుత్వపరిధిలోని ఎపిఎంఎస్‌ఐడిసినుంచి అనుచిత లబ్దినిపొందారని, కొన్ని ప్రాజెక్టులను సాకుగా చూపి నిధులను డిపాజిట్‌చేసారని బ్యాంకు ఖాతాలకు బదులుగా ప్రైవేట్ లిమిటెడ్‌కంపెనీ ఖాతాలకు మళ్లించినట్లు ఇడి ఆరోపించింది. ఈ నిధులు సంస్థ అనుబంధ విభాగాలకుసైతం పన్నులు చెల్లించామన్న సాకుతో బదలాయించిందని, నిర్మాణరంగ కార్యకలాపాలకు బదిలీచేసిందని ఇడి వెల్లడించింది. సొసైటీ, సభ్యులపేరున మనీలాండరింగ్ కేసు నమోదుచేసామని, కేసుల ఆధారంగా ఇడి మనీలాండరింగ్‌కేసులు నమోదుచేసినట్లు తెలిపారు.

# లడ్డూ నాణ్యతను మెరుగుపరచండి

## మహాఅంగప్రదక్షిణకు రాత్రివేళ పుష్కరిణి తెరవండి

## అలిపిరి నడకమార్గంలో గోవిందనామాలు రాయించండి

### 'డయల్ యువర్ ఇఒ'కు భక్తుల సూచనలు

**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూప్రసాదం నాణ్యతను మెరుగుపరచాలని, అన్నప్రసాదంలో బియ్యం నాణ్యత సరిగాలేదని కాకినాడ నుంచి వెంకట్ ఫిర్యాదు చేశారు. లడ్డూ పరిమాణంలో కూడా తక్కువగా వుందన్నారు. ఈ విషయంపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ లడ్డూప్రసాద నాణ్యతకు ముడి సరుకులను టెండర్ ద్వారా కొనుగోలు చేస్తున్నామన్నారు. మరింత నాణ్యంగా ఉండేలా పోటు సిబ్బందికి సూచనలు చేస్తామన్నారు. అన్నదానంలో నాణ్యమైన బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. మహా అంగప్రదక్షిణ చేయడానికి ఇబ్బందిగావుందని రాత్రివేళ పుష్కరిణిని మూసి వేస్తున్నారు. తిరుమలనంబి ఆలయం వద్ద గేటువేస్తున్నారని చెన్నైకి చెందిన అశోక్ తెలిపారు. ఈ గేట్లను తెరిస్తే భక్తుల సులభంగా మహాఅంగప్రదక్షిణ చేయడానికి వీలవుతుందన్నారు. ఈ ప్రశ్నకు సమాధానంగా ఇఒ మాట్లాడుతూ మహాఅంగప్రదక్షిణ చేసేభక్తులకు స్నానానికి ఇబ్బందిలేకుండా రాత్రివేళ పుష్కరిణిని తెరిచి ఉంచుతామని, తిరుమల నంబి ఆలయం వద్ద గేటు లేకుండా చూస్తామన్నారు. 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం శుక్రవారం ఉదయం అన్నమయ్యభవనంలో జరిగింది. 32 మంది భక్తులు పలుప్రాంతాలనుంచి ఫోన్‌చేసి తమ సూచనలు,సలహాలు, ఫిర్యాదులు తెలియజేశారు. తిరుమలలో పలు ప్రాంతాల్లో మరుగుదొడ్ల శుభ్రంగా లేవని, నందకంలో కల్యాణకట్టవద్ద శుభ్రతలేదని తిరుపతినుంచి వేణు, హైదరాబాద్‌నుంచి లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ ప్రశ్నకు సమాధానంగా ఇఒ ధర్మారెడ్డి పారిశుద్య కార్మికులు విధులు బహిష్కరించడంతో సమస్య తలెత్తింది. వెంటనే ప్రత్యామ్నాయ సిబ్బందిని ఏర్పాటుచేసి చక్కగా పారిశుధ్యాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తిరుమలలో గదులు బుక్‌చేసుకున్నామని, గదులు ఖాళీచేసినా రీఫండ్ రావడంలేదని నంద్యాలనుంచి సరోజ, విజయవాడకు చెందిన విజయలక్ష్మి, తూర్పుగోదావరి నుంచి వెంకటరమణ ఫిర్యాదు చేశారు. ఇఒ స్పందిస్తూ గదుల కాషన్ డిపాజిట్ రీఫండ్‌కు సంబంధించి ఇటీవల



సమీక్ష నిర్వహించామని, టిటిడి వద్ద ఎలాంటి పెండింగ్ లేదని, మరోసారి బ్యాంకులను సంప్రదించి రీఫండ్ అయ్యేలా చూస్తామన్నారు. చిలకలూరిపేటకు చెందిన శ్రీనివాస్ మాట్లాడుతూ కల్యాణోత్సవానికి పిల్లలను అను మతినివ్వడంలేదని కోరారు. దీనిపై సమాధానంగా తిరు మలేశుని ఆలయంలో స్థలం తక్కువగా ఉన్న కారణంగా ఎక్కువమందిని అనుమతించే అవకాశం లేదు.12 ఏళ్ళలోపు వారిని కల్యాణోత్సవానికి తల్లిదండ్రులతో అను మతినిస్తామన్నారు. బళ్ళారి నుంచి వీరేశ్ మాట్లాడుతూ గదుల వద్ద టిటిడి సిబ్బంది, పారిశుధ్యసిబ్బంది డబ్బులు అడుగుతున్నారని ఫిర్యాదు చేశాడు. స్పందించిన ఇఒ ధర్మారెడ్డి భక్తుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్న టిటిడి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పారిశుధ్య సిబ్బందికి కూడా భక్తులు డబ్బులు ఇవ్వకండి అన్నారు. బాపట్లకు చెందిన వంశీ మాట్లాడుతూ అలిపిరి కాలినడక మార్గంలో స్తంభాలకు గోవింద నామాలు ఉండేవని, తిరిగి రాయాలని కోరారు.

ఈ ప్రశ్నకు ఇఒ సమాధానంగా అలిపిరి కాలినడక మార్గం పునర్నిర్మాణంలో, స్తంభాలకు గోవింద నామా లు రాయిస్తామన్నారు. ప్రకాశంనుండి గుప్త మాట్లాడుతూ ధర్మప్రచారం చేసేందుకు ప్రతి మండలంలో ఒక సేవా కేంద్రం పెట్టాలని కోరారు.

దీనిపై ఇఒ సమాధానంగా హిందూ ధర్మప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కర్నూలునుంచి శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తుల రద్దీ లేకున్నా ఎక్కువ దూరం క్యూలైన్‌లలో నడపిస్తున్నారని అన్నారు. దీనికి సమాధానంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ భక్తుల రద్దీని బట్టి భక్తులు క్యూలైన్‌లోకి ప్రవేశించే మార్గాలను మారుస్తూ ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహ కిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు భాస్కర్, శెల్వం, ఐటి విభాగాధిపతి సందీప్‌రెడ్డి, పిఆర్ఒడాక్టర్ తలారి రవి, ఏపిఆర్ఒ నీలిమ,ఆరోగ్యఅధికారిణిడాక్టర్ శ్రీదేవితదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అవసరాలకు పెట్టిన పార్టీనే

### జనసేన: మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత చంద్రబాబు అవసరాలకు పెట్టిన టెంట్ హౌస్ పార్టీనే పవన్ కల్యాణ్ జనసేన అని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య ఎద్దేవా చేశారు.పవన్ రాజకీయాల కోసం కాకుండా చంద్రబాబు కోసమేపార్టీ నడుపుతున్నా డన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో తన పార్టీకి బలం లేదన్న విషయం పవన్‌కు ఇప్పుడు గుర్తుకొచ్చిందా? అని ప్రశ్నించారు. పార్టీ పెట్టిన సమయంలోనే బలంలేదని పవన్‌కు తెలుసునన్నారు.అప్పుడు బలంలేదు కాబట్టి పోటీ చేయలేదని పవన్ చెప్పాడన్నారు. మరి 2019లో ఎందుకు పోటీ చేసాడన్నారు.ఎందుకంటే 2019లో చంద్రబాబుకు ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉండటంతో ఆ ఓట్లు జగన్‌కు పడకుండా చీల్చడానికి జనసేన పోటీచేసిందన్నారు. ఓట్ల కోసం రాజకీయాలు చేయడం పవన్‌కే చెల్లిందన్నారు. ఒకప్పుడు రూ.100కోట్లు వదులుకుని రాజకీయాలు చేసానని చెప్పుకున్నాడన్నారు. మరిఇప్పుడు చంద్రబాబుకు ఎప్పుడు అవసరమైతే అప్పుడు బయటకు వస్తున్నాడన్నారు. ఏదో వాహనం అంటూ హడావిడి చేసి ఇప్పుడు ముందస్తు ఎన్నికలు వస్తే బయటకు తీస్తానంటున్నాడన్నారు. నా బాధ అంతా ఒక్కటే, పవన్ నమ్ముకుని సాఫ్ట్‌వేర్ జాబ్స్ సైతం వదులుకుని, పవన్‌ను సీఎం చేస్తామంటూ కంకణం కట్టుకుని కొందరుఊరూరా తిరుగుతున్నారన్నారు.వాళ్ళు తమ త్యాగాలను మానుకుని తల్లిదండ్రుల ఆశలు నేరవేర్చాలన్నారు.పవన్ కల్యాణ్‌కు తనను నమ్ముకుని వచ్చిన వారి గోడు అవసరంలేదన్నారు.తన పార్టీని నడిపిస్తున్న క్యాడర్‌ను వదిలి చంద్రబాబు నడిపినట్లు నడావలన్నదే అతని ఆశ అన్నారు.పవన్ వచ్చే ఎన్నికలు అనుహ్యాంగా గుణపాఠం చెబుతాయన్నారు.వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పటిష్టంగా ఉందన్నారు. తమనేత జగన్ నేతృత్వంలో ప్రజాబలంతో తాము అధికారంలోకి వస్తామన్నారు. ఎందరితో పొత్తులు పెట్టుని పవన్ వచ్చిన సీఎం జగన్‌ను ఏమీ చేయలేరన్నారు.

## కర్ణాటకలో మ్యాజిక్ ఫిగర్‌కంటే ఎక్కువ స్థానాల్లో విజయం

### కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి

**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** కర్ణాటకలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి మ్యాజిక్‌ఫిగర్‌కంటే ఎక్కువ స్థానాల్లో విజయం సాధించబోతున్నామని కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి అన్నారు. మొదటిసారి పూర్తిస్థాయి మెజార్టీని సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయబోతున్నామన్నారు. ఎగ్జిట్‌ఫోల్స్ అంచనాలు తప్పేలా కర్నాటక ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్‌లో వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాజశ్యామల యాగంలో అందరూ పాల్గొనాలి

### మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్



**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడలో నిర్వహిస్తున్న రాజశ్యామల యాగంలో అందరూ పాల్గొనాలని, ఆలయాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పనపైనే దేవాదాయశాఖ దృష్టిసారిస్తుందని మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తెలిపారు. విజయవాడలో నిర్వహిస్తున్న రాజశ్యామల యాగంలో ప్రజలు కూడా పాల్గొని రాష్ట్రం అభివృద్ధిని కాంక్షించాలన్నారు. దేవాదాయశాఖకు సుబ్రమణ్యస్వామి వ్యాఖ్యలు తనకు తెలియదన్నారు. శుక్రవారం ఉదయం మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తిరుమలకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.



## లక్ష్మీనరసింహస్వామి ఆలయ మహా సంప్రోక్షణం ప్రారంభం

**తిరుమల, మే 12ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాలు వైదికంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం పుణ్యాహవచనం, పంచగవ్యప్రాసన,వాస్తు హోమం, అకల్మషప్రాయశ్చిత్తహోమం, రక్షాబంధనం చేపట్టారు. సాయంత్రం అగ్నిప్రతిష్ట, కుంభస్థాపన, కుంభారాధన, విశేషహోమం నిర్వహించారు. సూర్యకుమార్ అచార్యులు కంకణ భట్టారుగా వ్యవహరించారు. మే 14న ఉదయం 9గంటల నుంచి 10గంటల మధ్య మిధున లగ్నంలో మహాసంప్రోక్షణ నిర్వహిస్తారు. భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. తొలిరోజు కార్యక్రమంలో తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు,టిటిడి వైఖానస ఆగమ సలహాదారుడు మోహనరంగాచార్యులు, టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్ కుమార్, డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు,ఎఇఒ పార్థసారధి,సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

## రంపచోడవరం శ్రీవారి ఆలయంలో 17నుంచి మహాసంప్రోక్షణ

**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతం రంపచోడవరంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 17వ తేదీ నుంచి 22వరకు మహాసంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తారు జమ్మూలోని మజీన్ గ్రామంలో నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ మహాసంప్రోక్షణ జూన్ 8న నిర్వహిస్తున్నామన్నారు. త్వరలో అహమ్మదాబాద్, రాయ్‌పూర్‌లలో ఆలయాల నిర్మాణానికి చేపడుతున్నారు. ముంబైలో కూడా త్వరలో టిటిడి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేపడుతున్నారు. డయల్ యువర్ ఇఒ కార్యక్రమం అనంతరం పలు అంశాలను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వివరించారు. ఏప్రిల్‌నెలలో 20.95 లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. 114.12కోట్ల రూపాయలు వెంకన్న హుండీకి లభించింది. 1.01కోట్లు లడ్డూలు విక్రయాలు జరిగాయి.

## జనబాహుళ్యంలోనికి అర్థతాత్పర్యాలతో అన్నమయ్య సంకీర్తనలు

### అన్నమయ్యసంకీర్తన లహరి గ్రంధం-2 ఆవిష్కరణ



**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** పదకవితాపితామహుడు తాళ్ళపాక అన్నమాచార్య కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిపై రచించిన 14వేల సంకీర్తనల్లో కొన్ని సంకీర్తనలను అర్థతాత్పర్యాలతో ప్రజలందరికీ చేరువచేసేందుకు టిటిడి కృషి చేస్తోందని టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి తెలిపారు. తాళ్ళపాక అన్నమాచార్యుల 615వ జయంతిని పురస్కరించుకుని తిరుమల అన్నమయ్యభవనంలో "అన్నమయ్యసంకీర్తనలహరి గ్రంధం-2" ఆవిష్కరణ జరిగింది. తాళ్ళపాక అన్నమయ్య తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిపై 32వేలకు పైగా సంకీర్తనలు రచించినట్లు తెలిపారు.సంకీర్తనలలో ప్రతి సంకీర్తనకు అర్థతాత్పర్యాలు, ఆ సంకీర్తన ఏ సందర్భంలో రాశారు, మూలం ఏమిటనే విశేష అంశాలు తెలిసేలా గాయకులు,రచయితలు రచించారన్నారు. 1922 నుంచి 2022వరకు దాదాపు వందసంవత్సరాల తరువాత స్వామివారి అనుగ్రహంతో అన్నమయ్య రచించిన సంకీర్తనలకు అర్థతాత్పర్యాలతో భక్తుల ముందుకు తీసుకువచ్చే అవకాశం కలిగిందన్నారు. 16మంది నిష్ణాతులైన ప్రముఖ పండితులు అన్నమయ్య సంకీర్తనలకు అర్థతాత్పర్యాలు, విశేష అర్థాలను సమకూర్చారని ఇఒ ధర్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ విభీషణశర్మ, టిటిడి ఆస్థాన విద్వాంసుడు గరిమెళ్ళ బాలకృష్ణప్రసాద్, పండితులు సర్వోత్తమరావు,శ్యామలానందప్రసాద్, పేరం నాయుడు, ఆచార్య రామకృష్ణ, గ్రంధ రచనకు ఆర్థిక సహకారం అందించిన గ్రంధి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో అత్యాధునిక భద్రతావ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళికలు

### ఆనందనిలయం వీడియోచిత్రీకరణ ఖమ్మం వాసి రాహుల్‌రెడ్డి

**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలపుణ్యక్షేత్రంలో అత్యాధునిక భద్రత వ్యవస్థ ఏర్పాటుచేసే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అడుగులేస్తోందని ,అందుకు తగ్గట్లు త్వరలోనే అత్యాధునిక తనిఖీ పరికరాన్ని ఏర్పాటుచేయనున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. భద్రత సిబ్బంది నిర్లక్ష్యం వల్లే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లోనుంచి సర్వదర్శనమ్ భక్తుడు సెల్‌ఫోన్‌ను తీసుకుని ఆలయంలోనికి ప్రవేశించాడని గుర్తించామన్నారు.ఈ సెల్‌ఫోన్‌తో ఆలయం ప్రాంగణంలోపల ఆనందనిలయం పరిసరాలు, విమాన వేంకటేశ్వరస్వామి వరకు వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో ప్రసారం చేశారన్నారు. తదుపరి విచారణలో భక్తుడు ఖమ్మంకు చెందిన రాహుల్‌రెడ్డిగా గుర్తించి అరెస్టు చేశామన్నారు. భక్తుడు తనకుతానే అన్నీ తెలుసుకుని సెల్‌ఫోన్‌తో ప్రవేశించి ఈ వీడియో తీశాడన్నారు. ఆలయంలోపల గంటకు 5,500మందికి దర్శనం చేయించి పంపాలి కావున రద్దీ వేళ భక్తులను



తనిఖీలు చేయడం వల్ల సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించిందన్నారు. అయితే ఆలయంలో దర్శనాలకు, వైకుంఠమ్‌లో తనిఖీలకు పొంతన ఏమిటనేది టిటిడిఅధికారుల వ్యాఖ్యల్లో పొంతనలేదు. అంతేగాక ఆ భక్తుడు ఆలయం లోపల గర్భగుడి కూడా చిత్రీకరించాడనే అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. కాగా ఈ భద్రత వైఫల్యానికి కారణమైన సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. త్వరలో అత్యాధునిక పరికరాలు, స్కానింగ్ మిషన్లు, అదనపు భద్రత సిబ్బందిని నియమించనున్నట్లు ఇఒ ధర్మారెడ్డి తెలిపారు.

## జర్నలిస్టుల కోసం హెల్త్‌క్యాంపు



తుమ్మా విజయకుమార్ రెడ్డి

**విజయవాడ,మే12 ,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా అహర్నిశలు శ్రమించి,విధులు నిర్వహించే జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచు కొనే సదుద్దేశ్యంతో వైద్య ఆరోగ్య శాఖ సమాచార పౌర సంబంధాల శాఖల సంయుక్త సౌజన్యంతో అక్రిడేటెడ్ జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు మే 13,14 తేదీల్లో రెండు రోజుల పాటు హెల్త్ క్యాంపు నిర్వహించి, ఉచితంగా వైద్య సేవలందించనున్నామని రాష్ట్రసమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శిబిరం గురించి సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేనుగోపాల కృష్ణ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని,ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు,ఆరోగ్యశ్రీ సిఈఓ హరిందర్ ప్రసాద్‌లతో తాను కూడ పాల్గొని పలుమార్లు సమీక్షలను నిర్వహించిన అనంతరం రెండురోజుల పాటు మెడికల్ క్యాంపును నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అక్రిడేటెట్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య సేవలందించేందుకు ప్రముఖ ఆస్పత్రులకు చెందిన అనుభవజ్ఞులైన వైద్యబృందంచే విజయవాడలోని లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో రెండురోజుల పాటు హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. హెల్త్ క్యాంపులో సేవలు పొందాలనుకునే అక్రిడేటెట్ జర్నలిస్టులు తమ వివరాలతో పాటు కుటుంబ సభ్యుల వివరాలను పొందుపరుస్తూ ఈ నెల 10వ తేదీ లోగా హెచ్‌టిడిపిఎస్// ఎఫ్ఓఆర్ఎస్ఎస్.జిఎస్ఇ/యుఇకెడిఎక్స్ 4ఎఫ్‌జెడ్‌జి7 వైయుజి బిఎన్ఎస్ 7లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. వైద్యసేవల కోసం అక్రిడేటెడ్ జర్నలిస్టులు తమతో పాటు కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.మే 10వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.ప్రముఖ ఆస్పత్రులకు చెం దిన వైద్య బృందంచే వైద్యసేవలు అందిస్తారు.ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో 17రకాల వైద్యపరీక్షలు ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు చేస్తారు. క్యాంపుకు వచ్చే కొత్తగా అక్రిడేటేషన్ పొందిన జర్నలిస్టుల కోసం, క్యాంపులోనే హెల్త్ కార్డులిచ్చేలా డెస్క్ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.

## బొల్లినేనితో మేకపాటి మంతనాలు



బొల్లినేని వెంకట రామారావుతో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి

**కలిగిరి(నెల్లూరు), మే12, ప్రభాతవార్త:** ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఉదయగిరి ఇన్‌చార్జి బొల్లినేని రామారావుతో సమావేశంకావడం హాట్‌టాపిక్‌గా మారింది. ఉదయగిరిలో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి నాలుగుసార్ల ఎమ్మెల్యేగా గెలుపొందారు. గత ఎన్నికల్లో టీడీపీ నేత బొల్లినేని రామారావుపై సుమారు 34వేలకు పైచిలుకు ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. గత నాలుగురోజులక్రితం తనకు రాజకీయ బద్ధశత్రువైన కంభం విజయరామిరెడ్డిని దుత్తలూరులో కలిసి తన మనస్సులోని మాటను చెప్పి కంభంతో చేతులు కలిపారు. ఇది మరువక ముందే శుక్రవారం తెలుగు దేశంపార్టీ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి బొల్లినేని వెంకట రామారావును కలిగిరిలోని తక క్యాంపు కార్యాలయంలో కలసి రహస్య మంతనాలు జరిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో మేకపాటి మాట్లాడుతూ తాను ఇండిపెండెంట్ శాసనసభ్యుడినని మర్యాదపూర్వకంగా బొల్లినేని వెంకట రామారావును కలుసుకునేందుకు ఇక్కడికి రావడం జరిగిందన్నారు. బొల్లినేని ఉదయగిరికి మంచి చేస్తారని నమ్ముతున్నాన్నారు. ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడి ఉందన్నారు. అందుకనే బొల్లినేనితో కలసి ఉదయగిరిని అభివృద్ధి చేయడానికే నిర్ణయించుకున్నానని తెలిపారు. బొల్లినేనికి కేంద్ర మంత్రులతోనూ, బిజెపి నాయకులతోనూ మంచి సంబంధాలు ఉన్నందున ఉదయగిరిని అబివృద్ధి చేయడానికి ఇద్దరం కలిసి పనిచేయాలని అనుంటున్నామన్నారు. బొల్లినేని సైతం మాట్లాడుతూ వైయస్ కుటుంబాన్ని నమ్ముకున్న మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని పార్టీనుండి సస్పెండ్ చేయడం భాదాకరమన్నారు. అదేవిధంగా జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం దారుణమన్నారు.

## మహిళా సంక్షేమానికి సిఎం చిత్తశుద్ధితో కృషి

### మంత్రి కెవి ఉషా శ్రీచరణ్



శుక్రవారం కాజలో మాట్లాడుతున్న మంత్రి ఉషా శ్రీచరణ్

**గుంటూరు, మే 12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మహిళల సంక్షేమం, వికాసం, సాధికారతకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారని రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమశాఖ మంత్రి కెవి ఉషాశ్రీచరణ్ అన్నారు. శుక్రవారం మంగళగిరి మండలం కాజలోని ఎస్‌కెసివి అమోదిని నిరాశ్రయ బాలల సంరక్షణ గృహాన్ని మంత్రి తనిఖీ చేశారు. సంరక్షణ గృహంలోని వసతి గదులను, భోజనశాలను,స్వయం ఉపాధి శిక్షణ కోసం ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణా కేంద్రాన్ని మంత్రి పరిశీలించారు. సంరక్షణా కేంద్రంలో కల్పిస్తున్న వసతులపై కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న మహిళలను వివరాలుఅడగ్గా, పూర్తిస్థాయిలోఅవసరమైన సౌకర్యాలు కల్పించారని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మంత్రి ఉషాశ్రీచరణ్ సంరక్షణా కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న మహిళలతో సమావేశమయ్యారు.వివిధ కారణాతో ఇక్కడ ఆశ్రయం పొందుతున్న మీకు ప్రభుత్వం పర్తి అండగా ఉంటుందని, అధైర్యపడాల్ని అవసరం లేదన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఇక్కడ ఉన్న విద్యార్థులకు చక్కగా చదువుకోవాలన్నారు. మహిళలు స్వయం ఉపాధి వృత్తులపై శిక్షన తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంరక్షణ గృహంలో సమస్యలు ఉంటే తెలియజేయాలని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా సంరక్షణ గృహంలో ఆశ్రయం పొందుతున్న వారికి ఇబ్బందులు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని మహిళా, శిశు సంక్షేమ శాఖఅధికారులను, సంరక్షణ కేంద్రం నిర్వాహకులకు మంత్రి సూచించారు. కార్యక్రమంలో జువెనిల్ వెల్ఫేర్, కరక్షనల్ సర్వీసెస్ ఆఫ్ స్టేట్ చిల్డ్రన్ డైరెక్టర్ ప్రసాదమూర్తి, రీజనల్ ఇన్‌స్పెక్టర్ ప్రొబేషన్ ఖాసీం దొర, ఐసిడిఎస్ ఇన్‌చార్జి పీడీ కృష్ణవేణి, మంగళగిరి తహశీల్దార్ రామ్ ప్రసాద్, ఎస్‌కెసివి ఆమోదిని నిరాశ్రయ బాలలసంరక్షణ గృహం ఇన్‌చార్జి టి.లక్ష్మీప్రసన్న, చైల్డ్ ప్రొటెక్షన్ జిల్లా అధికారి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగుల దాడిలో ఇద్దరు దుర్మరణం

### కుప్పం మండలంలో సంఘటన..మృతుల్లో రైతు.. ఓ మహిళ

### బాధిత కుటుంబాలకు 10లక్షల ఎక్స్‌గ్రేషియా : మంత్రి పెద్దిరెడ్డి

**కుప్పం, మే 12 ప్రభాతవార్త:** తమిళనాడు, కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న కుప్పంలో మళ్లీ గజరాజులు ప్రవేశించాయి. తమిళనాడు నుంచి వచ్చిన జంట ఏనుగులు కుప్పం మండలంలో శుక్రవారం వేకువజామున ఇద్దర్ని హతమార్చాయి. దీంతో అటవీ సమీప గ్రామాల జనం, రైతులు భయాందోళనలు చెందుతున్నారు. ఈసంఘటనకు సంబంధించి స్థానికులు, అటవీ అధికారుల కథనం మేరకు కుప్పం మండలం పర్తిచేను గ్రామంకు చెందిన ఉష (42) శుక్రవారం వేకువజామున జీవనోపాధి నిమిత్తం బెంగళూరుకు రైలులో వెళ్లేందుకు మరో ఇద్దరు మహిళలతో కలసి బయలుదేరింది. మార్గమధ్యంలో హఠాత్తుగా వచ్చిన ఏనుగులు ముగ్గురు మహిళలపై దాడికిదిగాయి. ఇద్దరు మహిళలు అదృష్టవశాత్తు తప్పించుకోగా ఉష ఏనుగుల దాడిలో అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం అవే జంటఏనుగులు సప్పానికుంట గ్రామం వద్ద వ్యవసాయ పొలాల్లో ఉన్న శివలింగం అనే రైతుపై దాడికి దిగి హతమార్చాయి. కాగా ఏనుగుల దాడిలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున రాష్ట్ర అటవీ, గనులు, విద్యుత్‌శాఖ మంత్రి డా॥ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పదిలక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియానుప్రకటించారు. శనివారం మొదటి విడత 5లక్షల వంతున అందించనున్నట్లు పేర్కొన్నారు. కాగా బాధిత కుటుంబాలకు పదిలక్షల సాయంతో పాటు కుప్పం ప్రాంతంలో ఏనుగుల దాడుల నిరోధానికి చర్యలు చేపట్టాలని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు చిత్తూరు జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్‌కు లేఖరాశారు. ఇదిలా ఉండగా చిత్తూరు డిఎఫ్ఒ చైతన్యకుమార్‌రెడ్డి హుటాహుటిన కుప్పంచేరుకుని సంఘటనా స్థలాలను పరిశీలించారు. కుప్పం ఏరియా ఆస్పత్రికి చేరుకుని మృతదేహాలను పరిశీలించి బాధిత కుటుంబాలకు అన్ని విధాలా ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు.కాగా శుక్రవారం రాత్రి ఏనుగులు ఆంధ్ర- తమిళనాడు మధ్య ఉన్న అటవీ ప్రాంతంలో ఉండగా అటవీ అధికారుల సూచనలతో ట్రాకర్లు వాటిని తమిళనాడు అటవీ ప్రాంతంలో తరిమేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.



## విద్యుద్ఘాతంతో 4 గజరాజులు మృతి

**పార్వతీపురంమన్యం: మే 12ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లాలో విద్యుదాఘాతంతో నాలుగు గజరాజులు మృత్యువాతపడ్డాయి.భామిని మండలం కాట్రాగడ-బి సమీపంలోని పంటపొలాలవద్ద ఈవిషాద సంఘటన చోటుచేసుకొంది. పోలాలవద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తాకి ఏనుగులు మృతి చెందాయని స్థానికులు చెబుతున్నారు.ఒడిశా నుంచి వచ్చిన ఆరు ఏనుగులు గతంలో ఈప్రాంత ప్రజలకు కంటిమీదకునుకులేకుండా గజరాజులు సంచరిస్తుండేవి .ఆగుంపులోని 4ఏనుగులు గురువారంరాత్రి విద్యుదాఘాతకానికి గురై మృతి చెందగా మరో రెండు ఏనుగులు తప్పించుకొని సమీపంలో తువ్వకొండవైపు వెళ్ళిపోయాయని స్థానికులు చెబుతున్నారు.మృతి చెందిన ఏనుగుల్లో ఒకటి మగది,3ఏనుగులు ఆడవి ఉన్నట్లు ఆటవీశాఖసిబ్బంది తెలియజేసారు. తప్పించుకొని వెళ్ళిపోయన 2 ఏనుగులు తిరిగి వచ్చి ఏవిధమైన బీభత్సం సృష్టిస్థాయో అని స్థానికులు భయాం దోళన చెందుచున్నారు. కొన్నాళ్ళుగా తిష్టవేసిన గజరాజులను తరలించేందుకు ఆటవీశాఖ విశ్వప్రయత్నాలు చేసిన ఫలితంలేకపోయింది. ఆలా తరలించిన గజరాజులు మరికొన్ని సంవత్సారాలు ఉండేవని అంటున్నారు.ఇంతవరకు 3జిల్లాలలో ప్రజలు , ప్రభుత్వ సిబ్బంది, జర్నలిస్టుసైతం మృత్యువాత పడ్డారు. ఏనుగులు సంచరిస్తున్నా యంటే ప్రజులు బిక్కుమంటూ ప్రాణాలను ఆరచేతిలో పెట్టుకొండేవారు.అయిన నోరులేని ప్రాణాలుకధా ఇలా మృత్యవాత పడడంతో మన్యం ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. డిఎఫ్ఓ ప్రూణ విచారణచేసి కేసు నమోదు చేస్తామని తెలియ జేసారు.

## భోళాశంకరుని దర్శనానికి కదలి వచ్చిన భక్తజనం

**శ్రీకాళహస్తి,మే 12 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం శుక్రవారం శివభక్తులతో కిటకిట లాడింది.వేసవి సెలవులు,పరీక్షా ఫలితాలు వెలువడటం,అలాగే కర్నాటక ఎన్నికలు పూర్తి కావటంతో భక్తజన సందోహం పెరుగుతుంది.అయితే ఇక్కడకు వస్తున్న భక్తులు నిలువుదోపిడికి గురౌతున్నా పట్టించుకునే దిక్కు లేదు. ఆలయ పరిసరాలు పుణ్యక్షేత్రం హరనామస్మరణతో మార్మోగింది. ఇక ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు తిప్పలే. సరైనా సమాచారం లేదు. దళారులు సుదర్శనం, సత్వర దర్శనం అంటూ మభ్యపెట్టి తమ వ్యాపారాలను సజావుగా సాగాయి. శ్రీకాళహస్తీశ్వరాలయానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల నుంచి విశేషసంఖ్యలో భక్తులు కదలివస్తున్నారు. దాంతో ఆలయంతో పాటు పట్టణం కిట కిటలాడుతుంది. ఇక్కడి ఆలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలు మహిమాన్వితమైనవి కావటంతో భక్తులు కడలి తరంగాల్లా కదలి వస్తున్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. వారంలో ఒక్క బుధ, గురువారం తప్ప మిగిలిన రోజుల్లో కనీసం 30వేల మంది దర్శించుకుంటున్నారు. వారికి సమాచారం అందించటంలో దేవస్థానం అధికారులు విఫలమౌతున్నారు.

పాలకులు శివరాత్రి సందర్భంగా చూపు తున్న శ్రద్ద తరువాత చూపటం లేదు. దాంతో పలు అభి వృద్ధి కార్యక్రమాలు నత్తనడకనుమరిపిస్తున్నాయి. ఇక ఆలయంలో దళారుల వ్యవస్థ రాజ్యమేలుతుంది. ఇక్కడ భక్తులకు సదుపాయాలు దైవాదీనం అన్నట్లు మారింది.

**తరచూ బదలీలతో గందరగోళం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో చేపట్టాల్సిన సంస్కరణలను గాలికి వదలిపెట్టి అవసరం లేని నిర్ణయాలను తీసుకుంటున్నారు. వారానికి 15రోజులకొక మారు బదిలీలతో పరిపాలన కుంటుపడే ప్రమాదం చోటు చేసుకుంటుంది.శుక్రవారం ఆలయంలో మళ్ళీ బదిలీల వ్యాపారం చోటు చేసుకుందనే ఆరోపణలు, విమర్శలు చోటు చేసుకుంది. అయితే క్రమశిక్షణే లక్ష్యం అయినపుడు బదిలీలతోనే సరిపోతుందా? అని చర్చించుకుంటున్నారు.ఇక ఆలయంలోని బదలీలకు సంబంధించి రెగ్యూలర్ ఉద్యోగులను ప్రాధాన్యత లేని సీట్లు కేటాయిస్తూ కైలాసగిరుల్లో నియమించిన ఉద్యోగులను



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివయ్య దర్శనం కోసం నిరీక్షిస్తున్న భక్తజనం

ప్రాధాన్యత సీట్లు కేటాయించటం పట్ల ఉద్యోగుల్లో అసంతృప్తిచోటు చేసుకుంది.ఇక ఆలయ పాలనలో సమన్వయ లోపం అస్తవ్యస్తంగా మారింది.

**మాస్టర్ ప్లాన్‌తోనే సమస్యలు పరిష్కారం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన దళారుల వ్యవస్త రూపుమాపాలంటే మాస్టర్‌ప్లాన్ అమలు జరగాలి. కొత్త క్యూలైన్లు వస్తే ఒక సారి భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశిస్తే ఇక దర్శనం తరువాతనే బయటకు వచ్చే అవకాశం.కానీ మాస్టర్ ప్లాన్ అమలు ప్రశ్నార్థకంగా మారింది.

భక్తులు సమర్పించిన కానుకలు సుమారు వంద కోట్లు వెచ్చించారు కానీ అతీగతి లేదు. ఇది అమలు జరిగితే కొంత వరకు భక్తులకు దళారుల బాధ తప్పుతుంది.

# పవన్ చరిత్ర హీనుడుగా నిలిచిపోతాడు

## రాష్ట్ర జలవనరుల మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ,మే12, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర స్దాయిలో సిద్దాంతమంటూ లేకుండా, ఎవ్వరో ఇచ్చే ప్యాకేజీ కోసం రాజకీయాల పేరుతో జనంలోకి వచ్చిన జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ చరిత్రహీనుడిగా నిలిచిపోతాడని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.అధికార వైకాంగ్రెస్ పార్టీపై జనసేన నేత ఎందుకు కక్ష కట్టాడంటే కేవలం చంద్రబాబు కోసం అన్నారు.మంగళగిరిలో పవన్ కల్యాణ్ శుక్రవారం చేసిన వ్యాఖ్యలకు కౌంటర్గా తీవ్ర స్దాయిలో అంబటి రాంబాబు ఆరోపణలు చేసారు.దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి తనయునిగా వైఎస్ జగన్ రాజకీయాల్లో వచ్చాడన్నారు.తాను గెలిసిస్తే ఏమీ చేస్తానో చెప్పారనా న్నరు.జగన్ గెలుస్తాడని చంద్రబాబు అప్పుడు భయపడ్డారన్నారు.ఫ్యాకేజీ స్టార్ను రాజకీయాల్లోకి దింపాడన్నారు. ఆ ప్రభావంతోనే 2014లో పవన్ కల్యాణ్ జగన్కు వ్యతిరేకించాడా? అని ప్రశ్నించారు.బలంలేక అప్పుడు ఎన్నికల్లో పోటీ చేయలేదని పవన్ చెప్పాడన్నారు.2019లో చంద్రబాబు ఫ్యాకేజీ కోసం మళ్ళీ ఎన్నికల్లో విడిగా పోటీ చేసాడు.అప్పటి అధికార పార్టీ టీడీపీపై గెలవడానికి దృష్టి కేంద్రీకరించక తమ పార్టీపై విమర్శలకు దిగాడన్నారు. అంటే తాను గెలవడానికి పవన్ రాజకీయాల్లోకి రాలేదన్నాఉ.ఓట్లు చీల్చి చంద్రబాబును గెలిపించాలని ప్రయత్నించి బొక్కబోర్లాపడ్డాడన్నారు.అతను రాజకీయాల్లో ఏదీ చేసినా చంద్రబాబు కనుసన్నల్లో చేస్తున్నాడన్నారు. కాపులకు తాను ముఖ్యమంత్రిని అవుతానని నమ్మించి,చదువుకునే ,మంచి ఉదో ్యగాలు చేసే వారి జీవితాలు బజారున పడే విధంగా చేసాడన్నారు.ఎందరు వీర నారీమణులు ఇతను కోసం పని చేసారో ఆలోచించాలన్నారు. కాపు వర్గాన్ని నమ్మించి.వారి ఆత్మగౌరవాన్ని చంద్రబాబు దగ్గర తాకట్టు పెట్టాలని దొంగ ఆలోచనలు చేస్తున్నాడన్నారు.ఎందుకంటే తాను ముఖ్యమంత్రి కాలేనని, ఎన్నికల్లో ఒంటరిగా పార్టీని నిలపలేనని చేతులు ఎత్తేసాడన్నారు.ఆయన వ్యూహాలు చేస్తాడంటా, ఏదీ చేసిన చంద్రబాబు నిర్దాక్షిణ్యంగా తన పరిపాలనా కాలంలో కాపులతో సహా దళిత,బహుజన వరా ్గలను ఎన్ని వేధింపులకు గురి చేసాడో, ఆయన కుమారుడు ఎంత చులకనగా వ్యవహరించాడో కాపు జాతి మరిచిపోలేదన్నారు.వారిపై అక్రమ కేసులు పెట్టి వేధించిందన్నారు.ఆ కేసులన్ని తమ ప్రభుత్వం తీసివేసిందన్నారు.కొన్ని ప్రశ్నలకు పవన్ సమాధానం చెప్పాలన్నారు.ఎన్నికల్లో తాను గెలవలేను,టీడీపీని గెలిపిద్దామని చెప్పడానికి పవన్ చంద్రబాబు ఎంత ఫ్యాకేజీ తీసుకున్నాడో చెప్పాలన్నారు.నాకే కాదు,యావత్తు రంగా అభిమాన వర్గాలు తెలిసిన నగ్న సత్యం రంగాగారికి టీ,కాఫీ తాగరని, అటువంటి రంగాగారికి తాను టీ ఇచ్చానని పవన్ చెప్పడం ఎంత అబద్ధమో అన్నారు.ఈ మాట విని రంగాభిమానులు ముక్కున వేలేస్తున్నారన్నారు.ప్రధాని నరేంద్ర నేరుగా చెప్పినట్లు పోలవరంను చంద్రబాబు ఏటీఎం మాదిరిగా వాడుకున్నాడన్నారు.ఆ పరిస్ది ్తి తమ ప్రభుత్వానికి లేదన్నారు. ప్రాజెక్టును తమ ప్రభుత్వమే పూర్తి చేస్తుందన్నారు.ఒక పత్రికాధిపతి వియ్యంకుడు కంపెనీ పోలవరంలో దోచుకోవాలని ప్రయతి ్నస్తే తమ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ ద్వారా ఆ ప్రయత్నాలు అడ్డుకుందన్నారు.అందుకే ఆ పత్రికాదిపతి ప్రాజెక్టు నిర్మాణంపై అక్కసు కకు ్కతున్నాడన్నారు.న్నారు.దొంగలకు ఎందుకు పవన్ అండగా నిలుస్తున్నాడో చెప్పాలన్నారు,తాను సీఎం కాలేనని,ఎన్నికల్లో ఒంటరిగా ఎదుర్కోలేని పవన్ చెప్పాడన్నారు.ఎంత మంది పొత్తుకట్టి ముందుకు వచ్చినా మళ్ళీ జగన్ నాయకత్వంలో ఏపీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

# పవర్స్టార్ కాదు.. ప్యాకేజీ స్టార్

- జనసేనను బాబు కూలీ సేనగా మార్చేశాడు - బాబు వద్ద సంచి సర్దేసి సాకుల కోసం పవన్ వెంపర్లాట
- 2024లో టిడిపి, జనసేన పార్టీలు కనుమరుగు
: మంత్రి గుడివాడ అమర్నాథ్



**విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త :** రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ పవర్స్టార్ కాదు... పా ్యకేజీ స్టార్ రెండు రోజులుగా పొలిటికల్ టూరిస్ట్ ఏపీకి విచ్చేసి వారి పార్టీ విధానాన్ని చెప్పాడని 2024 ఎన్నికల్లో ఆయన ఆలోచనల్ని చాలా వివరంగా చెప్పారు. ఇకరాజకీయంగా నావల్ల కాదు... నేను పార్టీని నడపలేనని పవన్కళ్యాణ్ స్పష్టం చేశారు. ఒంటరిగా పోటీ చేయలేను... నాకు ఎవరి తోడో కావాలని పవన్కళ్యాణ్ చెప్తున్నాడని నాకు తెలిసిన ఇప్పుడున్న 26 జిల్లాలకి అధ్యక్షులు లేరని, కనీసం ఉమ్మడి జిల్లాలైన 13 జిల్లాలకి అధ్యక్షులు లేరని అన్నారు. జిల్లా అధ్యక్షులే లేనప్పుడు ఈ మండలాధ్యక్షులు ఎక్కడి నుంచి వచ్చారని నా విధానం ఇది ... దీన్ని మీరందరూ అంగీకరించాలని చెప్పేందుకు ఈ రోజు సమావేశం పెట్టినట్టుందని మేం దాదాపు ఏడాది క్రితం నుంచి ఈయన పవర్స్టార్ కాదు... ప్యాకేజీ స్టార్ అని చెప్తూనే ఉన్నామని ఈయన పార్టీ పెట్టిందే చంద్రబాబు కోసం అని మొదటి నుంచి చెప్తూనే ఉన్నామని అన్నారు. మేం ఆ వాస్తవాన్ని చెప్తే ఓ రోజు కాలు చూపించాడని మరో సారి చెప్పు చూపించాడని ఇప్పుడేం చూపిస్తాడని అన్నారు. ఇప్పుడు ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తఉల ఆయనకు చెప్పులు చూపించాలని రాజకీయంగా పూర్తిగా సిగ్గు శరం వదిలేసి బట్టలొదిలేశాడని ఎవరేమనుకున్నా పర్లేదు... నేను చంద్రబాబుకు అమ్ముడుపోతానని తేటతెల్లం చేశాడన్నారు. ఇంకా ఎవరైనా అపోహలేమైనా ఉన్నాయా ఏమోనని నిన్నా, ఇవాళ నివృత్తి చేశాడని ఆయన ఎద్దేవా చేశారు. 140 స్థానాల్లో 2019లో పోటీ చేస్తే సుమారు 120 స్థానాల్లో డిపాజిట్లు కూడా రాలేదని... లింగులింగుమంటూ ఒకచోట గెలిచాడని తాను పోటీ చేసిన రెండు చోట్లా ఓడిపోయాడని అప్పట్లో ఆయన ఓటింగ్ పర్సంటేజ్ 6.9 శాతం మాత్రమే వచ్చిందన్నారు.

# జూన్ 2 నుండి తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు

## 10 రోజులపాటు నిర్వహణ

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** రాష్ట్రం అవతరించి ఈ ఏడాదితో పదేళ్ల వుతున్న సందర్భంగా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించింది. మరి కొద్ది రోజుల్లో పదవ సంవత్సరంలోకి అడుగు పెట్టబోతోంది. దీన్ని పురష్కరించుకుని జూన్ 2వ తేదీ నుండి 10 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా రాష్ట్ర ఆవిర్భావం నుండి ఇప్పటి వరకూ జరిగిన ప్రగతి, అభివృద్ధి, సంక్షేమ ప్రగతిపై విస్తృతంగా ప్రచార కార్య క్రమాలను నిర్వహించనుంది. ప్రధానంగా దేశానికి తెలంగాణ రోల్ మోడల్గా ఎదగడం, అభివృద్ధి, సంక్షేమ పథకాల అవసరం ఉందనేది బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేయడంపై నిమగ్నమయ్యారు.

# మేజర్ రాజు ఎన్సిసి ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయం

**నరసరావుపేట, మే 12 ప్రభాతవార్త :** మేజర్ బిఎస్ఆర్కె రాజు ఎన్సిసి ద్వారా ఎంతో మంది యువతను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారనిజిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ శుక్రవారం



అన్నారు. వారి సేవలకు ఎన్సిసిలో అత్యున్నత డైరెక్టర్ జనరల్ కమండేషన్ కార్డు అవార్డు లభించటం సంతోషమని తెలిపి ఆయనను ఘనంగా సత్కారించారు. చదువుకునే విద్యార్థులు తప్పనిసరిగా ఎన్సిసిలో చేరటం ద్వారా క్రమశిక్షణ, ఆరోగ్యం,దేశ సేవ అలవాటుగా మారతాయని జేసి తెలిపారు. అదే విధంగా ఆడపిల్లలు ఉన్నతంగా రాణించేందుకు ఎన్సిసి మంచి మార్గంగా జేసి శ్యాంప్రసాద్తెలిపారు. సన్మాన గ్రహీత మేజర్ రాజు మాట్లాడుతూ తనకు సహకారం అందిస్తున్న కళాశాల యాజమాన్యం, కమిటి సభ్యులు, విద్యార్థులకు కృతఘ్నుతలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్క్రాస్ ప్రతినిధి బత్తుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# దిద్దుబాటు చర్యలకు దిగిన వైఎస్సార్సీ

## రంగంలోకి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి - నియోజకవర్గాల వారీగా సమీక్షలు - సెల్ఫోన్లకు అనుమతి నిల్



జిల్లా ఇన్చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో వైసీపీ నేతపై మధుసూధన్రెడ్డి, ఆయన తమ్ముడు కుమారుడు నిఃల్ తదితరులు భేటి

**అనంతపురం, మే 12 ప్రభాతవార్త బ్యూరో** వచ్చే శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా నియోజకవర్గాల వారీగా వైసీపీ నేతల్లో అసంతృప్తులను, వర్గ విబేదాలను పోగొట్టేందుకు ఇంకా ఐక్యంగా వైసీపీ క్యాడర్ పని చేసే విధంగాచర్యలు తీసుకునేందుకు ఆ పార్టీ అధిష్టాన వర్గం దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టింది. అనంతపురం జిల్లా ఇన్చార్జ్ మంత్రి హోదాలో ట్రబుల్ షూటర్గా పేరుపొందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైసీపీ అధిష్టాన వర్గం రంగంలోకి దింపింది. సరికొత్త రీతిలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించేందుకు వైసీపీ అధిష్టాన వర్గం శ్రీకారం చుట్టడం విశేషం. శుక్రవారం అనంతపురం జిల్లాలోని తాడిపత్రి, రాయదుర్గం, ఉరవకొండ శాసనసభ స్థానాల్లోని నాయకులతో నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించారు. అనంతపురం శివారులోని నాగిరెడ్డిపల్లి వద్ద నూతనంగా నిర్మించిన ఒక ఫాం హౌస్లో కట్టు దిట్టమైన పోలీసు బందోబస్తు మధ్య సమీక్షలు నిర్వహించారు. అసమ్మతి వాదులు గ్రూపుల వారీగా వచ్చి జిందాబాదులు, వ్యతిరేక నినాదాలు చేయకుండా పరిమిత సంఖ్యలోనే ముఖ్య మైన నాయకులను సమావేశానికి ఆహ్వానించినట్లు తెలిసింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారిని కూడా ఆ దరిదాపుల్లోకి రాకుండా నిర్వహకులు నిషేదం విధించారు. సమీక్షలకు హాజరయ్యే నాయకులు, వారి అనుచరులు సెల్ఫోన్లు సమావేశ మందిరంలోకి తీసుకురానివ్వకుండా నిర్వహకులు కట్టడి చేశారు. ఇన్చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితోపాటు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జిల్లా పార్టీ పరిశీలకులు శ్రీనివాస్ మాత్రమే అన్ని సమీక్ష సమావేశాల్లో పాల్గొన్నారు. ఉరవకొండ శాసనసభ నియోజకవర్గం వైసీపీ సమీక్షలో ఒకరినొకరు ఫిర్యాదులు చేసుకున్నట్లు టికెట్లు తమమే కావాలని, పలానా వారికి టికెట్లు కూడా ఇవ్వకూడదని ఫిర్యాదులు చేసుకున్నట్లు తెలియ వచ్చింది. మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ వై.విశ్వేశ్వర్రెడ్డి ఆయన తనయుడు వై.ప్రణయ్రెడ్డి తదితరులతో ప్రత్యేకంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమావేశమయ్యారు. అదే విధంగా ఎమ్మెల్సీ శివరామిరెడ్డితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. వైసీపీ నేత మధుసూధన్రెడ్డి ఆయన తమ్ముడి తనయుడు నిఃల్రెడ్డిలు ప్రత్యేకంగా ఇన్చార్జ్ మంత్రితో సమావేశమయ్యారు.

ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించి గ్రూపుల వారీగాపెద్దఎత్తున జిల్లా ఇన్చార్జ్ మంత్రిని కలవాలని ప్రయత్నంచేసినప్పటికీ నిర్వహకులు మాత్రం ఒక్కొక్కగ్రూపు నుంచి 20 మందికి మంచి సమీక్ష సమావేశానికి అనుమతి ఇవ్వలేదని తెలియవచ్చింది. ఈ సమీక్షలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్రెడ్డి, నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను తెలియజేయడంతోపాటు నియోజకవర్గంలోకొందరు పార్టీకి వ్యతిరేకంగా పని చేయడాన్ని ఇన్చార్జ్ మంత్రి దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. వై.మధుసూధన్రెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డిలు తమకే టికెట్టు కావాలని అడిగినట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో వైసీపీ నేతల మధ్య అసంతృప్తులను, అభిప్రాయ బేదాలు తొలగించేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చినట్లు మళ్లీ సీఎంగా వైఎస్ జగన్ను చేసుకునేందుకు బేదాలు వీడనాడి పని చేయాలని సూచనలు చేసినట్లు తెలియ వచ్చింది. ఇదే విధంగా రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధించి వైసీపీ పరిస్థితిపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డితోపాటు ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డితోపాటు వివిధ మండలాల వైసీపీ నాయకులు, మున్సిపల్ చైర్మన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేకాపు రామచంద్రారెడ్డిపై పలువురు మండల నాయకులు జిల్లా ఇన్చార్జ్ మంత్రికి ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది. నియోకవర్గంలో తమని పట్టించు కోవడం లేదని, పేరుకే పదవులు ఇచ్చారని, అంతా ఎమ్మెల్యేనే చక్రం తిప్పుతున్నాడని కొందరు మండల నాయకులు మంత్రికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ సమయంలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కూడా కొందరు పార్టీ నాయకుల తీరుపై మంత్రి దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసీపీ నాయకులకు గట్టిగా క్లాస్ ఇచ్చి పార్టీ అభ్యర్థి గెలుపే దేయంగా అంతా కలిసి పని చేయాలని సూచనలుచేసినట్లు ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను జనంలోకి తీసుకెళ్లాలని సూచనలు చేసినట్లు తెలియవచ్చింది. ఇదే విధంగా తాడిపత్రి శాసనసభ స్థానానికి సంబంధించి వైసీపీ నాయకులతోనూ ఎమ్మెల్యేతోను చర్చలు జరిపారు. పార్టీలో స్థబ్దతగా ఉన్న వైవి.రామిరెడ్డి తదతర నాయకులతో ఇన్చార్జ్ మంత్రి సమీక్ష నిర్వహించినట్లు తెలియవచ్చింది. తాడిపత్రి నియోజకవర్గంలోని మండల నాయకులు బొంబాయి రమేష్, వెంకటరామిరెడ్డి, నగరూరు బ్రహ్మానందరెడ్డి, ఆలూరు రామేశ్వర్రెడ్డి తదితర నాయకులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిశారు.

తాడిపత్రి నియోజకవర్గంలో గట్టి పోరాటం చేసి వైసీపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అందరికీ దిశ నిర్దేశం చేసినట్లు తెలియవచ్చింది. తాడిపత్రిలో జేసి సోదరుల ఓటమే ధ్యేయంగా వైసీపీ నాయకులు పని చేయాలని, పార్టీలో ఏం ఇబ్బంది వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని ఇన్చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి నాయకులకు సూచనలు చేసినట్లు తెలివచ్చింది. ఈ సమీక్షలో పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, పరిశీలకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శనివారం రోజు శింగనమల, అనంతపురం తదితర నియోజకవర్గాల నాయకులతో జిల్లా ఇన్చార్జ్ మంత్రి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలియవచ్చింది.

# వర్షాల వలన నష్టపోయిన రైతులను అదుకోవాలి

**రొంపిచర్ల, మే 12 ప్రభాతవార్త :** వర్షాల వలన నష్టపోయిన రైతులను అదుకోవాలని తెలుగుదేశం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.శుక్రవారం ధర్నా నిర్వహించి నాయకత్వం వహించిన మాజీ మంత్రి కన్నాలక్ష్మినారాయణ, పల్నాడు జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబులు మాట్లాడారు. పిడుగుపాటుకు గురై మృతి చెందిన రైతు కుటుంబాలకు రూ.25లక్షల



ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు. వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. నష్టపోయిన పంటల వివరాలు పూర్తి స్దాయిలో నమోదు చేయలేదని విమర్శించారు. రైతుల కష్టాలు పట్టించుకొనే తీరిక ప్రభుత్వానికి లేక పోవటం సిగ్గుచేటని వారు అన్నారు. అన్నదాతలకు అండగాటిడిపి నిలుస్తుందని వారు తెలిపారు. 2024 ఎన్నికల్లో వైకాపాను ప్రజలు ఓడించి టిడిపికి పట్టం కట్టాలని వారు పిలుపునిచ్చారు. అవినీతి, అక్రమాలలో అధికారపార్టీ నాయకులు పూర్తిగా మునిగి పోయారని నాయకులు జివి ఆంజనేయులు, డాక్టర్ చదలవాడ అరవిందబాబులు అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని నియోజకవర్గల ఇన్చార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణంలో మజ్జిగ, మంచినీటి చలివేంద్రాలు ప్రారంభం

**నకరికల్లు, మే 12 ప్రభాతవార్త :** పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మజ్జిగ, మంచినీటి చలివేంద్రాలను శుక్రవారం జిల్లా ఎస్పీ వై రవిశంకర్రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర బులియన్ మర్చంట ్స్అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని మెయిన్ రోడ్డులో ప్రత్యేక చలివేంద్రం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ వై రవిశంకర్రెడి ్డ ప్రారంభించిమాట్లాడారు.



ఉచితంగా మంచినీటితో పాటు మజ్జిగ ప్రజలకు అందించటం సంతోషమని తెలిపారు. ఇటువంటి సేవ కార్యమ్రాలు నిర్వహిస్తున్న కపలవాయి విజయకుమార్ను ఆయన అభినందించారు. విజయకుమార్ మాట్లాడుతూ తన వంతు వేసవి కాలం ప్రజలకు ఉపయోగపడేవిధంగా చలివేంద్రం ప్రతి సంవత్సరం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పట్టన ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎంఏఎం అధ్యాపకురాలు తిరుమల దేవికి డాక్టరేట్

**నకరికల్లు, మే 12 ప్రభాతవార్త :**



ఎంఏఎం ఫార్మశీ కళాశాల అధ్యాపకురాలు కొల్లి తిరుమల దేవికి డాక్టరేట్ లభించింది. శుక్రవారం కళాశాలలోడాక్టరేట్ సాధించిన తిరుమల దేవిని కళాశాల కరస్పాండెంట్ ఎంఆర్ శేషగిరిరావు, ప్రిన్సిపల్ డా.ప్రసాద్రావు, సహచార అధ్యాపకులు అభినందించారు. కోలన్ టార్గెటెడ్ డ్రగ్ డెలివరీ సిస్టమ్స్ యొక్క పాలీమెరిక్ నానోపార్టికల్స్ డిజైన్, క్యారెక్ ్టరైజేషన్ మరియు మూల్యాంకనం అనే అంశంపై అమె పరిశోధన చేయటం జరిగిందన్నారు. తమిళనాడుకు చెందిన సేలం వినాయక మిషన్స్ రీసెర్చ్ ఫౌండేషన్ విశ్వవిద్యాలయం ఈ పరిశోధనకు డాక్టరేట్ అందించిందని వారు వివరించారు. తనకు సహకరించిన కళాశాల యాజమాన్యం, అధ్యాపకులకు డాక్టరేట్ సాధించిన కొల్లి తిరుమల దేవి కృతఘ్నుతలు తెలిపారు.

# ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆర్పిఎఫ్ ఎస్సైలు

**గుంటూరు టౌన్, మే12, ప్రభాతవార్త :**

గుంటూరు మరియు పరిసర ప్రాంతాల ప్రజలైన పేరేచర్ల నుండి ఫిరంగిపురం రైల్వేట్రాక్ చుట్టుప్రక్కల వుండే ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడంలో భాగంగా ట్రాక్ పక్కన క్రికెట్ ఆడటం పశువులను ట్రాక్పైకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం,రైలుపై ఆటకాయతనంగా రాళ్ళు రువ్వడం వంటి పనులు చేయకూడదని నష్టాల గురించి వివరించారు.కార్యక్రమంలో ఆర్పిఎఫ్ ఎస్సైలు రమేష్,కే.ఏడుకొండలు,హెడ్ కానిస్టేబుల్ రంగారెడ్డి పాల్గొన్నారు.



# వాసవి మిత్రమండలి సేవ కార్యక్రమం

**రొంపిచర్ల, మే 12 ప్రభాతవార్త :** పట్టణంలోని వాసవిమంత్ర మండలి ఆధ్వర్యంలో శుక్రవారం సేవ కార్యక్రమం నిర్వహించారు. పేద ఆర్యవైశ్యవిద్యార్థినికి చదువుకు అవసరమైన నగదును సభ్యులు అందించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, దాత పబ్బిశెట్టి బద్రీనాథ్, హనుమంతురావు, కేఎంఎల్ ప్రసాద్, మణికంఠ, శ్రీనివాసరావులు పాల్గొని మాట్లాడారు. పేద విద్యార్ధిని పూలూరి దీప్తి వారి తల్లి దీపకు ఆర్ధిక సహాయం చేయటం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వాసవిమిత్ర మండలి సభ్యులు పేర్కొన్నారు. వారికి విద్యార్దితో పాటు కుటుంబసభ్యులు కృతఘ్నుత తెలిపారు

# సమస్యలపై టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖధికారికి వినతిపత్రం

**రొంపిచర్ల, మే 12 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతురావు ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖధికారికి వివిధ సమస్యలు పరిష్కారించాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకత్వం వహించిన హనుమంతురావు మాట్లాడారు. జూన్ 12 నుండి పాఠశాలలు ప్రారంభకానున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎదుర్కొ ంటున్న సమస్యలుఅధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాము అని పేర్కొన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజు స్ట్రక్చర్ను నోటిస్బోర్డులో ఉంచి అందరికి తెలియచేసే విధంగా చూడలన్నారు. గుర్తింపు లేని విద్యాసంస్దలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కూరపాటి హనుమంతురావుతో పాటు యేనుగంటి భార్గవ్సాయి, అల్లూరి సుధాకర్ బాబు, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకటేష్, శివ,సూర్యతదితరులు పాల్గొన్నారు.

# రొంపిచర్లలో శ్రీలక్ష్మి గాయత్రీ మహాయజ్ఞం

**రొంపిచర్ల, మే 12 ప్రభాతవార్త :** స్దానిక రాజుల బజారులో ఉన్న నిదానంపాటి శ్రీ లక్ష్మి అమ్మవారి పుట్ట వద్ద శుక్రవారం శ్రీలక్ష్మి గాయత్రీ మహాయఙ్ఞం కార్యక్రమం జరిగింది. వేద పండితులు పేరిశాస్త్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామానికి చెందిన పలువురు దంపతులు, మహిళలు, భక్తులు మహాయఙ్ఞంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు వారు నిర్వహించారు. ఈ యఙ్ఞం నిర్వహించటం వలన కలిగే ప్రయోజనాలను గురించి వేద పండితులు పేరిశాస్త్రి వివరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పట్టణ యువకునికి తీవ్ర గాయాలు

**రొంపిచర్ల, మే 12 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో పట్టణంలోని ఇస్లాంపేటకు చెందిన యువకుడు షేక్ కరీముల్లాకు తీవ్ర గాయాలయ్యాయి.కుటుంబసభ్యులు పోలీస్లకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇస్లాంపేట అంత్రాల బజార్లో నివాసం ఉంటున్న కరీముల్లా చిలకలూరిపేటలో టాప్ సిట్ వర్క్ చేస్తుంటాడు. తన పని పూర్తిచేసుకుని చిలకలూరిపేట నుండి శుక్రవారం ఉదయం 7గంటలకు నరసరావుపేటకు ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. లింగంగుంట్ల గ్రామం వద్దకు చేరుకునే సమయంలో నరసరావుపేట నుండి వేగంగా ఎదురుగా వచ్చిన కారు కుడివైపుకు వచ్చి ద్విచక్రవాహనంపై ఉన్న కరీముల్లాను ఢీ కొట్టింది. కాగా తీవ్రంగా గాయపడిన కరీముల్లాను నరసరావు పేట ఆసుపత్రిలో చికిత్స అందించిన అనంతరం మెరుగైన చికిత్స కొరకు గుంటూరుకు తరలించారు.

# సిబిఎస్ఈ పరీక్ష ఫలితాలో ఐగ్రో స్కూల్కు నూరుశాతం ఉతీర్ణత

**రొంపిచర్ల, మే 12 ప్రభాతవార్త :** పట్టణంలోని ఐగ్రో ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్దిని విద్యార్థులు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ప్రకటించిన పదవతరగతి పరీక్ష ఫలితాలలో నూటికి నూరు శాతం ఉతీర్ణత సాధించారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ పల్లబోతులవెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలకు



చెందిన కె మహేష్ కుమార్ (565), కె వర్షిత (525) మార్కులు, విడుదల అభినయ సాయిఇ (522) మార్కులు అత్యధికంగా సాధించారని తెలిపారు. మొత్తం తమ పాఠశాల నుండి సిబిఎస్ఈ పరీక్షలకు హాజరుకావటం జరిగిందన్నారు. ఈ ఘనత సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, సహకారం అందించిన తల్లిదండ్రులు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. విద్యార్థులపై ఎటువంటి వత్తిడి లేదని సరళమైన పద్దతిలో సులభంగా బోధన జరిగిందని తెలిపారు. భవిష్యత్లోనూ తమపాఠశాల మంచి మార్కులు సాధించేందుకు ఇదే విధమైన సహకారం అందించాలని ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్దీవి శేషశాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లక్నోతో కీలకపోరుకు ఆరెంజ్ ఆర్మీ రె'ఢీ'

## నేడు ఉప్పల్‌లో ఎల్ఎస్‌జి వర్సెస్ సన్‌రైజర్స్



**హైదరాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో కీలకపోరుకు సిద్ధం అవుతోంది. శనివారం ఉప్పల్ వేదికగా లక్నోసూపర్ జెయింట్స్‌తో ఆరెంజ్ ఆర్మీ ఢీకొనేందుకు సిద్ధం అయింది. రాజస్థాన్ రాయల్స్‌తో గత మ్యాచ్‌లో చివరి బంతికి నోబాల్‌తో ఓటమిని తప్పించుకున్న సన్‌రైజర్స్ అదేజోరు కొనసాగించేపట్టుతో ఉంది. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే సన్‌రైజర్స్ ఆడే చివరినాలుగు మ్యాచ్‌ల్లో ప్రతీదీ గెలవాలి. ఈ క్రమంలోనే లక్నో సూపర్‌జెయింట్స్‌తో మ్యాచ్ సన్‌రైజర్స్‌కు చాలా కీలకం.

మరోవైపు లక్నో సూపర్‌జెయింట్స్ సైతం ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే చివరిమూడు మ్యాచ్‌ల్లో కనీసం రెండు భారీ విజయాలందుకోవాలి. దాంతో ఉప్పల్‌వేదికగా జరిగే పోరు హోరాహోరీగా ఉంటుంది. రాజస్థాన్‌తో మ్యాచ్‌కు జట్టులోకీలక మార్పులుచేసిన ఆరెంజ్ ఆర్మీ అదే కాంబినేషన్‌తో లక్నోతో పోటీకి వస్తోంది. అయితే బ్యాటింగ్ బలోపేతం చేయాలనుకుంటే 13.25 కోట్ల హ్యారీబ్రూక్‌కు మరో అవకాశం ఇస్తే ఓవర్‌సీస్‌బౌలర్ మార్కో జాన్సెన్‌పై వేటుపడుతుంది. గత మ్యాచ్‌లోబ్రూక్‌స్థానంలో బరిలోకి దిగిన గ్లెన్‌ఫిలిప్స్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఏడు బంతుల్లోనే మూడు సిక్సర్లతో 25 పరుగులుచేసి విజయానికి బాటలువేసాడు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా బరిలోకివచ్చిన అన్‌మోల్‌ప్రీత్‌సింగ్ గత మ్యాచ్‌లోసత్తాచాటాడు. అభిషేక్‌శర్మకు తోడుగా మంచి ఆరంభం ఇచ్చాడు. మరోసారి ఇదే ఓపెనింగ్‌కాంబినేషన్ కొనసాగించే అవకాశం ఉంది.

వన్‌డౌన్‌లో రాహుల్‌త్రిపాటి మిడిలార్డర్‌లో హెన్రిచ్‌క్లాసెన్, ఎయిడెన్ మార్క్‌రమ్, గ్లెన్‌ఫిలిప్స్ రానున్నారు. అబ్దుల్ సమద్‌ఫినిషర్‌గా వస్తాడు. బ్రూక్‌జట్టులోకివస్తేమాత్రం మార్కోజాన్సెన్‌తోపాటు వివ్రాంత శర్మపై వేటుతప్పదు. భువనేశ్వర్ కుమార్ పేస్ బాధ్యతలు పంచుకోనుండగా మాయాంక్ మార్కండే స్పిన్నర్‌గా ఆడనున్నాడు. నటరాజన్‌కు ఇంపాక్ట్‌ప్లేయర్‌గా ఉంటాడు. ఇక జట్టులో అన్‌మోల్‌ప్రీత్‌సింగ్, అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠి, హెన్రిచ్ క్లాసెన్, ఎయిడెన్‌మార్క్‌రమ్, గ్లెన్‌ఫిలిప్స్, అబ్దుల్‌సమద్, మార్కో జాన్సెన్, హ్యారీబ్రూక్, వివ్రాంత్‌శర్మ, ఉమ్రాన్‌మాలిక్ మయాంక్ మార్కడే భువనేశ్వర్‌కుమార్‌లు ఉంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా నటరాజన్ వ్యవహరిస్తాడు

# దిగ్గజాలనుంచి ఎంతో నేర్చుకున్నా

## ఆటతీరుపై రాజస్థాన్ బ్యాటర్ యశస్వి జైస్వాల్



**జైపూర్:** రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్విజైస్వాల్‌పేరే ఇపుడు క్రికెట్‌లో ఎవరినోటఅయినా వినిపిస్తోంది. అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంటున్న ఈయువ కిశోరం కోల్‌కత్తాతో జరిగిన మ్యాచ్‌లో చెలరేగిపోయాడు. బ్యాట్‌తో వీరవిహారం చేసాడు ఐపిఎల్ చరిత్రలో వేగవంతమైన అర్ధశతకం నమోదుచేసాడు. ఇక ఆట తీరు మెరుగుపరుచుకునేందుకు కోహ్లీ రోమిత్‌శర్మ, ధోనీలాంటి దిగ్గజాలే కారణ మని చెపుతూ తన వినయవిధేయతలు కూడా చాటుకున్నాడు. నాచుట్టూ ఎంతోమంది దిగ్గజ ఆటగాల్లు ఉన్నారు. నాకు ఛాన్స్ దొరికినపుడల్లా ధోనీభాయ్, విరాట్ భాయ్, రోహిత్ భాయ్, సంజూశాంసన్‌భాయ్, జోస్‌బట్లర్లనుంచే నేర్చుకుంటా అని చెప్పాడు. నామన సును ఎలాప్రశాంతంగా ఉంచుకోవాలి. ఎలా ఆలోచించాలి అనే విషయాలపైనే వారితో మాట్లాడతానని యశస్విచెప్పాడు. నేను ఎప్పుడూ నేర్చుకోడానికేప్రాధాన్యం ఇస్తానని, ఎక్కడ మెరుగుపడాలో అక్కడ మెరుగవుతానని, ఎలా కంట్రోల్‌లో ఉండాలోకూడా నేర్చుకుంటానని, ఈ ఆటభౌతికం కంటే పూర్తిగామనసుకు సంబంధించినదని, ఆజోన్‌లో ఉండేందుకు మనమెప్పుడూ ప్రయత్నించాలని జైస్వాల్ అన్నాడు. కాగాజైస్వాల్ ఐపిఎల్‌లో అత్యధిక పరుగులుచేసిన బ్యాట్‌మన్ జాబితాలో రెండోస్థానంలో ఉన్నాడు. 575 పరుగులుచేసాడు. ఈసీజన్‌లో నాలుగుసార్లు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచన అందుకున్న ఏకైక క్రికెటర్ జైస్వాల్.



# గురువు రికార్డు సమం చేసిన చాహల్

**జైపూర్:** ఐపిఎల్ టోర్నీలో రాజస్థాన్ బౌలర్ యుజ్వేంద్రచాహల్ తన గురువురికార్డును సమంచేసాడు. ఐపిఎల్ గురవౌఐన లసిత్‌మలింగపేరిట ఉన్న ఓరికార్డును చాహల్ సమంచేసాడు. అత్యధికసార్లు అంటే ఏడుసార్లు నాలుగు వికెట్లచొప్పున తీసిన బౌలర్లలో మలింగ రెండోస్థానంలో ఉంటే కోల్‌కత్తా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో చాహల్‌ప్రదర్శనతో గురువుసరసనచేసాడు. ఐపిఎల్ చరిత్రలో అత్యధికాసర్లు నాలుగు వికెట్లు తీసిన రికార్డు కెకెఆర్ స్పిన్నర్ సునీల్‌నరైన్‌పేరిట ఉంది. ఎనిమిదిసార్లు ఆతడు నాలుగు వికెట్లుచొప్పున తీసాడు. ఈసీజన్‌లో అన్నీ అనుకూలిస్తే చాహల్‌మరో ఐదు మ్యాచ్‌లు ఆడతాడు. దీంతో చాహల్ మరెన్ని రికార్డులు బ్రేక్‌చేస్తాడో చూడాలి. చాహల్ ఫామ్‌నుచూస్తే ఈసీజన్‌లోనేఎవరికీ సాధ్యంకాని 200 వికెట్ల క్లబ్‌లోకిచేరే అవకాశం ఉంది. కెకెఆర్‌తో నిన్న జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన కెకెఆర్ చాహల్ ధాటికి నిర్ణీత ఓవర్లలో ఎనిమిది వికెటన లనష్టానికి 149 పరుగులకే పరిమితం అయింది. ఈ మ్యాచ్‌లో చాహల్ 25 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసాడు. నిన్నటిమ్యాచ్‌లో నాలుగు వికెట్లు తీసిన చాహల్ క్యాష్‌రిచ్ లీగ్‌ల్లో అత్యధికవికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డుసాధించాడు. 143 మ్యాచ్‌ల్లో 187 వికెట్లు తీసాడు. ఈ సీజన్ టాప్ వికెట్‌టేకర్‌గా 12 మ్యాచ్‌ల్లో 21 వికెట్లుతీసి మరో రికార్డునుసాధించాడు.



# హిట్‌మ్యాన్ సిక్సర్ల రికార్డు

**ముంబయి:** ఐపిఎల్ 2023సీజన్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హిట్‌మ్యాన్ రోమిత్‌శర్మ అరుదైన రికార్డుసాధించాడు. గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌ను ముంబయి ఇండియన్స్ దూకుడుగా ఆరంభించింది. రోహిత్‌శర్మ సీజన్‌లో తొలిసారి కాన్ఫిడెంట్‌గా బ్యాటింగ్‌చేస్తున్నాడు.

పవర్‌ప్లే ముగిసేసరికి ముంబయి ఇండియన్స్ స్కోరు 61 పరుగులు దాటింది. ఈ క్రమంలోనే హిట్‌మాన్ మరోరికార్డుసాధించాడు. చరిత్రలో అత్యధిక సిక్సర్లు నమోదుచేసిన బ్యాటర్ల జాబితాలో రోహిత్‌శర్మ రెండోస్థానానికి చేరాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లో షమీ వేసిన చివరి బంతిని కవర్స్ దిశగా సిక్సర్‌కొట్టాడు. రోహిత్‌కు ఇది ఐపిఎల్‌లో 252వ సిక్సర్‌కావడం విశేషం. ఈనేపథ్యంలో డివిలియర్స్ 251 సిక్సర్ల రికార్డును రోహిత్ అధిగమించాడు. ఇక అత్యధిక సిక్సర్లు బాదిన జాబితాలోక్రిస్‌గేల్ 357 సిక్సర్లతో టాప్‌లో నిలిచి ఎవరికి అందనంత ఎత్తులో ఉన్నాడు.

252 సిక్సర్లతో రోహిత్‌శర్మ, 251 సిక్సర్లతో ఎబిడివిలియర్స్, 239 సిక్సర్లతో మహేంద్రసింగ్ ధోనీ టాప్‌ఐదుస్థానాల్లో ఉన్నారు. ఇక ముంబయి ఇండియన్స్ తరపున రోహిత్ శర్మ 200 సిక్సర్లు పూర్తిచేసుకుని మరో రికార్డు తనఖాతాలో వేసుకున్నాడు.

# ఆసియాకప్ టోర్నీపై పాకిస్థాన్ బెదిరింపులు!




**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023 ఆతిథ్యంపై ఇంకా స్పష్టత రాలేదు. ఆతిథ్య హక్కులు ప్రస్తుతం పాకిస్థాన్‌వద్ద ఉండగా భారత్‌జట్టుని పాక్‌గడ్డపైకి పంపేందుకు బిసిసిఐ విముఖంగా ఉంది. దాంతో తొలుత బుజ్జగించినా పాకిస్థాన్ ఆ తర్వాత బెదిరింపులకు దిగుతోంది. చివరికి ప్రత్యామ్నాయంగా భారత్‌తో ఆడే మ్యాచ్‌లను పాకిస్థాన్‌లోకాకుండా యుఎఇలో నిర్వహిస్తామని చెప్పింద.ఇ కానీ బిసిసిఐ మాత్రం ఆసియాకప్ 2023ని పాకిస్థాన్ వెలుపలే నిర్వహించాలని పట్టుబట్టింది. ఈమేరకు ఆసియాలోని మిగిలిన క్రికెట్‌దేశాల మద్దతును కూడా కూడగట్టింది. ఆసియా క్రికెట్‌కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆసియాకప్ జరగనుండగా ఇటీవల జరిగిన ఎసిసి సమావేశంలో ఆసియాకప్ 2023ని శ్రీలంక వేదికగా నిర్వహించాలని నిర్ణయించారని వినికిడి. భారత్‌కి మద్దతుగా ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక దేశాల క్రికెట్‌బోర్డులు నిలిచాయి. దాంతో ఏకాకి అయిన పాక్‌బోర్డు ఇపుడు మళ్లీ బెదిరింపులకు దిగుతోంది. ఆసియాకప్ ఆతిథ్యాన్ని తమకు దూరంచేస్తే ఏసిసినుంచి వైదొలుగుతామని చెప్పింది. భారత్ ఆడే మ్యాచ్‌లు పాక్ వెలుపల జరిగినా పాకిస్థాన్ వర్సెస్‌నేపాల్, ఆఫ్ఘనిస్తాన్ వర్సెస్ బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ వర్సెస శ్రీలంక, శ్రీలంక వర్సెస్ బంగ్లాదేశ్‌మ్యాచ్‌లను తమదేశంలోనిర్వహించాలని ఎసిసిని పాక్‌కోరుతోంది. కానీ భారత్‌తో జరిగే మ్యాచ్‌లను యుఎఇలో ఆడేందుకు కొన్ని దేశాలునిరాకరిస్తున్నాయి. సెప్టెంబరులో యుఎఇలో అత్యధిక ఉష్ణోగ్రతలుంటాయని వారు బెదిరిపోతున్నారు. ఈనెలలోనే ఆసియాకప్ ఆతిథ్యంపై ఎసిసి అధికారికంగా ఒకనిర్ణయం తీసుకోనుంది పాకిస్థాన్ స్పందన ఎలా ఉంటుందో చూడాలి.

# కార్ల పంపిణీల్లో 13% వృద్ధి: సియామ్

**న్యూఢిల్లీ, మే 12:** దేశీయంగా ఏప్రిల్ నెలలో ప్రయాణికుల వాహన సరఫరాలు 13శాతం పెరిగాయని వాహన తయారీదార్ల సమాఖ్య (సియామ్) వెల్లడించింది. గతేడాది అన్ని విభాగాల్లో మెరుగైన డిమాండ్ కారణంగా వృద్ధి నమోదైందని తెలిపింది. 2022 ఏప్రిల్‌లో 2,93,303 యూనిట్ల వాహనాలు సరఫరా అవ్వగా, ఈ యేడాది ఏప్రిల్‌లో ఆ సంఖ్య 3,31,278గా నమోదైందని సియామ్ తెలిపింది. కార్ల తయారీలో అగ్రగామిగా ఉన్న మారుతి సుజుకి ఈ యేడాది ఏప్రిల్‌లో 1,37,320 యూనిట్లను డీలర్లకు సరఫరా చేసినట్లు సియామ్ పేర్కొంది. కార్ల తయారీలో అగ్రగామిగా ఉన్న మారుతి సుజుకి ఈ యేడాది ఏప్రిల్‌లో 1,37,320 యూనిట్లను డీలర్లకు సరఫరా చేసినట్లు సియామ్ పేర్కొంది. గతేడాది ఏప్రిల్‌లో ఈ సంఖ్య 1,31,995గా ఉంది. హ్యుండాయ్ కూడా 49,701 వాహనాలను సరఫరా చేసిందని తెలిపింది. టూవీలర్ విభాగంలో కూడా 15శాతం వృద్ధితో 13,38,588 యూనిట్లు డీలర్లకు సరఫరా చేసినట్లు సియామ్ వెల్లడించింది. గతేడాది ఈ సంఖ్య 11,62,582 యూనిట్లుగా ఉంది. మోటార్ సైకిల్ విభాగంలో 8,39,274 యూనిట్లు, స్కూటర్ల విభాగంలో 4,64,389 యూనిట్లు సరఫరా జరిగినట్లు తెలిపింది. త్రీవీలర్ సరఫరాలు కూడా 20,987 యూనిట్ల నుంచి 42,885 యూనిట్లకు పెరిగినట్లు సియామ్ పేర్కొంది. కార్లు, ద్విచక్ర, త్రిచక్ర వాహనాలకు సంబంధించి అన్ని విభాగాల్లో డిమాండ్ కారణంగా ఏప్రిల్‌లో మెరుగైన వృద్ధి నమోదైందని సియామ్ తెలిపింది. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిన బిఎస్-4 ఫేజ్-2 నిబంధనలను అందిపుచ్చుకొనే ప్రక్రియ సాఫీగా సాగిందనడానికి సూచికగా దీన్ని పేర్కొనవచ్చునని సియామ్ అధ్యక్షుడు వినోద్ అగర్వాల్ తెలిపారు. ఏప్రిల్ నెలలో ఈ స్థాయిలో కార్ల విక్రయాలు జరగడం ఇదే తొలిసారి అని సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేశ్ మేనన్ చెప్పారు.



# వాటా విక్రయానికి ఎంజీ మోటార్స్ రెడీ

**న్యూఢిల్లీ, మే 12:** ప్రముఖ వాహన తయారీ సంస్థ ఎంజీ మోటార్ ఇండియా కంపెనీలోని మెజారిటీ వాటాను విక్రయించాలని భావిస్తున్న అందులో భాగంగానే వాటా విక్రయానికి చూస్తోంది. ఇప్పటికే ఎంజీ మోటార్ ఇండియాలో వాటా కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు జెఎస్‌డబ్ల్యూ గ్రూప్, హీరో గ్రూప్, ప్రేమ్‌జీ ఇన్వెస్ట్ వంటి సంస్థలు పోటీ పడుతున్నట్లు తెలిసింది. అయితే వాటా విక్రయానికి సంబంధించిన చర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయని, ఈ యేడాది ఆఖరి నాటికి ఒప్పందం పూర్తవనున్నట్లు కంపెనీ ఆశిస్తోంది. ఎంజీ మోటార్ ఇండియా మాతృ సంస్థ చైనాకు చెందిన ఎంజీ మోటార్ మూలధన నిధులను సేకరించడంలో సమస్యలను ఎదుర్కొంటోంది. భారత్-చైనా మధ్య నెలకొన్న సమస్యల కారణంగా భారత్ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను కఠినతరం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా మెజారిటీ వాటా విక్రయానికి సిద్ధమైంది. రానున్న ఐదేళ్ల కాలంలో కంపెనీ రూ.5వేల కోట్ల పెట్టుబడి ద్వారా 2028 నాటికి యేటా వాహనాల ఉత్పత్తిని 1.2 లక్షల యూనిట్లకు పెంచాలని చూస్తోంది. దీనికి తోడు బ్యాటరీ అసెంబ్లింగ్ ప్లాంట్, సెల్ తయారీ వంటి అవసరమైన టెక్నాలజీ కోసం జాయింట్ వెంచర్లు, థర్డ్ పార్టీ తయారీ ద్వారా ముందుకు సాగాలని చూస్తున్నట్లు ఎంజీ మోటార్ ఇండియా సిఇఒ రాజీవ్ చాబా వెల్లడించారు. ట్లు తెలుస్తోంది. దానికోసం దేశీయంగా వాటాను కొనేవారి కోసం ప్రయత్నాలు చేస్తోంది. భారత మార్కెట్లో 2028 నాటికి కార్యకలాపాలను విస్తరించడం కోసం రూ.5వేల కోట్ల పెట్టుబడులను పెట్టేందుకు సిద్ధమవుతోంది.



## టెస్లా ఏఐ సాంకేతికతపై ఆపిల్ కో-ఫౌండర్ కౌంటర్..

**వాషింగ్టన్, మే 12:** అపర కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌పై టెక్ ఐకాన్, ఆపిల్ సంస్థ సహ వ్యవస్థాపకులు స్టీవ్ వోజ్నియాక్ తీవ్ర విమర్శలు చేశారు. సెల్ఫ్ డ్రైవింగ్ కార్ల విషయంలో మస్క్ విఫలమైనట్లు ఆరోపించారు. వాటిలో వినియోగించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత ప్రాణాంతకం కావచ్చని హెచ్చరించారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఒక ఇంటర్వ్యూలో వోజ్నియాక్ పలు విషయాలను వెల్లడించారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి ఎలాన్ మస్క్ చేస్తున్న ప్రయత్నాలను ఆయన కొనియాడారు. కానీ సెల్ఫ్ డ్రైవింగ్ కార్లను పరిచయం చేస్తానన్న మస్క్ వాగ్దానం ఇంకా నెరవేర్చకపోవడంపై నిరాశను వ్యక్తం చేశారు. '2016 నాటికి మాకు సెల్ఫ్ డ్రైవింగ్ కార్లను అందిస్తానని మస్క్ ప్రామిస్ చేశారు. దాని కోసం నేను నగదు కూడా చెల్లించాను. 50వేల డాలర్ల వెర్షన్‌కి అప్‌గ్రేడ్ చేసాను. కానీ అది ఇంతవరకు పూర్తి కాలేదు. ఆయన ఎప్పుడూ వాగ్దానాలు చేస్తూ ఉంటారు కానీ అవి జరగవు' అని స్టీవ్ వోజ్నియాక్ వెల్లడించారు. టెస్లాకు చెందిన ఎఐ సాంకేతికత గురించి కూడా వోజ్నియాక్ ఆందోళన వ్యక్తంచేశారు. ఆ కృత్రిమ మేధస్సు ప్రమాదకరమని హెచ్చరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో బగ్స్, తప్పులను అధ్యయనం చేయాలంటే టెస్లా కార్లను తీసుకుంటే సరిపోతుందన్నారు. ఏఐ విషయమై భయాలు ఉన్నప్పటికీ తాను కొత్త సాంకేతికతకు భయపడనని, దాని దుర్వినియోగం విషయంలోనే కన్సర్న్ ఉన్నట్లు స్పష్టం చేశారు.




# అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లకు కేంద్రం ఝలక్

**వాణిజ్యం**

**న్యూఢిల్లీ, మే 12:** దేశంలో కార్యకలాపాలను కొనసాగిస్తున్న అయిదు ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌పై కేంద్ర ప్రభుత్వం కొరడా ఝుళిపించి కీలక ఆదేశాలను జారీ చేసింది. వినియోగదారుల రక్షణ చట్టం ఉల్లంఘించిన కారణంగా నోటీసులను పంపించింది. ఈ మేరకు వినియోగదారులు ఆహారం, ప్రజా పంపిణీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. నోటీసులను జారీచేయడానికి గల కారణాలను వెల్లడించింది. కారు సీట్ బెల్ట్ అలారం స్టాపర్ క్లిప్‌లను విక్రయించడాన్ని నిలిపివేయాలని ఆదేశించింది. ఈ క్లిప్స్ అన్నింటినీ తక్షణమే ఆయా సంస్థల వెబ్‌సైట్ల నుంచి తొలగించాలని వాటి యజమానులను సూచించింది. ప్రయాణికుల భద్రతకు సంబంధించిన అలాంటి వస్తువులను ఆన్‌లైన్ విక్రయించడం సరికాదని స్పష్టం చేసింది. ఇది సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ నిబంధనలను ఉల్లంఘించినట్లుగా భావించినట్లు తెలిపింది. ఈ మేరకు ఇ-కామర్స్ వెబ్‌సైట్లు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్నాప్‌డీల్, షాప్‌క్లూస్, మీషోలకు కేంద్రం ఆదేశాలను జారీచేసింది. అమెజాన్-8,095, ఫ్లిప్‌కార్ట్-4000 నుంచి 5000, మీషో-21, స్నాప్‌డీల్-1, షాప్ క్లూస్-1 అలారం స్టాపర్ క్లిప్‌ను విక్రయిస్తోన్నాయి. వాటిని వెంటనే తొలగించాలంటూ కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ చీఫ్ కమిషనర్ నిధి ఖరే ఉత్తర్వులు ఇచ్చారు. సీట్ బెల్ట్ ధరించనప్పుడు అలారం బీప్ చేసే సౌకర్యం దాదాపుగా అన్ని కార్లల్లో ఉంది. ఈ అలారం బీప్ శబ్దం రాకుండా కొన్ని ఇ-కామర్స్ వెబ్‌సైట్లు ప్రత్యేకంగా కొన్ని క్లిప్స్‌ను విక్రయిస్తోన్నాయి. వాహనదారులు వాటిని పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తోన్నారు. సీట్ బెల్ట్ ధరించనప్పుడు వచ్చే బీప్ శబ్దాన్ని నిలువరించేలా ఈ స్టాపర్ క్లిప్స్ విక్రయించకూడదని కేంద్రం తాజాగా ఆదేశాలు జారీచేసింది. దీన్ని వినియోగించడం వల్ల డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించకుండానే తమ ప్రయాణాలను సాగించే అవకాశం ఉందని, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు మరణాల సంఖ్యను పెంచడానికి ఇది పరోక్షంగా దోహదం చేస్తోందని కేంద్రం భావించింది. సీట్ బెల్ట్ ధరించనప్పుడు బీప్ శబ్దం రావడం వల్ల డ్రైవర్లు అప్రమత్తమవుతారని అభిప్రాయపడింది.




# ఇక నెట్‌ఫ్లిక్స్‌పైనా కేంద్రం పన్ను!

**వాషింగ్టన్, మే 12:** అమెరికాకు చెందిన నెట్‌ఫ్లిక్స్ భారతదేశంలో కూడా తన స్ట్రీమింగ్ సేవలను అందిస్తోంది. అయితే కంపెనీ ఇక్కడ పొందుతున్న ఆదాయాలపై పన్ను విధించాలని భారత దేశం కోరుతోంది. డ్రాఫ్ట్‌ఆర్డర్‌లో పన్ను అధికారులు 2021-22కిసుమారు రూ.5.50 కోట్లు ఆదాయాన్ని ఆపాదించినట్లు నివేదిక తెలిపింది. అమెరికాకు చెందిన స్ట్రీమింగ్‌సంస్థ భారత్‌లో సేవలను కొనసాగించేందుకు మద్దతుగా మాతృ సంస్థ సెకండ్‌మెంట్‌లో కొంతమంది ఉద్యోగులను, మౌలిక సదుపాయాలను ఇండియాలో ఏర్పాటు చేసింది. ఇది కంపెనీ శాశ్వత స్థాపన కిందకు వస్తుందని, పన్ను బాధ్యతకు దారితీస్తుందని ఆదాయపు పన్ను అధికారులు చెబుతున్నారు. వినియోగదారులకు ఎలక్ట్రానిక్‌కామర్స్ సేవలను అందించే ఓవర్సీస్‌డిజిటల్ కంపెనీలపై పన్ను విధించడం ఇదే తొలిసారని తెలుస్తోంది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు నెట్‌ఫ్లిక్స్ స్పందించలేదు. ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. 2016లో కంపెనీ ఇండియాలో తన సేవలను ప్రారంభించగా, ప్రస్తుతం దానికి 60 లక్షల మంది వినియోగదారులు ఉన్నారు. నెట్‌ఫ్లిక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సర్వీసెస్ ఇండియా 2021లో రూ.1,529.36కోట్ల స్థూలఆదాయ టోప్లర్ నివేదించింది. వినియోగదారుల స్టీమింగ్ సమయం గతంలో కంటే 30శాతం పెరిగినట్లు నెట్‌ఫ్లిక్స్ ఇండియా వైస్‌ప్రెసిడెంట్, కంటెంట్, మోనికా షెర్గిల్ ఇటీవల వెల్లడించారు. అలాగే ఆదాయం 25శాతం పెరిగింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం తర్వాత లాభాల్లోకి మళ్లాయి. అక్కడి నుంచి కొనుగోళ్ల మద్దతుతో స్థిరంగా కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 123.38 పాయింట్లు పెరిగి 61,578.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17.80పాయింట్లు పుంజుకొని 18,314.80 పాయింట్ల వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్‌ఫైనాన్స్, టాటా మోటార్స్, భారతీఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. ఆదాయం 8శాతం పెరిగి రూ.12,494 కోట్లకు చేరింది. నికర లాభం 9శాతం పెరిగి రూ.2,831 కోట్లకు చేరింది. ఈ షేరు మాత్రం 1.42 శాతం క్షీణించి 2,975.40 రూపాయల వద్ద నిలిచింది.



# వొడాఫోన్‌కు 20 లక్షల మంది గుడ్‌బై!

**ముంబై, మే 12:** ప్రముఖ టెలికం కంపెనీ వొడాఫోన్ ఐడియా నుంచి చందాదారుల వలస కొనసాగుతోంది. ఫిబ్రవరిలో ఆ కంపెనీ ఏకంగా 20 లక్షల మంది వినియోగదారులను కోల్పోయింది. అదే సమయంలో జియో, ఎయిర్‌టెల్ చెరి సగం చందాదారులను కైవసం చేసుకున్నాయి. ఈ మేరకు టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ ఫిబ్రవరి నెలకు సంబంధించిన గణాంకాలను విడుదల చేసింది. ఫిబ్రవరి నెలలో వొడాఫోన్ ఐడియా నుంచే 20 లక్షల మంది వినియోగదారులు చేజారిపోయారని ట్రాయ్ తెలిపింది. అదే నెలలో జియోలోకి 10 లక్షల మంది, ఎయిర్‌టెల్‌లోని 9,82,554 మంది చేరారని పేర్కొంది. అలాగే మొత్తం వైర్‌లెస్ వినియోగదారుల సంఖ్య 10 లక్షల మేరకు తగ్గారని తెలిపింది. ఇక సబ్‌స్క్రైబర్ల పరంగా జియో 37.14 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉండగా, ఎయిర్‌టెల్ 32.39 శాతం వాటాతో రెండో స్థానంలో ఉంది. ఇప్పటికీ వొడాఫోన్‌కు 20శాతం మార్కెట్ వాటా ఉందని ట్రాయ్ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14